# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

Eighth Day of the Second Session of the Andhra Pradesh Legislative Assembly

## THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

WEDNESDAY THE 28 TH JUNE, 1972.

The House met at Half-past Eight of the Clock.

(Mr. Speaker, Sri P. Ranga Reddy in the Chair.)

## ORAL ANSWERS TO QUESTIONS

### REMUNERATIVE PRICE FOR SUGARCANE

61—

* 872 Q.—Sri M. Nagi Reddy (Gurajala) :—Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) whether the Government are aware that the Estimates Committee of the Lok Sabha stressed that the grower should be ensured remunerative price for the Sugarcane ;

(b) whether it is a fact that the above Committee has also recommended diterrent action against defaulting factories with arrears in the payment of cane prices ; and

(c) if so, the action taken by our Government in fixing the cane price and for the payment of arrears to the growers in our State ?

The Minister for Agriculture (Sri K. Venkataratnam) :—(a) No, Sir.

(b) and (c) : Do not arise.

(ఎ) లేదండి.

(బి) మరియు (సి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎం. నాగిరెడ్డి .—లోక్‌సభ ఎస్టిమేట్సు కమిటీ దీనిని వ్రాసిందనేటటువంటిది ప్రశ్న. తెలియదన్నారు. ఎస్టిమేట్సు కమిటీలో దానిని గురించి వ్రాసినది ఏమి చేశారు ?

శ్రీ కె. వెంకటరత్నం :—పత్రికలలో చదివాము. కాని మాకేమీ యింత వరకు ఆర్డరు రాలేదు.

శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి) :—అలాంటి ప్రశ్న వేసినప్పుడు మంత్రిగారు కనీసం అక్కడికి వ్రాసి ఆ విషయాన్ని తెలుసుకోకుండా మాకు తెలియదనే

సమాధానం చెబుతున్నారు. మీరు మంత్రిగారికి ఇన్‌స్ట్రక్షన్సు ఇవ్వాలి. ఎందుకంటె స్పెసిఫిక్‌గా ఎస్టిమేట్సు కమిటీలో రికమండేషను ఉందని అడిగినప్పుడు సెంట్రల్ సెక్రటేరియట్‌కు వ్రాసి అయినా ఇన్‌ఫర్మేషను తెప్పించి చెప్పాలి. కాని మాకు తెలియదని సమాధానం చెపితే దానికి క్వశ్చన్సు ఏమి ఉంటాయి.

శ్రీ కె. వెంకటరత్నం :—అధ్యక్షా నాలుగైదురోజులపాటు పేపర్లలో వచ్చింది. సెంట్రల్ గవర్నమెంటువారు మన రాష్ట్ర గవర్నమెంటుకు పంపించనిదే మేము అడిగితే పంపిస్తారా? ఆలస్యంగా వస్తుందేమో. ఇంతవరకు మాకు రాలేదు.

శ్రీ వి. శ్రీకృష్ణ :—ఎస్టిమేట్సు కమిటీ రిపోర్టులో రికమండేషను వచ్చింది. దానిమీద స్పెసిఫిక్‌గా క్వశ్చన్ వేసినప్పుడు కనీసం పార్లమెంటు సెక్రటేరియట్‌కు వ్రాసి తెప్పించుకోవాలి. వచ్చేదాకా ఇన్‌ఫర్మేషను తెప్పించుకోరా? వస్తేనే చెబుతారా మాకు జవాబు.

Mr. Speaker.—I will do one thing. I will now postpone the question and ask the Minister to get the information and then answer. (To the Minister) You please get the information.

Sri Kakani Venkataratnam :—Yes, Sir.

శ్రీ ఎం. నాగిరెడ్డి :—ఇప్పుడు అన్నిచోట్ల గొడవగా వుంది కేన్ గ్రోయర్సుకు బాకీ ఉన్నారని. ఏ యే ఫ్యాక్టరీ ఎంత బాకీ ఉందోకూడా చెప్పండి.

శ్రీ కె. వెంకటరత్నం :—అది ఇప్పుడే చెబుతాను.

Sri M. Narayana Reddy:—I have one submission Sir. Along with the Estimates Committee. the Agricultural Prices Commission also suggested Rs. 80 per ton for 8% recovery. అగ్రికల్చరల్ ప్రెయిసెస్ కమిషన్ ఈ మధ్యలోనే ఒక సిఫార్సు చేశారు. 80 రూపాయలు క్వింటాలుకు కనీస ధర యివ్వాలని. ఎస్టిమేట్సు కమిటి సిఫార్సులతో అదికూడా చూసి వారు ఏ సిఫార్సులు చేశారో అవికూడా ఈ ఆన్సరుతో తీసుకొనివస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :—అవికూడా తెప్పించండి.

శ్రీ కె. వెంకటరత్నం :—అట్లాగే. అధ్యక్షా ఏ యే ఫ్యాక్టరీ ఎంతెంత బాకీలు వున్నదో డిటెయిల్‌గా చెబుతాను. ఆముదాలవలస ఫ్యాక్టరీ బాకి లేదు. బొబ్బిలి ఫ్యాక్టరీ బాకి లేదు. సీతానగరం ఫ్యాక్టరీ బాకి లేదు. అనకాపల్లి ఫ్యాక్టరీ రూ. 45,304 లు బాకి వుంది, చోడవరం ఫ్యాక్టరి 45 వేలు బాకి వుంది. ఏటికొప్పాక ఫ్యాక్టరీ బాకి లేదు. తాండవ ఫ్యాక్టరీ రూ. 23,825 లు బాకి వుంది. పిఠాపురం ఫ్యాక్టరీ బాకి లేదు. సామర్లకోట ఫ్యాక్టరీ రూ. 3,75,381 లు బాకి వున్నట్లు కనిపిస్తున్నది. చెల్లూరు ఫ్యాక్టరీ రూ. 9,159 లు బాకి వుంది. చాగల్లు ఫ్యాక్టరీ బాకి లేదు. తణుకు ఫ్యాక్టరీ బాకి లేదు. పాలకొల్లు ఫ్యాక్టరీ బాకి లేదు. చల్లపల్లి ఫ్యాక్టరీ బాకి లేదు. చిత్తూరు ఫ్యాక్టరీ రూ. 22,604 లు బాకి ఉన్నట్లు కనిపిస్తున్నది. ఉయ్యూరు ఫ్యాక్టరీ బాకి లేదు. నిజామాబాద్ రూ. 82 లు వున్నట్లు కనిపిస్తున్నది.

శ్రీ వి. సత్యనారాయణ :—బాకీలు లేవని అంటారేమిటి? చల్లపల్లి ఫ్యాక్టరీ మీద రైతులు దావాలు చేయడం అటాచ్‌మెంట్సు అన్నీ వున్నాయి. డిపార్టుమెంటు వద్ద వున్న ఇన్‌ఫర్మేషను కరక్టో కాదో కొంచెము పరిశీలన చేయండి. చల్లపల్లి గురించి మీకు పర్సనల్‌గా తెలుసు. ఆయన స్టే ఆర్డర్ తెచ్చారని సంవరగోళం జరిగింది. అది దృష్టిలో పెట్టుకొని మంత్రిగారు సరిగా చెప్పాలి.

శ్రీ కె. వెంకటరత్నం :—అధ్యక్షా ఈ సంవత్సరంగురించి మీరు అడిగినప్పుడు ఈ సంవత్సరానికి ఏమీ బాకి లేదని చెప్పాను.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :—ఈ సంవత్సరానికి కాదు. ఇప్పటివరకు ఎంత బాకీ ఉన్నారని అడిగాము. అందులో 1972-73 అని ఎక్కడ వుంది. కుంములేటివ్‌గా మొత్తం వస్తున్నటువంటి బాకి ఎంత?

శ్రీ కె. వెంకటరత్నం :—అది వేరే ప్రశ్న వేస్తే తెప్పిస్తాను.

శ్రీ వి. శ్రీకృష్ణ :—షుగర్ కేన్ సెస్‌కూడా బాకీలు వున్నాయా గవర్నమెంట్‌కు కట్టవలసింది.

శ్రీ కె. వెంకటరత్నం :—ఈ సంవత్సరం బాకీలు లేవు.

శ్రీ వి. శ్రీకృష్ణ :—ఇప్పటికి మొత్తం అంతా కూడించుకొనివచ్చి చెప్పండి.

శ్రీ కె. వెంకటరత్నం :—అది వేరే ప్రశ్న.

## CONDITION OF NILOUFER HOSPITAL AT HYDERABAD

62—

*350—Q. Sri M. Nagi Reddy :—Will the hon. Minister for Health and Medical be pleased to state :

(a) whether it is a fact that the hon. Minister for Health and Medical had visited 'Niloufer Hospital' at Hyderabad on 26-3-1972 ;

(b) whether it is a fact the hon. Minister has noticed that Hospital is in a horrible condition ;

(c) whethere it is a fact that the said Hospital is deviod of minimium hygiene and that the patients are not being treated properly as the Doctors have not been attending the Hospital regularly ; and

(d) if so, the steps taken by the Government to remedy the situation ?

The Minister for Health and Medical (Sri Mohd Ibrahim Ali Ansari):—(a) Yes, Sir.

(b) I noticed that the sanitary conditions in the Hospital were not up to the mark on the date of my visit.

(c) & (d) : No such complaints have been received by the Government However after my visit to the hospital, certain instructions have been issued to the Director of Medical & Health Services to improve the sanitary conditions and for paying proper attention by the Doctors and other staff to the public. The Director in his turn has issued a Circular letter to all the Hospitals including Niloufer Hospital.

Sri M. Nagi Reddy :—May I know, Sir, whether it is a fact that during the hon. Minister's visit to the hospital the doctors were not present in the hospital?

Sri Mohammed Ibrahim Ali Ansari :—It is a fact that on the day I visited the hospital it was a holiday. Most probably they were rather late. I have asked the Director to enquire into it and take necessary action.

Sri Vanka Satyanarayana (Penukonda) :—May I know, Sir, why the hon. Minister has selected a holiday for visit? Is there any *special significance?*

Sri Mohammed Ibrahim Ali Ansari :—Without knowing that it was a holiday I went there.

Sri M. Nagi Reddy :—What are the defects the hon. Minister observed during his visit to the hospital?

Sri Mohammed Ibrahim Ali Ansari :—The sanitary condition was not up to the mark in some of the rooms. I have asked the Director and also the Secretary to Government to pay surprise visits once in a month and they are taking necessary action.

Sri M. Nagi Reddy :—Even though there are no proper sanitary arrangements, the medicines allotted for making sanitary arrangements have been spent in the hospital or they have been sold to other persons?

Sri Mohammed Ibrahim Ali Ansari :—That I did not enquire into.

Sri V. Srikrishna :—Will the hon. Minister be pleased to state whether it has come to his notice during his visit that there was smuggling of medicines?

Sri Mohammed Ibrahim Ali Ansari :—I did not go through the Stock register. I just went round the hospital seeing the sanitary conditions.

श्रीमती जे. ईश्वरीबाई :—मिनिस्टर साहब ने क्या इनटिमेशन देकर हास्पिटल विजिट किया या सरप्राइज विजिट किए।

شری محمد ابراهیم علی انصاری - سر پرائز وزٹ کے معنی هی یہی هیں که اطلاع کے بغیر -

श्रीमती जे. ईश्वरीबाई :—वहां आप बोलकर गए क्या।

شری محمد ابرهیم علی انصاری - اگر میں بول کر جاتا تو وهاں سب ڈاکٹرس حاضر رهتے سیانیٹری کنڈیشن ٹھیک رهتے -

Sri M. Nagi Reddy :—May I know whether the hon. Minister has met the patients in the hospital and enquired of their difficulties and whether they were getting all the amenities?

Sri Mohammed Ibrahim Ali Ansari :—No, Sir. I was busy in going round and seeing the sanitary conditions.

Sri M. Nagi Reddy :—What is the purpose in the Minister making the surprise visit without asking the patients whether they are getting medicines, whether they have been getting proper treatment, etc.?

Sri Mohammed Ibrahim Ali Ansari :—It had always been my practice to consult the patients. Unfortunatley during my visit to Niloufer hospital I did not ask.

CONTROL AND PREVENTION OF BLINDNESS

63—

* 349 Q.—Sri M. Nagi Reddy :—Will the hon. Minister for Health & Medical be pleased to state:

(a) whether the Government are aware that a meeting of an International Group of Nutrition experts was held at Hyderabad in the month of March 1972;

(b) whether the experts considered various practical approaches for the control and prevention of blindness which is a major problem in our Country; and

(c) if so, whether the Government will place on the Table of the House the suggestions of the Experts?

Sri Mohd. Ibrahim Ali Ansari :—(a) Yes, Sir. But no officer from the Medical and Public Health Department was invited to attend the meeting.

(b) & (c): In view of (a) above, (b) and (c) do not arise.

Sri M. Nagi Reddy :—At least after the meeting was over, have the Government received any information regarding their decisions?

Sri Mohammed Ibrahim Ali Ansari :—No, Sir. We have not received any report of the proceedings of the meeting. All the same, we have asked them to furnish a copy of the proceedings of the meeting.

Sri M. Narayana Reddy (Bhodhan) :—Sir, the hon. Minister has given a very technical answer which you may kindly take note of. This meeting was convened for prevention of blindness which is a subject of public health department. Even after tabling the question, it would have been possible to get the report or further information on that. Sor, Sir saying that no officer has attended the meeting and therefore the Government is not aware, it is not a very proper answer in my humble opinion. So, I would request the hon. Minister to get the report because it is in our own interest. When a meeting was convened and deliberations were held, in the interests of public health of our State it would be very useful to know their decisions and to the extent possible try to implement them in the larger interests of the State.

Sri Mohammad Ibrahim Ali Ansari :—I have immediately asked for a report. This conference was convened by WHO, and none of our officers were invited. None the less after receiving the question, I asked for a report of the proceedings of the conference.

Mr. Speaker :—Did they not at least write to the State Government before holding the conference?

Sri Mohammad Ibrahim Ali Ansari :—No, Sir.

Sri C· V· K. Rao (Kakinada) :—The Expert Committee when they visited this place would have intimated the Medical Department, which this Government has, of their meeting here·

Sri Mohammad Ibrahim Ali Ansari :—I have already submitted that this conference was convened by WHO in the Nutrition Laboratory, where the State officers were not invited.

Sri V. Srikrishna :—Was the State Government considered to be so insignificant as not to be invited for such a meeting?

Sri Mohammad Ibrahim Ali Ansari :—Uufortunately, they did not invite us.

Sri D Venkatesham (Kuppam) :—None of the Stat officers attended the WHO meeting held in the city· What are the preventive measures that the Goverrment adopt to arrest blindness?

Sri Mohnmmad Ibrahim Ali Ansari :—The main cause of blindness is Vitman A deficiency· For that we supply Vitman A to children between the age group of 1–5 years.

Sri M. Nagi Reddy :—Will the hon. Minister be pleased to state the number of blind people in our State?

Sri Mohammad Ibrahim Ali Ansari ;—I do not have the figures.

Sri M. Nagi Reddy :—I have seen in the papers that blind people in our state are more when compared to those in other States. Will the hon. Minister be pleased to state what action he is taking to eradicate blindness?

Sri Mohammad Ibrahim Ali Ansari :—As I have already submitted, the main cause of blindness is Vitman A deficiency. For that, we are supplying Vitman A to children between the age group 1–5 years·

శ్రీ సి. హెచ్. పరశురామనాయుడు (పార్వతీపురం) :—ఇప్పుడు ఈ ఎక్స్‌పర్ట్సు తాలూకు ఆలోచనలు తెలుసుకొని స్టేట్‌లో ఉండేటటువంటి ఈ బ్లయిండ్ పీపుల్‌కు లాభకరమైన డిసిషన్సు ఇంప్లిమెంటేషన్ చేయడానికి ప్రయత్నం చేస్తారా?

( NO ANSWER )

శ్రీ ఎం. నాగిరెడ్డి :—ఇప్పుడు ఈ బ్లయిండ్ పీపుల్‌కు కొన్నిచోట్ల మాత్రం వృత్తులు నేర్పడానికి, చదువు నేర్పటానికి ఇన్‌స్టిట్యూషన్సు ఉన్నాయి. అవి కొన్ని మిషన్సు పెడుతున్నవి. మరి బ్లయిండ్ పిపుల్ బజారులో అడుక్కు తినేటటువంటి న్యూసెన్సు లేకుండా ప్రభుత్వము అలాంటివి ఎక్కువగా ఏర్పాటు చేస్తారా?

Sri Mohammad Ibrahim Ali Ansari :—I could not follow the question·

Sri D. Venkatesham :—The blindness is due to mal-nutrition and Vitman A deficiency. Has any survey been conducted by the department; if so how many families are deficient in vitman A to whom you are to supply Vitamin A Tablets ?

Sri Mohammad Ibrahim Ali Ansari :–As I have already submitted we have taken as it is 3 districts for intensive supply of Vitmin A. This is being supplied to each and every child between the ages of 1 and 5.

శ్రీ డి. వెంకటేశం :—బ్లయిండ్ నెస్ వచ్చిన వారిని కాపాడడమా లేక బ్లయిండ్ నెస్ రాకుండా కాపాడడమా? ఏది చేస్తున్నారు. Blindness occurs due to deficiency of Vitman A. What is the number of families that are having Vitman A deficiency. Unless the deficiency is met by the parents how is the State Government going to prevent blindness amongst the people?

Sri Mohammad Ibrahim Ali Ansari :—For preventing blindness we are giving Vitmin A.

Sri C. V. K. Rao :—This is an international group of nutrition experts that met at Hyderabad. There is a blind children school in this city. Did they at least visit that blind children's school?

Sri Mohammad Ibrahim Ali Ansari : –I do not have that information.

Sri C. V. K. Rao :—Is the Government so blind?

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి) :—విటమిన్-ఎ డిఫిషియన్సీవల్ల బ్లయిండ్ నెస్ వస్తుందని చెప్పారు. ఈ టాబ్లెట్సు మొత్తము డిస్ట్రిక్ట్సులో ఇస్తున్నారా లేకపోతే సిటీలలోనె ఇస్తున్నారా?

Sri Mohammad Ibrahim Ali Ansari :–As I have already submitted we have taken up three districts for intensive supply of Vitmin A.

Srimati J. Eswari Bai :—Which are the three districts, please?

Sri Mohammad Ibrahim Ali Ansari :—If I remember correct, they are: Hyderabad, Kurnool and Srikakulam.

### COMPLAINTS ON UNTOUCHABILITY

64—

* 5-C. Q.—Sri O. Venkat Subbaiah (Venkatagiri) :—Will the hon. Minister for Home be pleased to state :

(a) is it a fact that complaints of social boycott and practice of untouchability against Sarvasri Devraj and R. Sangeetha Rao in the office of the Directorate of Oil Seeds Development Hyderabad, were reported to the Assistant Commissioner of Police, Division III, Hyderabad about two months back;

(b) if so, what action has been taken ;

(c) is it also a fact that Sri R. Sangeetha Rao, Deputy Director, Directorate of Oil Seeds Development Hyderabad, a Senior Officer of Government of India belonging to Scheduled Caste was called to Police Station for interrogation;

(d) if so, what were the circumstances leading to such an action; and

(e) whether the permission of the Government of India was obtained before he was called to Police Station ?

The Minister for Home (Sri V. Krishna Murthy Naidu) :—

(a) No, Sir.

(b) Does not arise;

(c) It is not a fact that Sri R. Sangeetha Rao, Deputy Director, Directorate of Oil Seeds Development, Hyderabad was called to the Police Station for interrogation.

(d) Sri R. Sangeetha Rao, was. however, requested to appear before the Assistant Commissioner of Police, Division III at his office for an enquiry into a petition of Sri Ramavthar Sharma, an U. D. C. of the same office, through the Director of Oil Seeds Development, Hyderabad.

(e) Since the Director, who is the Head of the Department had himself directed Sri R. Sangeetha Rao to appear before the Assistant Commissioner of Police, Division III at his office, no permission was obtained from the Government of India.

శ్రీ జి. వెంకట సుబ్బయ్య :—అధ్యక్షా, 'ఎ' కు జవాబుచెప్పుతూ 'నో' అన్నారు. 'ఇ' కి జవాబు చెప్పుతూ, గవర్నమెంటు ఆఫ్ ఇండియానుంచి పర్మిషన్ పొందనవసరంలేదంటున్నారు. ఏ గవర్నమెంట్ సర్వెంట్ అయినా సరే వాళ్ళ అనుమతి ఉండి చేయవలసిందే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అయినాగాని వారి అనుమతి పొందకుండా చేయవచ్చునా ?

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :- అనుమతి ఏముంది? ఒక పిటిషన్ వచ్చిన తరువాత డైరెక్టరునుంచి ఒక లెటరువచ్చింది. ఇట్లా ఇన్సైన్సు జరిగిందని, దానిపైన యాక్షన్ తీసుకోండి అని కమీషనరుకు వ్రాస్తే దానిపైన మళ్ళీ కమీషనరు వారిని డైరెక్టు చేయమని అడిగినారు దానికి అనుమతి పొందవలసిన అవసరంలేదు.

Sri A. Sriramulu (Eluru) :—What are the contents of the petition of Ramavatar Sarma and what is the result of the enquiry ?

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :—1?—1—72 న 8 గంటలకు ఒక ఇన్ఫర్మేషన్ పోలీసు కంట్రోల్ రూముకు వచ్చిన తరువాత అక్కడ నుంచి ఒక సబ్ ఇన్స్పెక్టరు ఆఫీసుకు పోయి చూస్తే అక్కడ రెండు గ్రూపులు కనపడుతున్నాయి. దాంట్లో ఈ రామావతారంశర్మ తరువాత మరికొందరు కూడ బయట ఉన్నారు. ఈలోపల సబ్ ఇన్స్పెక్టరు లోపల పోయి విషయం తెలుసుకొన్న తరువాత వీరేమో ఈ డిప్యూటీ డైరెక్టరు సంగీతరావును, ఇంకొక రామప్ప వీళ్ళంతా కలిసి మా పైన వీళ్ళంతా కలసి దుండగతనం చేస్తున్నారు మాకు రక్షణ కావాలి అని చెప్పితే అది ఎన్క్వయిరీ చేసి లోపలనుంచి బయటికి వచ్చిన తరువాత బయటికి వచ్చినటువంటి రామావతారం శర్మ వీళ్ళందరికి వార్నింగు ఇచ్చి పీస్ మెయిన్టెయిన్ చేయండని చెప్పారు. ఆ తరువాత వీరంతా పోయి ఈ వార్నింగు ఇచ్చారని చెప్పి రామావతారం శర్మ, రామప్ప

వాళ్ళంతా కలిసి డైరెక్టరుకు రిపోర్టు చేస్తే, డైరెక్టరుగారేమో వాళ్లు ఇచ్చిన రిపోర్టు ప్రకారంగా ఒక లెటరు కమీషనరుకు వ్రాశారు. దానిని బేస్ చేసుకొని కమీషనరు ఏమో డైరెక్టరుకు మళ్ళీ వీరిద్దరిని డైరెక్టు చేయమని చెప్పి ఆయన చెప్పిన తరువాత, అసిస్టెంట్ కమీషనర్ దగ్గరకు వాళ్ళను డైరెక్టు చేయడం, ఎన్‌క్వయిరీ చేయడం జరిగింది. ఎన్‌క్వయిరీ చేస్తే, అదేమీ అన్‌టచబిలిటీకి సంబంధించిన విషయం కాదు, అక్కడ గ్రూప్పు తయారైనాయి. ఆ గ్రూప్పులో ఉన్నటువంటి తగాదాలు తప్ప ఇది అన్‌టచబిలిటీకి సంబంధము లేదు. దీనికి ఆ కలర్ ఇచ్చారు గాని అది దీనికి సంబంధము లేదని చెప్పడం జరిగింది.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా, గ్రూపులు తయారైనాయంటే—ఏమి గ్రూపులు తయారైనవి ? ఫైటింగు గ్రూపులా ? గ్రూపులు దేని విషయంలో తయారైనవి ?

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :—ఆఫీసులో డైరెక్టరుగారికి సంబంధించి ఒక గ్రూపు. డిప్యూటీ డైరెక్టరు గారికి సంబంధించి ఒక గ్రూప్పు. ఆఫీసుకు సంబంధించి కొన్ని తగాదాలు ఉన్నవి. దాని విషయంలో వచ్చిన తగాదాలకు అన్‌టచ్‌బులిటీ కలర్ ఇచ్చి రిపోర్టు ఇచ్చారు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి :—ఈ గ్రూపులు కులతత్వ ప్రాతిపదిక మీద తయారైనవా ? లేకపోతే వేరే ఉద్దేశ్యంతో తయారైనవా ?

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :—వారికి ఉన్న ఉద్దేశ్యం మాత్రం తెలియదు. కాని, ఇది అన్‌టచ్‌బులిటీకి సంబంధించింది మాత్రం కాదు.

శ్రీ వి. శ్రీకృష్ణ :—ఇపుడు అన్‌టచ్‌బులిటీ యాక్టులో ఒక సెక్షన్ క్రింద యాక్షన్ తీసుకొనడానికి అవకాశం ఉంది. ఇక్కడ ఈ ఇన్‌స్టెన్స్‌లో—అన్‌టచ్‌బులిటీ బేసిస్ మీద డైరెక్టరుగారు వారి ఫేమిలీ—సంగీతరావు దేవరాజ్—వారి ఫేమిలీస్‌ను కూడ కొట్టించారు. అది ఇతరత్రా ఆధారాలు ఉండి కాదని రుజువు అయితే తప్ప—సాధ్యమైనంతవరకు బెనిఫిట్ ఆఫ్ డౌట్ ఇన్ ఫేవర్ ఆఫ్ ది హారిజన్స్ చేయాలని యాక్టు ఉన్నప్పుడు పోలీసువారు వారిపైన సివియర్ యాక్షన్ తీసుకొనడానికి అభ్యంతరం ఏమిటి ?

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :—యాక్షన్ ఎట్లా తీసుకొంటారు ? అన్‌టచ్‌బులిటీ అని రుజువు కావటం లేదు.

## CONSTRUCTION OF HOUSES IN URBAN AREAS

65—

* 1102 Q.—Sri M. Nagi Reddy :—Will the hon. Minister for Housing and Accommodation be pleased to state :

(a) whether the Central Government have set up a Revolving fund for the construction of Houses in Urban areas ;

(b) if so, the amount allotted to our State from the said fund; and

(c) the various towns to which the said fund has been allotted and the amount allotted to each Town ?

The Minister for Housing and Accommodation (Sri L. Lakshmana Dass :—(a) yes Sir.

(b) No amount has been allotted so far.

c) Does not arise.

శ్రీ ఎం నాగిరెడ్డి :—ఇపుడు యీ రివాల్వింగ్ ఫండ్ పెట్టినారని మంత్రి గారు సమాధానం చెప్పారు. ఇంకా ఏ స్టేటుకు చేయలేదు కాబట్టి మన స్టేటుకు చేయులేదా? చేస్తే మన స్టేటుకు ఎపుడు వస్తుంది ?

శ్రీ ఎల్. లక్ష్మణదాసు :—మన స్టేటునుంచి కొన్ని స్కీములు పంపించాం. ఆ స్కీములలో డిఫెక్ట్సు ఉన్నవని వారు రిటరన్ చేశారు. కొన్ని స్టేట్స్‌లో తీసుకుపోయారు. మన స్టేటుకుకూడ కొంత మొత్తం కొద్దిరోజుల్లో వస్తుందని ఆశిస్తున్నాము.

శ్రీ ఎం నాగిరెడ్డి :—డిఫెక్ట్సు ఉన్నవి అంటే– ఆ డిఫెక్ట్సు ఏమిటి?

శ్రీ ఎల్. లక్ష్మణదాసు :—మన స్టేటులో నాలుగు స్కీములు పంపించారు. మొఖరంజా రోడ్ డెవలప్‌మెంటు స్కీముకు 229 లక్షల రూపాయలు కావాలని కోరాము. ఆ స్కీములో కమర్షియల్ సైడ్ బిల్డింగ్సు— అని పెట్టారు. కమర్షియల్ సైడ్ అయితే మేము ఇవ్వము, హౌసింగ్ ఎలిమెంట్ దానిలో ఉండాలని చెప్పినందువల్ల మళ్ళీ ఆ స్కీము తయారవుతున్నది. అది తయారైన తర్వాత దానినికూడ పంపిస్తాము.

శ్రీ ఎం. నాగిరెడ్డి :—ఆ స్కీమ్సు ఎక్కడెక్కడ, ఏఏ టౌన్సులో తీసుకోబోతున్నారు ?

శ్రీ ఎల్. లక్ష్మణదాసు :—హైదరాబాదులో రెండు స్కీములు–ముఖరంజ రోడ్ డెవలప్‌మెంట్ స్కీము, హైదరాబాద్, బ్రహ్మపురి టౌన్ షిప్ స్కీము, హైదరాబాదు. విశాఖపట్నంలో– బేస్ కాలనీ రెమ్యూనరేటివ్ స్కీము, రెడ్ నమ్ గార్డెన్ స్కీము, విశాఖపట్నం.

శ్రీ ఎం. నాగిరెడ్డి :—ఇవి హైదరాబాద్, విశాఖపట్నం పట్టణాలకు సంబంధించి మాత్రమే ఉన్నవి. విజయవాడ, గుంటూరులాంటి పెద్దపట్టణాలు ఉన్నవికదా. వాటికి సంబంధించికూడ ఏమైనా స్కీమ్సు పంపించారా?

శ్రీ ఎల్. లక్ష్మణదాసు :—ఈ స్కీము శాంక్షన్‌అయి వచ్చిన తర్వాత తక్కిన టౌన్సులోకూడ ఇటువంటి స్కీమ్సు తీసుకురావాలని ఆలోచన చేస్తున్నాము.

శ్రీ సి. హెచ్. పరశురామనాయుడు :—ఈ స్కీమ్సు పల్లెటూళ్ళకుకూడ ఎక్స్టెండు చేయటానికి స్కీము పంపించారా?

శ్రీ ఎల్. లక్ష్మణదాసు :—ఇది కేవలం అర్బన్ డెవలప్‌మెంట్ గురించి

శ్రీ సి. హెచ్. పరశురామనాయుడు :—ఇటువంటి డెవలప్‌మెంట్—గ్రామాలకు గురించికూడ ఆలోచన చేస్తున్నారా? లేదా?

శ్రీ ఎల్. లక్ష్మణదాసు :—ఈ రూరల్ హౌసింగు స్కీమును గురించి వేరే ఆలోచనలున్నవి. వాటిని గురించికూడ యీ ప్రభుత్వం ఢిల్లీ ప్రభుత్వంతో సంప్రతింపులు చేస్తున్నది.

## CONSTRUCTION OF MULTI-STORIED BUILDING FOR COMMERCIAL PURPOSES

66—

* 489 Q.—Sri M. Nagi Reddy :—Will the hon. Minister for Housing and Accommodation be pleased to state :

(a) whether the Andhra Pradesh Housing Board has prepared a scheme for the construction of a Multi-storied building for Commercial purposes under Mukaramjah Development scheme;

(b) if so, whether the particulars of the scheme will be placed on the Table of the House; and

(c) when the scheme will be taken up ?

Sri L. Lakshmana Dass :—(a) Yes sir.

(b) The Scheme as prepared by the Housing Board has not been approved by the Housing and Urban Development Corporation, New Delhi on the ground that it is purely of a commercial character. However, the scheme is under revision by the Housing Board as per the instruction of the Housing and Urban Development Corporation.

(c) The scheme will be taken up as soon as loan assistance is sanctioned by the Housing and Urban Development Corporation, New Delhi.

శ్రీ ఎం. నాగిరెడ్డి :—అధ్యక్షా, యీ స్కీము క్రింద ఎన్ని యిండ్లు కట్టాలని ఉంది? దానికి అయ్యే ఖర్చు ఎంత?

శ్రీ ఎల్. లక్ష్మణదాసు :—దాని క్రింద అయ్యే ఖర్చు 229 లక్షలు.

శ్రీ ఎం. నాగిరెడ్డి :—అది కమర్షియల్ స్కీము కాబట్టి సెంట్రల్ గవర్న మెంటు ఒప్పుకోలేదని అన్నారు కదా. అయితే యీ స్కీము హౌసింగు ఎకామడేషన్ కొరకా వున్నది?

శ్రీ ఎల్. లక్ష్మణదాసు :—కొంత కమర్షియల్ సైడ్, కొంత హౌసింగు సైడ్ తీసుకొని 229 లక్షలకు ఒక స్కీము తయారు చేశాము. ఆ స్కీము రెండు, మూడు రోజుల్లో తయ్యారవుతుంది. ఆ స్కీము తయారవగానే వెంటనే పంపిస్తాము.

శ్రీ ఎం. నాగిరెడ్డి :—హౌసింగుబోర్డు ప్రజలకు యిండ్ల వసతి కల్పించాలి. వారు కమర్షియల్ పర్పస్‌కు కడతామని పెట్టడం వల్ల వారు అంగీకరించలేదు. వారు చెప్పింది సబబు కాబట్టి మీరు ఏమి ఆలోచిస్తున్నారు?

శ్రీ ఎల్. లక్ష్మణదాసు :—హౌసింగు స్కీము చాలా తీసుకొన్నాము. అయితే యిక్కడ వున్న లాండ్ చాలా కాస్ట్లీ లాండ్. ఇక్కడ మార్కెటింగు ఫెసిలిటీస్ కల్పించాలని, తద్వారా హౌసింగు బోర్డుకు కొంత ప్రాఫిట్సు రావాలని వుద్దేశించాము. వారి అంగీకారం ప్రకారమే—డౌన్ ఫ్లోర్ను కమర్షియల్ సైడ్ క్రింద పెట్టి పై ఫ్లోర్ను—హౌసింగు ఎకామడేషన్ ఎలిమెంటు యిచ్చి కడదామని యీ స్కీము పెట్టాము.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—ఈ బిల్డింగు డౌన్ఫ్లోర్ కమర్షియల్ పర్పసెస్కు, పైన హౌసింగు ఎకామడేషన్కు కడతామని చెప్పారు. ఇందులో షెడ్యూల్డు కాస్ట్ వారికి కూడా ఏమైనా పర్సంటేజ్ వున్నదా ?

శ్రీ ఎల్. లక్ష్మణదాసు :—ఇందులో పర్సంటేజ్ అనే క్వశ్చన్ లేదు. ప్రస్తుతం ఆ ఆలోచన లేదు.

శ్రీ వి. సత్యనారాయణ :—ఇది ఎన్ని అంతస్తుల భవనము ? ఎన్ని కుటుంబాలకు నివాసయోగ్యంగా వుంటుంది ?

శ్రీ ఎల్. లక్ష్మణదాసు :—ఆ స్కీము కంప్లీటుగా 2, 3 రోజులలో తయారై వచ్చిన తరువాత గౌరవసభ్యులు అడిగితే—ఎన్ని అంతస్థులు, ఏమి స్కీము అన్నది తెలియజేస్తాను.

శ్రీ వి. సత్యనారాయణ :—ఆ స్కీము రికమెండ్ చేశాము. వారు రిజక్ట్ చేశారని చెప్పారు...

మిస్టర్ స్పీకర్ :—కొత్త స్కీము పంపిస్తామన్నారు. అది తయారు కాలేదు అంటున్నారు.

శ్రీ వి. సత్యనారాయణ :—కమర్షియల్ పర్పసెస్ కొరకు డౌన్ఫ్లోర్, పై అంతస్థులు హౌసింగు ఎకామడేషన్ కొరకు—అని మంత్రి గారు అన్నారు కదా. ఆ బిల్డింగుకు ప్లాన్ అన్నది లేదా ?

శ్రీ ఎల్. లక్ష్మణదాసు :—క్రితంసారి స్కీము తయారుచేసినపుడు మొత్తమంతా కమర్షియల్ పర్పసెస్ కొరకు అని పెట్టినపుడు కాదని అన్నారు. ఇపుడు కొంత కమర్షియల్ సైడ్, కొంత హౌసింగు ఎలిమెంట్ పెడదామని అనుకొంటున్నాము.

Mr. Speaker :—We shall now take up Short Notice question No. 70-A relating to the Minister for Housing as he has to go to the other House.

Sri C. V. K. Rao :—Yesterday I pointed out that the Ministers owe a responsibility to this House in the first instance and therefore they must sit in this House. With regard to the Council they can put it off to some other time. The Ministers are looking only to their convenience and not to the responsibility which they owe to this House.

Mr. Speaker :—He owes his responsibility to this House and fulfils it by answering the question. . . . .

Sri C. V. K. Rao :—Some of the Ministers are attending to the other House absenting themselves here. When an issue arises here they are not present to answer it, and they are not considering the prime importance of this House.

Mr. Speaker :—Why should we think so? We need not.

## SHORT NOTICE QUESTION AND ANSWER

### SALE OF HOUSES AT VIDHYADARAPURM LABOUR COLONY VIJAYAWADA

S. No. 70-A.

1508-U. Sarvasri C V.K. Rao, A. Sreeramulu and M. Venkataratnam :—Will the hon. Minister for Housing and Accommodation be pleased to state :

(a) whether the Minister has stated recently at Vijayawada that Government is ready to sell the Houses in Vidyadharpuram Labour Colony, Vijayawada on hire purchase system provided the inmates were prepared to accept the terms spelt out by him ; and

(b) if so, what are those terms and for how many labourers such Houses will be given ?

Sri L. Lakshmanadas :—(a) The answer is in the affirmative.

(b) The general proposal for sale of houses constructed under Subsidised Industrial Housing Scheme in the Districts is separately under consideration of Government. After a decision is taken the houses would be allotted provisionally subject to the following terms and conditions :

(1) The sale price of the houses in question should be their present market value (including land) less depreciation. The rent so far paid should not be adjusted against the sale price.

(2) The allottees should deposit 1/5 th of the sale price within one month from the date of allotment ;

(3) The balance of the sale price shall be payable in 15 equal annual instalments together with interest at 5½% per annum (provisional) penal interest on over due instalments and other amount due shall be charged at 9¾% per annum.

(4) The provisional allotment shall be subject to such terms and conditions as may be finally decided upon by the State Government in consultation with the Government of India.

Sri C. V. K. Rao :—What is the actual price of a house of this type, Sir ?

శ్రీ ఎల్. లక్ష్మణదాసు :—ఆ భోగట్టా ఇప్పుడు లేదు.

శ్రీ సి. వి. కె. రావు :—ఇంటిధర నిర్ణయం చేయనిదే ఎంత పే చేయాలి, ఆ టరమ్స్ ఎలా తెలుస్తుంది ?

శ్రీ ఎల్. లక్ష్మణదాసు :— హైదరాబాదులో యిటువంటి స్కీము, యిక్కడ అమ్మించే దానికి అంగీకరించారు. విజయవాడలో యిది అవుతుందని లేబర్ మినిష్టరు గారు ఒక స్టేట్ మెంట్ యిచ్చారు. దానిపైన గవర్నమెంట్ కూడ ఈ విషయం కన్సిడర్ చేస్తున్నది. ఈ కండిషన్స్ పైన ఇవ్వడానికి అని. ఆ డిటెయిల్స్ ప్రస్తుతం నా దగ్గర లేవు. అది కావాలంటే టేబిల్ మీద పెడతాను.

Sri A. Sriramulu :—The Minister is referring to market value. Why not book value be adopted instead of market valuc ?

శ్రీ ఎల్. లక్ష్మణదాసు :— ఇది యిండస్ట్రియల్ హౌసింగు పాలసీ క్రింద హైదరాబాదులో అప్పుడు యివ్వడం జరిగింది. అందుచేత ఈ పాలసీయే అక్కడ కూడా ఎడాప్టు చేయడానికి చూస్తున్నాము.

శ్రీ ఎ. శ్రీరాములు :— హైదరాబాదులో యిచ్చినది మార్కెట్ వాల్యూ కాదు. అది బుక్ వాల్యూ ప్రకారం యిచ్చారు బుక్ వాల్యూ రికార్డ్సులో వుంటుంది. మంత్రిగారు ఎఫర్ట్ చేస్తే బుక్ వాల్యూ దొరుకుతుంది. బుక్ వాల్యూ యివ్వాల్సిందే గాని మార్కెట్ వాల్యూ అడాప్ట్ చేస్తే హై ప్రైస్ అవుతుంది. అది లేబర్ కు గాని, యితరులకు గాని హెల్ప్ చేయదు

శ్రీ ఎల్. లక్ష్మణదాసు :— ఆల్ యిండియా లేబర్ హౌసింగు స్కీము. ఢిల్లీ ప్రభుత్వంతో ఆలోచన చేసి వారు అంగీకరిస్తే చేయవలసియున్నది గాని హైదరాబాదులో ఒక విధంగా, విజయవాడలో ఒక విధంగా వుండదు. ఇదంతా ఢిల్లీ ప్రభుత్వం యొక్క అంగీకారం మీద ఒకటే స్కీమ్ చేస్తున్నాము.

శ్రీ వి. రత్నసభాపతి :—ఇదివరకు హైదరాబాదులో యిచ్చిన పద్ధతి బట్టి బుక్ వాల్యూకు యిచ్చారని శ్రీరాములు చెపుతున్నారు. I take it as authoritative as he knows those things. అటువంటప్పుడు విజయవాడలో కూడ అటువంటి పద్ధతినే అనుసరించకూడదా ? ఆల్ యిండియా వారు ఏమి చెప్పినా యిదివరకు జరిగిన పద్ధతి ప్రకారం వాల్యూ అన్నదే కరెక్టు కావాలి గదా ? అటువంటప్పుడు వేరే మెథడ్ ఎందుకు అనుసరించాలి.

శ్రీ ఎల్. లక్ష్మణదాసు :— హైదరాబాదులో బుక్ వాల్యూకు యిచ్చినట్లు వుంటే అక్కడ కూడ అదే అవుతుంది.

శ్రీ వంక సత్యనారాయణ :—అది ఏ వాల్యూ యిచ్చారో ప్రక్కనే వున్నారు. వారిని చెప్పమనండి.

కార్మికశాఖ మంత్రి (శ్రీ టి. అంజయ్య) :— హైదరాబాదులో లాండ్ మార్కెటు వాల్యూ అని పెట్టారు. బిల్డింగు వాల్యూ ముందు ఏ సంవత్సరాలలో కట్టారో అదే వాల్యూ తీసుకొంటున్నాము. ఇంకా చెప్పినట్లు లేదు. పి.డబ్ల్యు.డి వారు ఇంకా వర్క్ అవుట్ చేస్తున్నారు. డెసిషన్ కాగానే హౌసింగు మినిష్టర్ కు

వ్రాసి పంపిస్తాను. 15 యిన్‌స్టాల్‌మెంట్సు తక్కువ యున్నది చాల మంది 20 యిన్‌స్టాల్‌మెంట్సు అంటున్నారు. కొంతమంది వర్కర్స్ 20 పర్సెంటు అనే బదులు 10 పర్సెంటు చేయమని కోరారు. ఇవన్నీ కాబినెట్ ముందుకు పోతున్నది.

శ్రీ ఎ. శ్రీరాములు :—కర్నూలులో పి. డబ్ల్యు. డి. క్వార్టర్స్ వున్నాయి వాటిని గవర్నమెంటు ఎంప్లాయీస్ ఆక్యుపై చేసుకొన్నారు. వాటిని హైర్ పర్ చేజ్ బేసిస్ పైన వారికి యివ్వడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

Mr. Speaker :—Please put a seperate question. This question itself they are finding difficult.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— లేబర్ మినిస్టర్ గారు ఒక స్టేట్‌మెంట్ చేశారని హౌసింగు మినిస్టర్ గారు చెప్పారు. అది ఏమి స్టేట్‌మెంట్ ? ఆ స్టేట్‌మెంట్ యిక్కడ బల్లపైన పెడతారా ?

శ్రీ టి. అంజయ్య :—విజయవాడ ఆర్. టి. డి. వర్కర్స్, యిండస్ట్రియల్ వర్కర్స్ పిలిచారు. అక్కడ మాట్లాడేటప్పుడు తప్పకుండా కన్సిడర్ చేస్తాము అని చెప్పాము.

## ORAL ANSWERS TO QUESTIONS

### ANDHRA PRADESH SHOPS AND ESTABLISHMENT ACT

67—

*3-A. Q.—Sri G. V. Anjaneya Sarma ( Sathenapalli ) :—Will the hon. Minister for Labour be pleased to state :

(a) whether the Government is aware that S-40 (3) of Andhra Pradesh Shops and Establishment Act has been recently struck down as invalid being ultra vires of Article 14 of the Constitution by the High Court of Andhra Pradesh ; and

(b) if so, what remedial action is contemplated by the Government to safeguard the interests of the affected employees ?

The Minister for Labour (Sri T. Anjiah) :—(a) Yes, Sir.

(b) The Govt. of India are bringing out a legislation for payment of gratuity and it is expected to cover not only the factories but also the establishments to which the Andhra Pradesh Shops and Establishments Act is applicable.

శ్రీ జి. వి. ఆంజనేయ శర్మ :— కేంద్ర ప్రభుత్వం వారు తయారు చేయబోతున్నటువంటి లెజిస్లేషన్ కోసం వెయిట్ చేయకుండా ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్టు చాల ప్రొగ్రెసివ్ మెజర్ కనుక వలంటరి రిజగ్నేషన్‌కు కూడ కంపెన్‌సేషన్ యివ్వవలెననే ప్రొవిజన్ దీనిలో యున్నది. అటువంటి ప్రొవిజన్ కేంద్ర ప్రభుత్వం పెడుతుందో లేదో మనకు

తెలియదు. కనుక దానిని సవరించి అమెండ్‌మెంట్ ద్వారా అదే సేమ్ ప్రొవిజన్‌ను యింకో రూపంలో తీసుకురావడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

శ్రీ టి. అంజయ్య :—ఆలోచిస్తాము

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :-హైకోర్టు ఏ కారణంతో రద్దు చేసినదో చెపుతారా?

శ్రీ టి. అంజయ్య :— గ్రాట్యుయిటి యాక్టులో వర్కర్స్ రిజైన్ చేసినట్లయితే గ్రాట్యుయిటి యివ్వాలని యున్నది. ఫ్యాక్టరీ యాక్టులో యజమానులు తీసివేసినట్లయితే గ్రాట్యుయిటి యివ్వాలని అని యున్నది. అందుచేత హైకోర్టువారు వర్కర్స్ వారంతట వారు రిజైన్ చేస్తే గ్రాట్యుయిటి యిచ్చే అవసరం లేదని చెప్పారు.

## AMOUNT ALLOTTED FOR SRISAILAM PROJFCT

68—

* 610. Q—Sarvasri M. Subba Reddy (Nandikotkur) and M. Nagi Reddy) :—Will the hon. Minister for Power and Women Welfare be pleased to state :

(a) what is the amount allotted for Srisailam Project for the year 1972-73 ;

(b) how much amount is being spent every year on establishment charges; and

(c) how much time it will take for the completion of the Project ?

The Minister for Power and Women Welfare (Smt. B. Jayaprada) :—(a) Rs. 420 lakhs.

(b) The amount spent is Rs. 68 lakhs per year on average for the past three years (ie.,) 1969-70 to 1971-72.

(c) The period for completion of the project depends on the availability of funds.

శ్రీమతి బి. జయప్రద :—శ్రీశైలం ప్రాజెక్టుకు 1972-73 సంవత్సరానికి 420 లక్షల రూపాయలు కేటాయించబడింది. గత మూడు సంవత్సరాలనుంచి 1969-70 నుంచి 1971-73 వరకు సగటున సంవత్సరానికి 68 లక్షల రూపాయలు ఖర్చు అయింది. ప్రాజెక్టు పని పూర్తి అగుటకు పట్టుకాలం కేటాయించబడిన నిధుల పైన ఆధారపడి యున్నది.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :—ఈ మొత్తం ప్రకారం అయితే ఈ ప్రాజెక్టు ముగింపుకు ఎన్ని సంవత్సరాలు పడుతుందో విశదంగా చెప్పండి.

శ్రీమతి బి. జయప్రద :—ప్రాజెక్టు పని అగుటకు పట్టుకాలము కేటాయించబడిన నిధులపై ఆధారపడి యున్నదని చెప్పినాను.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :—ఈ ప్రాజెక్టు నిర్మాణానికి ఎస్టిమేట్ ఎంత ? ఇప్పటివరకు అయిన ఖర్చు ఎంత ? నిధులబట్టి అని క్రొత్త మాట చెపుతున్నారు. ఇన్ని సంవత్సరాలు అని చెప్పాలి. నిధుల కేటాయింపు మంత్రిగారి పైన ఆధారపడి ఉన్నది. అందువల్ల పవర్ మినిష్టర్‌గారు తీవ్రంగా కృషి చేసి తమ డిమాండ్‌కు ఎక్కువ కేటాయింపు జయ్యేటట్లు ప్రయత్నిస్తారా ?

శ్రీమతి బి. జయప్రద :—ఎక్కువ కేటాయింపు అయ్యేటట్లు ప్రయత్నం చేయటానికి అభ్యంతరం లేదు. కేటాయింపు కావాలి గాని. ప్రాజెక్టు కాస్టు 45.758 కోట్లు. గత మూడు సంవత్సరాల నుంచి సగటున 68 లక్షల చొప్పున ఖర్చు అయింది.

శ్రీ వి. శ్రీకృష్ణ :—గత మూడు సంవత్సరాల నుంచి సగటున 68 లక్షల రూపాయలు ఖర్చు పెట్టారు అన్నారు. దానికి కేటాయింపులు ఎంత చేశారు. ఖర్చు ఎంత చేశారు ? 4 కోట్ల 20 లక్షలు ఖర్చు పెట్టడానికి తగిన అరేంజ్‌మెంట్స్ ఉన్నాయా ? ఇది కూడ 68 లక్షలలోకి పోతుందా ?

శ్రీమతి బి. జయప్రద :—ఆ బ్రేకప్ నా దగ్గర లేదు. తెప్పించి యిస్తాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—ప్రాజెక్టు ఫస్ట్ ఎస్టిమేట్ ఎంత ? ఇప్పుడు ఎంతకు వచ్చింది ? ఎన్ని సంవత్సరాలలో ముగించాలి, ఆ టైమ్ ప్రకారం ముగిస్తారా ?

శ్రీమతి బి. జయప్రద :—ప్రాజెక్టు ఎస్టిమేట్ మొదట్లో 35.758 కోట్లు. ఇప్పుడు 109 కోట్లు. Rs. 109 crores including Rs. 32.4 crores for power generating units and equipment.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా, నా ప్రశ్నకు సమాధానం రాలేదు ఈ ప్రాజెక్టు ఎన్ని సంవత్సరాలలో పూర్తి అవుతుంది ?

శ్రీమతి బి. జయప్రద :—మొదట 76 వరకు పూర్తి కావాలనుకున్నాం. As I have already submitted, Sir, subject to the availability of funds, we are very anxious to complete it.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు (అమలాపురం) :—మంత్రిగారు దీనిని కంప్లీట్ చేయడానికి చాలా యాంక్షస్‌గా ఉన్నాం అంటున్నారు. కాని, ఇన్ని సంవత్సరాలైనప్పటికి చాలా మీగర్ ఫండ్స్ యిస్తుండడంవల్ల, ఎస్టాబ్లిష్‌మెంట్ చార్జెస్ ఎక్కువ అవుతూవుండడంవల్ల, యిది పూర్తి కావడంలేదు. పోచంపాడు యాజిటేట్ చేస్తే త్వరితంగా పూర్తి చేస్తున్నారు. అందుచేత ప్రజలలో దీనికి సంబంధించి చాలా అసంతృప్తి వుంది. అందువలన, త్వరితగతిని పూర్తి చేయడానికి ప్రత్యేక ప్రయత్నాలు చేస్తారా ?

శ్రీమతి బి జయప్రద :—తప్పకుండా త్వరితగతిని పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తాం.

శ్రీ బి. వెంకటరెడ్డి (నత్యాల) :—రాయలసీమ జిల్లాలకుగాను పెద్ద ప్రాజెక్టు యిది. ఒక ప్రక్కన విద్యుచ్ఛక్తి యిస్తుంది, మరొక ప్రక్కన

యిరిగేషన్‌కు సదుపాయం చేస్తుంది. ఇంత పెద్ద ప్రాజెక్టుకు రెండు, మూడు కోట్లు యిస్తే అది సిబ్బందికే సరిపోతుందిగాని. ఇరవై ఏళ్లయినా పూర్తి కాదు. ప్రతి సంవత్సరం ఎలక్ట్రిసిటీ కొరకు బాధపడుతున్నాం. అందుచేత, ఎక్కువ డబ్బు దీని కొరకు కేటాయించి త్వరితంగా పూర్తి చేయడానికి ప్రయత్నిస్తారా ?

Smt· B. Jayaprada :-I have submitted already, Mr. Speaker, Sir .

శ్రీ వి. శ్రీకృష్ణ : —కేటాయింపు తక్కువ. అది చూస్తామంటున్నారు. గత మూడు సంవత్సరాలలో యావరేజెస్ 68 లక్షలు ఖర్చు పెడితే దానికి సరిపోయే ఎస్టాబ్లిష్‌మెంటు అంతా అక్కడ పెట్టారు...నాలుగు కోట్ల ముప్ఫయ్ లక్షలు ఖర్చుపెట్టబోతున్నాం కాబట్టి, నాగార్జునసాగర్‌లో మూడు కోట్లు తగ్గించి నందువల్ల రిట్రెంచ్‌మెంట్ కాకుండా, ఆ రిట్రెంచ్‌మెంటు పరిస్థితిని బాలెన్స్ చేయడాని వీలవుతుందని అనుకుంటున్నారా ?

శ్రీ డి. వెంకటేశం :—మొదట యీ స్కీము 45 కోట్లకు తయారు జేశారు. తరువాత కాస్ట్ పెరిగి 105 కోట్లకు పెరిగింది అన్నారు. కనీసం యీ పెరుగుదల 105 కోట్లకు ఆగి యీ ప్రాజెక్టు దానితో పూర్తి అవుతుందా ? లేక 200 కోట్లకు పెరుగుతుందా ?

శ్రీమతి బి. జయప్రద :—ప్రైసెస్ పెరగడం వలననే కాదు, పవర్ జనరేటింగ్ యూనిట్స్, ఎక్విప్‌మెంటుకు అంతా కలిపి అంత అవుతున్నది.

శ్రీ డి. వెంకటేశం :— పవర్ జనరేటింగ్‌కు సంబంధించి 30 కోట్లు అన్నారు. ఎస్టాబ్లిష్‌మెంటుకు 45 కోట్లు మొత్తం 75 కోట్లు అయింది. ఈ విధంగా అయితే ఎన్ని సంవత్సరాలలో యీ ప్రాజెక్టు పూర్తి అవుతుందని ప్రభుత్వం అంచనా ?

Smt. B· Jayaprada :—I have submitted, Mr. Speaker Sir, availability of funds. దానిమీద ఆధారపడి వుంటుందని చెప్పాను.

శ్రీ డి. వెంకటేశం :—ఇతర ప్రాజెక్టులకు ఎవైలబిలిటీ ఆఫ్ ఫండ్స్ వుండి యీ ప్రాజెక్టులకు మాత్రమే లేకపోవడానికి గల కారణమేమిటి ? Is it not gross negligence of the Government ? రాయలసీమ జిల్లాలలోవున్న ప్రాజెక్టులు పూర్తి కాకపోవడానికి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరే అని చెప్పక తప్పదు గదా.

Sri A. Sriramulu :—Two circles and 4 divisions are expected to be closed down by the end of this month. What is the arrange ment the Government is contemplating to absorb the retrenched employees.

Mr. Speaker : —Under this project ?

Sri A. Sriramulu :—Under Srisailam.

Mr. Speaker :—I think we are getting some other question regarding retrenchment.

శ్రీ వి. శ్రీకృష్ణ :—రిట్రెంచ్‌మెంట్ ఎందుకు అవసరమైందో, ఆ పరిస్థితి గూర్చి కూడా మంత్రిగారు చెప్పాలి.

Smt. B. Jayaprada :—Depending upon the nature of the work and availability of funds.

Sri A. Sreeramulu :—That is not a reply ; perhaps some other Minister is dealing with civil works.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—ప్రభుత్వానికి బాగా తెలియాలి — దినదినం ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఐరన్, స్టీల్, సిమెంట్, లేబర్ యివన్నీ పెరిగిపోతున్నాయి. ఇదంతా ప్రజల పైసా అన్న విషయం ప్రభుత్వం గుర్తించాలి. ఫండ్స్ లేనప్పుడు ఎందుకని యిన్ని ప్రాజెక్ట్సు ప్రారంభిస్తున్నారు? తిరుపతి మంగలివాడిలా కాస్త అక్కడ కాస్త యిక్కడ క్షౌరం చేసి ఏదీ పూర్తి చేయవట్లు అక్కడొక ప్రాజెక్టు యిక్కడొక ప్రాజెక్టు ఫండ్సు లేనప్పుడు. వాటిని పూర్తిచేయలేమని తెలిసినప్పుడు ఎందుకని వీటిని ప్రారంభిస్తున్నారు? ఇది ప్రజల డబ్బు, ప్రజలు ఎంత బాధపడతున్నారో నేను ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. దీనిని అతి త్వరితంగా పూర్తిచేయక తప్పదు.

శ్రీ యం. సుబ్బారెడ్డి :—అవైలబిలిటీ ఆఫ్ ఫండ్స్ అన్నారు. అది అంత సమస్య కాదు. పోచంపాడుకు వరల్డ్ బ్యాంకునుంచి తెచ్చారు. అట్లాగే శ్రీశైలం ప్రాజెక్టుకు కూడా ప్రయత్నం చేస్తారా? లేకపోతే, ఫండ్సు వాటంతటవి ఎట్లా వస్తాయి? అందువలన, ఆ విధంగా ప్రయత్నం చేస్తారా? లేక దానిపాటికి దానిని వదిలిపెట్టేస్తారా, క్లియర్‌గా చెప్పండి.

శ్రీమతి బి. జయప్రద :—వరల్డు బ్యాంకునుంచి తెచ్చుకోడానికి అవకాశం మాత్రం లేదు. కాని, వేరే విధంగా—సెంట్రల్ గవర్నమెంటుకు కూడా వ్రాశాము ఫండ్సుకొరకు—We are trying our best to get funds for the project.

శ్రీ వి. సత్యనారాయణ :— ఫండ్సు వచ్చే మార్గం వారికి అర్థం కావటంలేదు. సెంట్రల్ గవర్నమెంట్ మన రాష్ట్రంపై సవతితల్లి ప్రేమ చూపుతున్నది. కనుక, యీ ప్రాజెక్టుకు సంబంధించే మన శాసనసభ అంతా ఎగెనెస్ట్ సెంట్రల్ గవర్నమెంటు యాజిటేట్ చేయాలి. నైవేలి సెంట్రల్ గవర్నమెంటే తీసుకొని కట్టడం జరిగింది. అలాగే శ్రీశైలం ప్రాజెక్టు కూడా సెంట్రల్ గవర్నమెంటు తీసుకోవాలి. అటువంటి ప్రెషర్ తీసుకువస్తే తప్ప నయాపైసా రాదు. ఈ గవర్నమెంటుకు చైతన్యం, యిది పూర్తిచేద్దామనే ఆతృత వుంటే మంత్రివర్గం, మొత్తం అసెంబ్లి రికగ్నేషన్ యివ్వడానికి ప్రపోజల్ పెడితే తప్ప అటువంటి ప్రషర్ తీసుకువస్తే తప్ప యీ ప్రాజెక్టు పూర్తి కాదు. అందుకు ఆలోచిస్తారా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి (గూడూరు) : — ప్రాజెక్టు ఎస్టిమేట్ 109 కోట్లు అంటున్నారు, సంవత్సరానికి 68 లక్షలు యిస్తున్నారు ఎస్టాబ్లిష్

మెంటుకు. ఖర్చు ఎంత పెట్టారు? ఈ విధంగా ఖర్చుపెడుతూపోతే కనీసం శత వర్ష ప్రణాళిక తయారుచేసుకుంటే తప్ప పంచవర్ష ప్రణాళికలో యిది పూర్తి కాదు.

శ్రీ సి హెచ్. పరశురామనాయుడు :— అవైలబిలిటీ ఆఫ్ ఫండ్స్ తక్కువగా వున్నదని అంటున్నారు? ఆ విధంగా అంటూనే అనేక స్కీమ్సు తీసుకుంటున్నారు. అన్నింటికీ ఎస్టాబ్లిష్‌మెంటు ఏర్పాటు చేస్తున్నారు. ఆ ఎస్టాబ్లిష్‌మెంట్ సంవత్సరాలకొలదీ అక్కడ వుండటం, దానిపై లక్షలకొలది ఖర్చుపెట్టడం జరుగుతున్నది తప్ప, ప్రాజెక్టు మాత్రం పూర్తికావడంలేదు. అందుచేత, కొన్ని స్కీమ్సుకు ప్రయారిటీ యిచ్చి, వాటిపై ఫండ్సు కాన్‌సెంట్రేట్ చేసి, త్వరగా కంప్లీట్ చేసి ప్రొడక్షన్‌కు తెచ్చే విధానం ప్రభుత్వం ఎందుకు అవలంబించలేదు? కారణాలు చెప్పగలరా?

Mr. Speaker :—It is a general question, you raise it in your speech on the budget.

శ్రీ వంకా సత్యనారాయణ :—సెంట్రల్ ప్రాజెక్టు దీనిని తీసుకోవడానికి మనప్రభుత్వం ప్రెషర్ తీసుకురావాలని నేను చెప్పాను. అందుకొరకు ప్రయత్నం చేస్తారా? నైవేలిలో వారు అంతా భరించారు. అదేవిధంగా దీనిని కూడా సెంటర్ తీసుకోవాలని మనప్రభుత్వం ఎందుకు ప్రయత్నించకూడదు? ఒకవేళ ఆ విధంగా స్ట్రాంగ్‌గా ప్రయత్నించివుంటే అందుకు వారేమన్నారు?

శ్రీమతి బి. జయప్రద :—ఇది సెంట్రల్‌గవర్నమెంటు ప్రాజెక్టుమాత్రం కాదు. వారు తీసుకునే ప్రశ్నలేదు. It is purely a State Government project. సెంట్రల్‌గవర్నమెంటువారు థర్మల్‌స్టేషన్‌కు ప్రయత్నిస్తున్నారు. This is purely a State Government project.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు :—రాయలసీమ ప్రజలకు యీ ప్రాజెక్టు ఎంత అవసరమో, దీనికై వారు ఎన్నిఆశలు పెట్టుకున్నారో ఉదాహరణ చెప్పాలంటే—మొన్న జరిగిన జనరల్ ఎలక్షన్సులో యం. సుబ్బారెడ్డిగారు ఏకగ్రీవంగా ఎన్నుకోబడడానికి—కేవలం శ్రీశైలంప్రాజెక్టు యిస్యూపై. యీ ప్రాజెక్టు సక్సీడ్ అవుతామని ప్రామిస్‌చేస్తే—ఎన్నిక కావడం జరిగింది. ప్రజల ఆశలు యీ ప్రభుత్వం తీర్చాలి. మంత్రిగారు ఆగ్రహపడడంకాదు, అనుగ్రహం కూడా చూపించాలి. You must feel the pulse of the public ; otherwise it will lead to agitation.

## SHIFTING OF NAGARJUNA POLYTECHNICAL ENGINEERING COLLEGE FROM HYDERABAD TO NAGARJUNA SAGAR PROJECT.

69—

*447-Q.—Sarvasri B. Rama Sarma (Devarkonda) and B. Yella Reddy (Indurthi) :—Will the hon. Minister for Technical Education be pleased to state :

whether the Government propose to shift the Nagarjuna Polytechnical Engineering College from Hyderabad to Nagarjuna Sagar Project ?

The Minister for Technical Education (Sri A. Madan Mohan):- The matter is under consideration of Government.

శ్రీ బి. రామశర్మ :—అక్కడ భవనాలు లేవనిసాకుతో, పాలిటెక్నిక్ ఇంజనీరింగు కళాశాలను హైదరాబాదులో పెట్టడానికి ప్రభుత్వం తీసుకొన్నది. నాగార్జునసాగరులో ఆ సమస్యలేదు—అక్కడ భవనాలు వున్నాయి. ప్రభుత్వం వారు ప్రయత్నిస్తే అక్కడ భవనాలు దొరుకుతాయి. భవనాలు దొరకలేదని హైదరాబాదులో పెట్టడం సమంజసంకాదు. అందువల్ల వెంటనే దీనిని మార్పించాలని కోరుచున్నాను.

శ్రీ నల్లప రెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—ఆలోచించడం ఎప్పటికి పూర్తి అవుతుంది ?

శ్రీ ఎ. మదన్ మోహన్ :—అది చాలా తీవ్రంగానే ఆలోచిస్తున్నాం, పరిశీలిస్తున్నాం.

శ్రీ పి. పుల్లారెడ్డి (గద్వాల్) :—మహబూబ్‌నగరు జిల్లాలో వనపర్తిలో ఒకటి. మహబూబ్‌నగరులో మరొకటి—రెండు పాలిటెక్నిక్స్ ఉన్నాయి. ఈమధ్య ఆ రెండూ సక్రమంగా జరగడంలేదని వనపర్తి పాలిటెక్నిక్‌ను అట్టేపెట్టి మహబూబునగరు పాలిటెక్నికును ఖాళీచేయాలని ప్రభుత్వంవారు అనుకున్నారు. అయితే మహబూబునగరులో 18 లక్షలతో కట్టిన బిల్డింగ్సు, ఎ క్లాసు లాబోరేటరీలు అన్నీకూడా సిద్ధంగా ఉన్నాయి. అందువల్ల ప్రభుత్వం బిల్డింగ్సు లేని నల్లగొండకు దీనిని ట్రాన్సఫరు చేసేబదులు యీ ఇంజనీరింగు కాలేజీని మహబూబునగరు పాలిటెక్నికులో పెట్టడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

Sri A. Madan Mohan :—That is a separate question. The Hon'ble Member can put a separate question because these matters cannot be mixed up.

శ్రీ ఎన్. రాములు (చలకుర్తి) :—ఈ పాలిటెక్నిక్ కాలేజీకోసం ప్రత్యేకించి బిల్డింగ్సుకూడా నిర్మాణం చేయడం జరిగింది. అందువల్ల వేరేచోటకు దీనిని మార్చవలసిన అవసరంలేదు. అటువంటప్పుడు నాగార్జునసాగరు ఇంజనీరింగు కాలేజీని మార్చడానికి ప్రభుత్వానికి అభ్యంతరం ఉండకూడదు కదా ?

శ్రీ బి. రత్నసభాపతి :—అసలు పాలిటెక్నిక్ కాలేజీ ఎప్పుడు పెట్టారు ? ఆ పెట్టినప్పటినుంచీ యిక్కడనుంచి నల్లగొండకుగానీ, నాగార్జునసాగరుకుగానీ మార్చాలని ఆలోచన ఉన్నదా ? అప్పటినుంచీ యింకా తీవ్రంగానే ఆలోచిస్తున్నారా ?

శ్రీ ఎ. మదన్ మోహన్ :—ఇది పాలిటెక్నిక్ కాదు, నాగార్జున ఇంజనీరింగు కాలేజీ. కాలేజీ బాగానే ఫంక్షను చేస్తోంది. There is no difficulty as far as the functioning of the college is concerned. It is only a question of location-whether it should be located at the Nagarjunasagar Dam Site as it was originally envisaged. The difficulty is that we had written to the Telangana Regional Committee. First of all, it was under their consideration, Subsequently they have rejected stating that they will not make any funds

available. Again the Government have taken that into consideration. It is a matter of huge finances involved. So, the Government is seriously considering about it.

Sri B. Ratnasabhapathi :—When was it first started ?

Sri A. Madan Mohan :--It was started in 1965.

శ్రీ ఎం. నాగిరెడ్డి :—నాగార్జునసాగరువద్గర ఆ పనులన్నీ పూర్తయిపోయినతరువాత అప్పుడు కట్టిన చాలా బిల్డింగ్సు పెద్దపెద్దవి వున్నాయికదా. అక్కడ ఎవరూ లేకపోయేటప్పటికి ఎవరికి తోచినవి వారు ఎత్తుకుపోతున్నారు. ఈ టెక్నికల్ కాలేజి, వర్కుషాపు యిలాంటివి అక్కడ పెట్టి అవి వృధాకాకుండా సద్వినియోగం చేసుకోడానికి ప్రభుత్వం ఏమైనా స్కీము తయారు చేసిందా ?

శ్రీ ఎ. మదన్ మోహన్ :—ఆలోచిస్తాము.

శ్రీ సి.వి.కె. రావు :—ఈ షిఫ్టింగుకు రీజినలుకమిటీ ఏమైనాఅభ్యంతరం పెట్టిందా ?

శ్రీ ఎ. మదన్ మోహన్ :—షిఫ్టింగుకు కాదు. ఫండ్సు విషయంలో.

శ్రీ వి. శ్రీకృష్ణ :—నాగార్జునసాగర్ ఐడియల్ సైట్. డామ్ నిర్మాణం పూర్తయినతరువాత వాటిని ఉపయోగించుకోకపోతే—ఇంకా ఆలస్యంచేస్తే డిలాపిడేటెడ్ కండిషనులోకి వస్తున్నాయి. దానికి ఇంతకాలం ఆలోచన చేయడానికి కారణమేమిటి ? వెంటనే షిఫ్టు చేసుకోవచ్చుకదా ?

Sri A. Madan Mohan :—Sir, Government have carefully considered. In fact, some Engineers are deputed to find out whether the existing buildings that are available would be sufficient. It was opened that they were not sufficient. A huge amount would be involved. The Director of Technical Education has sent the proposals to Government. Even to-day we are considering the buildings in Nagarjunasagar which will involved about Rs. 1 crore. Due to paucity of funds, the Government is not able to do. There are about four alternatively proposals put forward before the Government. One is the construction of buildings at Nagarjunasagar Dam site. Second is the construction of buildings at Ramachandrapuram. Third is the acquisition of land at a cheaper rate near about Hyderabad. Fourth is in the existing premises we should have a multi-storeyed building, so that it can be useful and some of the sections of the Fine Arts College which are now functioning in some old dilapidated buildings can be shifted. These are all the matters It is only a matter of finances. So, Government is seriously considering about it.

శ్రీ వి. సత్యనారాయణ :—నల్లగొండ బ్యాక్వర్డ్ ఏరియా. అక్కడ పెట్టాలని అనుకున్న తరువాత పాసీటీ ఆఫ్ ఫండ్స్వల్ల హైదరాబాదులోనే వుంచాలనే ఆలోచన ఉన్నట్లు మంత్రిగారి సమాధానంవల్ల అర్థమవుతున్నది. ఇప్పుడు అక్కడ పెట్టడానికి వీలుపడదా ?

శ్రీ ఎ. మదన్ మోహన్ :—నల్లగొండ కాదు. నాగార్జున సాగర్.

శ్రీ వి. సత్యనారాయణ :—ఆ బిల్డింగ్సు ఏమిపనికిరావా ?

శ్రీ ఎ. మదన్ మోహన్ :—ఇంజనీరింగు కాలేజీకి కావలసిన బిల్డింగు డిజైను వేరుగా ఉంటుంది. కొన్ని బిల్డింగ్సు ఉపయోగిస్తాయి కాని యింకా అదనంగా ఖర్చు పెట్టవలసివస్తోంది.

### INVESTIGATION ON GOLD DEPOSITS AT RAMAGIRI

70—

* 650 Q.—Sri M. Nagi Reddy :—Will the hon. Minister for Technical Education be pleased to state :

(a) whether investigations on Gold diposits at Ramagiri, Anantapur District have been conducted ;

(b) if so, whether the said investigations have been proved satisfactory ;

(c) whether the excavation works have been started ; and

(d) the estimated quantity of gold deposits available there ?

Sri A. Madan Mohan :—(a) & (b) Consequent on geological maping of the area and further exploratory drilling, the Geological Survey of India in their preliminary feasibility report in 1970 recommended detailed exploration.

(c) & (d) M/s. Bharat Gold Mines (P) Limited, a public sector company have recently agreed to undertake exploratory mining in Ramagiri Gold Field and exploratory mining is expected soon. The estimated quantity of gold will be known after these detailed exploratory mining is over.

శ్రీ వి. శ్రీకృష్ణ :—ఈ ప్రయివేటు ఫరం చాలా పెద్దయెత్తున ఖర్చు చేసి కూడా ఎక్స్‌ప్లోర్ చేయడానికి సిద్ధమైనట్లు గవర్నమెంటుకు తెలియజేసినట్లు తెలుస్తోంది. దానితో నెగోషియేషన్సు పూర్తయినాయా?

Sri A. Madan Mohan:—M/s. Bharat Gold Mines (P) Limited is a public sector undertaking and there is no such negotiation with any private individual or a firm or a company and Government does not intend negotiating with any private individual.

శ్రీ వి. శ్రీకృష్ణ :—పబ్లిక్ సెక్టారు అండర్ టేకింగు ఎప్పుడు ఎక్స్‌ప్లోరేషన్ పూర్తి చేస్తారు? వారికి కావలసిన ఫెసిలిటీస్ యిస్తున్నారా?

శ్రీ ఎ. మదన్ మోహన్ :— తీవ్రంగా జరుగుతోంది. జిల్లా పరిషత్తు ఇంజనీరు, ఎక్జిక్యూటివు ఇంజనీరు, రోడ్సు అండ్ బిల్డింగ్సు, ఎక్జిక్యూటివు ఇంజనీరు, ఎలక్ట్రిసిటీ— వీరందరికీ తొందరగా వారికి అవసరమైన రోడ్సు మున్నగు ఫెసిలిటీస్ యివ్వమని చెప్పాము. చాలా వేగంగా పని జరుగుతోంది.

Sri D. Venkatesham :—Whether the Government is aware of the abandoned gold mines in Chittoor District? If so, what are the proposals of the Government for the revival of the same?

Sri A. Madan Mohan :—It is a separate question, Sir.

Sri D. Venkatesham :—What are the places that have been nivestigated so far where gold deposits are available in our State?

Sri A. Madan Mohan:— I have been asked by the other about Hon'ble Member about Ramagiri. How can I tell off hand, Sir, the others?

## MATTER UNDER RULE 841

### re : · DONATIONS COLLECTED BY PRIVATE COLLEGES.

శ్రీ కోన ప్రభాకరరావు (బాపట్ల) :—అధ్యక్షా ! ఆంధ్రరాష్ట్రంలో ప్రతి జిల్లాలోను ప్రయివేటు ఎఫిలియేటెడ్ కాలేజీలున్నాయి. మా జిల్లాలో చాలా ఎక్కువగా ఉన్నాయి. ఈ కాలేజీల చరిత్ర చాలాసార్లు శాసన సభ ముందుకు వచ్చింది. కాలేజీలో ఎడ్మిషను కావాలంటే రూ. 500 ల నుంచి వేల వరకు డొనేషన్సు తీసుకుని ఎడ్మిట్ చేసుకుంటారు. కాలేజీకి కావలసిన ఖర్చు ప్రభుత్వమే సెంట్ పర్సెంట్ మీట్ అవుతూంటుంది. పిల్లల నుంచి డొనేషన్సు వసూలు చేసి కావలసిన సామగ్రి సమకూర్చుకుంటారు. కాలేజీలు నడవడానికి కావలసిన ఆర్థిక సంపద ప్రభుత్వం ద్వారానో ప్రజల ద్వారానో సంపాదిస్తారు. పెత్తనం మాత్రం ప్రవేటు కమిటీలు నిర్వహిస్తుంటాయి. ఇవి కమ్యూనల్ కాలేజీలుగా తయారయి నాయి. బ్రాహ్మణుల కాలేజీ ఐతే బ్రాహ్మణులకే ఉద్యోగాలు. కమ్మవారి కాలేజీ ఐతే కమ్మవారికే ఉద్యోగాలు. రెడ్ల కాలేజీ ఐతే రెడ్లకే ఉద్యోగాలు. ఈ విధంగా కమ్యూనల్ కలర్ రావడమే కాకుండా పొలిటికల్‌గా కూడా తయారయినాయి. కాంగ్రెసువారికి సంబంధించిన కమిటీ ఐతే కాంగ్రెసు పార్టీకే పని చేయాలి. స్వతంత్రపార్టీకి సంబంధించిన కమిటీ అయితే స్వతంత్రపార్టీకే పని చేయాలి. ఇవి ఎకడమిక్ ఇనిస్టిట్యూషన్స్‌గా ఉండడం మానివేసి పొలిటికల్ ఇనిస్టిట్యూషన్సుగా తయారయినాయి. లోగడ చాలాసార్లు ఈ విషయం తీసుకురావడం జరిగింది. ముఖ్యమంత్రిగారు విద్యామంత్రిగా ఉన్నప్పుడు కాంప్రెహెన్సివ్ బిల్లు తయారుచేసి సభ ముందుకు తీసుకురావాలని కుతూహలం చూపించారు. వెస్టెడ్ ఇంటరెస్ట్సు అడ్డం రావడం వల్ల చేయలేకపోయారు. ఈనాడు ముఖ్యమంత్రిగారు ఈ బిల్లును తీసుకువచ్చి మేనేజిమెంట్సును సక్రమమైన పద్ధతిలో ఉంచడమో లేక, పూర్తిగా ధన సహాయం మనమే చేస్తున్నాం కనుక అన్ని ప్రవేటు కాలేజీలను ప్రభుత్వమే తీసుకోవడమో ఎందుకు చేయకూడదని అభిప్రాయపడుతున్నాను. ఇటువంటి చర్యలను మనం ఖండించకపోతే కమ్యూనల్‌గాను పొలిటికల్‌గాను కూడా తయారయ్యే వెస్టెడ్ ఇంటరెస్టు మనం ఆపలేము. ప్రజల భవితవ్యాన్ని సక్రమంగా తీర్చిదిద్దడానికి వీలుండదని మనవిచేస్తున్నాను.

ముఖ్యమంత్రి (శ్రీ పి. వి. నరసింహారావు):— ప్రభాకరరావుగారు ఇప్పుడే చెప్పిన అంశంతో పాటు అనేక విషయాలు విద్యారంగంలో ఉన్నాయి. వాటిని గురించి ఉన్న తప్పులు సవరించడానికి, తప్పులు జరుగకుండా చూడడానికి, కొంత వరకు అదుపులో పెట్టి సరైన విధానంలో రిగ్యులేట్ చేయడానికి విద్యాసంబంధమైన చట్టం తప్ప వేరే శరణ్యంలేదు. ఎన్నోసార్లు ఈ నిర్వాహకులకు మనం చెప్పడం, అప్పుడప్పుడు విచారణలు జరిపించడం కొంత చర్య తీసుకోడం జరుగుతోంది. కాని ఈ చర్యల వల్ల మిత్రులు ఇప్పుడే చెప్పినటువంటి అవకతవకలను కాని అనేక అక్రమాలను కాని పొత్తిగా అదుపులో పెట్టినట్లు కనిపించడం లేదు.

అందువల్ల చట్టం చేయడమే అవసరమని అనుకుంటున్నాము. కాని ఇప్పుడున్న పరిస్థితులలో మనకున్న కార్యక్రమాల దృష్ట్యా ప్రస్తుత సెషనులో పెట్టే పరిస్థితి కనిపించడం లేదు. కొన్ని వివరాలకు తుది రూపం ఇవ్వవలసినవి ఉన్నాయి. చట్టం పెట్టాలనే ఉద్దేశం ప్రభుత్వమునకు ఉందని మనవిచేస్తున్నాను. ఎవరో అడ్డు పెట్టారని కాదు. ఎవరు అడ్డుపెట్టినా మనం అనుకున్నది చేయడం ఖాయమే. అందువల్ల ఎవరూ అడ్డుపెట్టరనే నేను అనుకుంటున్నాను. ఈ బిల్లును నవంబరు డిసెంబరు ప్రాంతాలలో జరిగే సెషనులో పెట్టుకోడానికి వీలుంటుందేమోనని నేను అభిప్రాయపడుతున్నాను. మనకున్న తక్షణ కార్యక్రమంలో భూమికి సంబంధించిన చట్టాలు, వాటిని అమలు చేయడం ఇవంతా ఉంది. మరొక విషయం కూడా వీలైతే చూడాలని అనుకుంటున్నాము. ప్రయివేటు కళాశాలలు, ప్రయివేటు విద్యా సంస్థల నిర్వహణ గురించి మేము తీసుకురాబోయే చట్టంలో ఒక చాప్టరు ఉంది. చాలా క్షుణ్ణంగా ఎట్లా అదుపులో పెట్టాలి, ఎట్లా సహాయం చేయాలనేది అందులో ఉంది. పూర్తి చట్టాన్ని తీసుకురావడానికి అవకాశం లేకపోయినా, దీనివరకైనా చట్టం రూపొందించడానికి అవకాశం ఉంటుందేమో తప్పకుండా చూస్తామని మనవి చేస్తున్నాను. ఈ సెషనులో మాత్రం, ఆగస్టు లోపల సాధ్యపడదు. వచ్చే సెషనులో వీలును బట్టి సమయం బట్టి తప్పకుండా చేస్తాము.

శ్రీ సి. వి. కె. రావు :—కాపిటేషన్ ఫీజ్ విషయంలో చాలాసార్లు విద్యా మంత్రిగా ఉంటూ ప్రస్తుత ముఖ్యమంత్రిగారు చెప్పారు. దానిని అరికడతామని తీసుకునే వారిపై చర్య తీసుకుంటామని చాలాసార్లు చెప్పారు. ఏమీ చర్య తీసుకోలేదు సరికదా ఇంకా విజృంభిస్తోంది, తల్లిదండ్రులు చాలా బాధకు గురిఅవుతున్నారు. ఇది ఒక వ్యాపారమైపోయింది. ఏమి చేస్తారు దీనిగురించి ?

శ్రీ పి.వి. నరసింహారావు :—చాలా రోజుల క్రితమే మనవిచేశాను. కాపిటేషన్ ఫీజ్ గురించి ఎక్కడెక్కడ తీసుకుంటారో మాకు కొంత బోగట్టా ఇచ్చినట్లయితే మేమే దానిని ఇంక్వైరీ చేయిస్తామని చెప్పాను. ఒకటి రెండు సందర్భాలలో భోగట్టా వస్తే ఇంక్వైరీ చేయించాము కూడా. చర్య తీసుకోవడం కూడా జరుగుతోంది. కాపిటేషన్ ఫీజ్ గురించి ఎంత గట్టిగా చెప్పాలో ఎంత అసందిగ్ధంగా చెప్పాలో అంతగాను చెప్పాను. వేరే చట్టంలేని సందర్భంలో మనకున్న మిగిలిన చట్టాలనే ఉపయోగించి పరోక్షమైన చర్యలు మాత్రమే తీసుకోడానికి వీలు అవుతుంది. గ్రాంటు ఆపుతామనో రికగ్నిషన్ తీసివేస్తామనో చెప్పాలి. గ్రాంటు ఆపితే మూసివేస్తారు. రికగ్నిషన్ తీసివేస్తే విద్యార్థులకు నష్టం. నిజానికి వీటివల్ల మేనేజిమెంటును వత్తిడి పెట్టినట్లు కాదు. వారిని కరెక్టు చేసినట్లు కాదు. చట్టం వస్తే అవన్నీ కొంతవరకైనా సంతృప్తికరంగా పరిష్కారమయ్యే అవకాశం ఉంటుంది. అందుకే ప్రయత్నం చేస్తున్నాం. ఈలోపల ఎక్కడైనా చర్య తీసుకోవలసి వస్తే తీసుకుంటాము, వెనుదీయము. ఇదివరకే ఒకటి రెండు కేసులలో చర్య తీసుకున్నట్లు నాకు జ్ఞాపకం.

Sri Ch. Parasurama Naidu :—Sir, collection of capitation fees is illegal. Under the present I. P. C. it is liable for action.

శ్రీ వి. సత్యనారాయణ :— రాజ్యాంగంలో ఉన్న మైనారిటీలకున్న విద్యా సౌకర్యాలను మినహాయించి మిగిలిన ప్రయివేటు సంస్థల విషయంలో రెగ్యులేట్ చేసే ప్రయత్నంకంటె ప్రభుత్వం తీసుకుంటే క్రోడీకరించిన విద్యా విధానం సాధ్యపడుతుంది కాబట్టి చేయబోయే చట్టంలో ఆ రకంగా పొందు పరుస్తారా ?

శ్రీ పి.వి. నరసింహారావు :— చట్టంవచ్చినప్పుడు ఆలోచించవచ్చును.

## ANNOUNCEMENT

### *re*: Decisions of the Business Advisory Committee.

Mr. Speaker :—I am to announce to the House the following decisions of the meeting of the Business Advisory Committee held on 26th June, 1972 The order of Demands and other Business will be taken up as shown below.

| | |
|---|---|
| 3-7-72 | 1—Land Revenue. |
| 4-7-72 | 4—Sales Tax Administration.<br>6—Stamps Administration.<br>7—Registration Department.<br>14—Commerce and Export Promotion Department, Weights and Measures etc.<br>35—Famine Relief.<br>37—Territorial and Political Pensions.<br>38—Privy Purses and Allowances of Indian Rulers.<br>43—Other Miscellaneous Compensations and Assignments<br>44 Compensation to Zamindars.<br>56—Loans and Advance by State Government |
| 5-7-72 | 8—State Legislature.<br>9—Heads of States, Ministers and Headquarters Staff.<br>10—District Administration and Miscellaneous.<br>36—Pensions. |
| 6-7-72 | 24—Industries.<br>47—Capital Outlay on Industrial and Economic Development. |
| 7-7-72 | 30—Interest on Capital Outlay on Multipurpose River |
| 8-7-72 | Schemes.<br>31—Irrigation.<br>48—Capital Outlay on Multipurpose River Schemes.<br>49—Capital Outlay on Irrigation. |
| 9-7-72 | Holiday-Sunday. |
| 10-7-72 | 28—Women's Welfare Department etc. |
| 11-7-72 | 29—Welfare of Scheduled Tribes, Castes and Others Backward Classes. |
| 12-7-72 | 26—Labour and Employment. |
| 13-7-72 | 25—Community Development Projects, National Exte-, |

| | |
|---|---|
| 14-7-72 | sion Service and Local Development Works. |
| 15-7-72 | 17—Education (including Technical Education). |
| 16-7-72 | Holiday-Sunday. |
| 17-7-72 | 11—Administration of Justice.<br>12—Jails.<br>13—Police.<br>15—Miscellaneous Departments. |
| 18-7-72 | 18 - Medical.<br>19 - Public Health and Family Planning. |
| 19-7-72 | 23—Co-operation. |
| 10-7-72 | 20—Agriculture. |
| 11-7-72 | 21—Fisheries.<br>22—Animal Husbandry.<br>40 Forest Department.<br>46—Capital Outlay on Schemes of Agricultural Improvement and Research.<br>53—Capital Outlay on Forest.<br>55—Capital Outlay on Schemes of Government Trading. |
| 11-7-72 | 5—Other Taxes and Duties Administration.<br>32 Electricity.<br>39—Stationery and Printing.<br>50—Capital Outlay on Electricity Schemes. |
| 13-7-72 | Holiday-Sunday. |
| 14-7-72 | 34—Ports and Pilotage<br>42—Municipal Administration. |
| 15-7-72 | 2—Excise Department.<br>52—Other Works |
| 16-7-72 | 16—Mines and Archaeology etc.<br>27 Other Miscellaneous Social and Developmental Organisations.<br>33 Public Works.<br>45 Capital Outlay on Improvement of Public Health.<br>51—Capital Outlay on Public Works. |
| 17-7-72 | 8—Taxes on Vehicles (Transport). |
| 18-7-72 | Appropriation Bill. |

I am also to announce to the House that the Business Advisory Committee has decided that the Assembly may sit two evenings to pass the Bills to replace the Ordinances."

This will be circulated to all the Members.

## BUSINESS OF THE HOUSE

శ్రీ సి.వి.కె. రావు :—ఇందాక తమ దృష్టికి తీసుకువచ్చాను. పేపర్సులో యస్. యస్. సీ. రిజల్ట్సు అనౌన్స్ చేయడంలో కొన్ని చోట్ల కొన్ని నంబర్సు ఉన్నాయి కొన్ని చోట్ల కొన్ని నంబర్సు లేవు ఎడ్యుకేషను మినిస్టరుగారు లేరు. ముఖ్యమంత్రిగారు చూసి సవరించడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

శ్రీ పి.వి. నరసింహారావు:—అసలుచాలాజాగ్రత్తగానే చేస్తారనుకుంటాను. ఈ సారి ఎందుకు జరిగిందో చెక్ చేయించుతాను. ఏ పత్రికలో వచ్చింది కూడా ఆథెంటిక్ కాదు. ఆఫీసునుంచి తెలుసుకుంటేనే ఆథెంటిక్. అయినప్పటికీ ఎందుకు ఈ డిస్క్రిపాన్సీ జరిగిందో కనుక్కుంటా.

## CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—మొదటి కాల్ అటెన్షను కాపీ సప్లయి చేయలేదు.

శ్రీ కె. వెంకటరత్నం :—దీనిని 30వ తేదీకి వాయిదా వేయాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :—పూర్తి ఇన్ఫర్మేషన్ రావలసి ఉంది. I postpone it to 30th.

శ్రీ సి.వి.కె. రావు :—నంబర్. 4 కూడా స్టేటుమెంటు సప్లయి చేయలేదు. ముందుగా యిస్తే చదవడానికి వీలుంటుంది,

మిస్టర్ స్పీకర్ :—ముందు నంబర్ 2 కానివ్వండి

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి : —స్టేటుమెంటు యిచ్చేసినారు. దాని మీద క్లారిఫికేషన్స్ అడుగుతాను.

*re* :—Non-availability of fertilisers at controlled prices, shortages in fertilisers bags etc.,

శ్రీ కె. వెంకటరత్నం :—దీనికి సంబంధించిన స్టేటుమెంటు టేబిలు మీద పెట్టాను. ఇది నాలుగైదు పేజీలుంది. చదవమంటే చదువుతాను.

మిస్టర్ స్పీకర్ :—అందరికీ యిచ్చినారు కనుక చదవ నవసరం లేదు.

Statement of Minister for Agriculture on Call Attention Notices given by Sri N. Sreenivasul Reddy, M.L.A and Sri D. Venkatesan, M.L.A, on the Non-Availablity of Fertilisers at Controlled Prices, Shortages in Fertiliser Bags etc.

In the Call Attention notices the Honourable Members have raised the following points:

i) Chemical Fertilisers are not available for the prices fixed by the Government. Sindri Ammonium Sulphate is being sold at

the rate of Rs. 110/- per bag. Sulphate bags are not available anywhere except in blackmarket and one has to pay Rs.25/- more than the prices fixed.

ii) Due to accute scarcity of fertilisers in Chittoor District the ryots are experiencing difficulties and purchase them in black market from other States.

iii) Only 40 Kgs. are found in a bag which has to contain 50 Kgs.

2. The position in regard to each of the items is as follows:

*i) Non-availability of fertilisers at controlled prices.*

(a) For Kharif 1972 a target of 1,20,000 M. Ts of Nitrogenous fertilisers has been fixed for this State. Against this target, the indigenous manufacturers have promised to supply 80,000 M. Ts. of N and the balance of 40,000 M. Ts. of N is expected to be supplied by the Government of India from the pool. The various types of fertilisers that we need against this quota of 40,000 tonnes are as follows:

| | | |
|---|---|---|
| Ammonium Sulphate | .. .. | 90,000 tonnes |
| Urea | .. .. | 35,000 ,, |
| C. A. N | .. .. | 25,000 ,, |

The Government of India have allotted in March 1972,6700 tonnes of Ammonium Sulphate 10,000 M. Ts. of Urea and 15,000 M. Ts. of C. A. N for the quarter April-June, 1972. In the Zonal Conference held on 5-5-1972, the officers of Government of India have informed that sufficient stocks of Ammonium Sulphate and C. A. N. are not available for supply from Pool but howerver, adequate quantities of Urea will be supplied during September-October, 72.

(b) Against the allotments made for the quarter April-June, 1972 Government of India have actually supplied 652 M. Ts. of Amm. Sulphate, 5,300 M. Ts. of Urea and 5615 M. Ts. of C. A. N. by 1-6-1972 and have still to supply about 6100 M. Ts. of Ammonium Sulphate. 4700 M. Ts. of Urea and 94 0 M. Ts. of C. A. N. A further quantity of 20.000 M. Ts. of Amm. Sulphate was also due to be supplied by Government of India against the allotmen s made till March, 1972. Hence a D. O. letter was addressed by the Chief Minister to the Union Minister for Agriculture on 26-5-1972 urging for immediate supply of quantities still due against the allotment already made and also to allot a further quantity of 83,700 M. Ts. of Amm. Sulphate, 25,0 0 M. Ts. of Urea and 10,000 M. Ts. of C.A.N. for Kharif 1972. Further in the first week of June, 1972 I have met the Union Minister for Agriculture, appraised him of the difficult position and requested to expedite despatches on top priority basis. Govt. of India have since allotted a further quantity of 8,700 M.Ts. of Urea and the balance are expected to be allotted during the next quarter July to September, 1972.

(c) As on 1-4-1972 the Dist. Co-op Marketing Societies were having stocks of 10040 M. Ts. of Amm. Sulphate, 6784 M. Ts. of Urea and 1281 M. Ts. C. A. N. As on 1-6-1972 there is a stock of 18,522 M. Ts. of Amm. Sulphate. 10,519 M. Ts of Urea and 11,475 M. Ts. of C. A. N. with the Agriculture Department. These stocks are available for distribution to cultivators. Statement indicating districtwise stock position of fertilisers is placed on the Table of the House.

(d) Thus, about 70% of the State's demand is being met by the indigenous manufacturers and the State Government are distributing Pool fertilisers only to the extent of the balance of 30%. There is no difficulty to meet the present immediate requirements at the prices fixed for all the crops for June to July months with the stocks available in the departmental depots and co-operatives and the balance stocks due from Govt. of India against the allotments already made till June, 1972. The second qearter allotment for July to September, 1972 are expected in the first week of July, 1972 With these allotments requested for from the Govt. of India and the supplies promised by the indigenous manufacturers, there may not be much difficlty to meet the requirements of fertilisers during Kharif 1972 though it may not be possible to supply Amm. Sulphate to the extent required.

(e) Regarding the Sindri Amm. Sulphate it is mentioned that this is being distributed by the Fertiliser Corporation of India through their dealers and it is not handled by the Pool. The State Government have no information about the alleged black marketing of Sindri Amm. Sulphate at Rs. 25/-extra per bag. As already indicated, there is a stock of 28,526 M. Ts. of Amm. Sulphate with the Cooperatives and the Department and the cultivators can purchase Amm. Sulphate at controlled price from these depots.

*ii) Scarcity in Chittoor District.*

There is a stock of 435 M. Ts. of Amm. Sulphate, 96 M. Ts. of C. A. N. and 216 M. Ts. of Amm. Phosphate in the Departmental Depots of Agriculture Department as on 1-6-1972. A further quantity of 198 M.Ts. of Amm Sulphate, 700 M.Ts. of C.A.N. and 700 M.Ts. of Urea, allotted to the district for the quarter April to June, 1972 is expected to be moved to Chittoor District by the Food Corporation of India before the end of this month or early in July, 1972. It is expected that when these stocks are received the fertiliser position in Chittoor district will be improved.

*iii) Deficits in fertiliser bags.*

Deficits occured in consignments of Amm. Sulphate despatched from Vizag Port during December, 1971 to March, 72. This has already been brought to the notice of the Food Corporation of India and the Government of India. The Director of Agriculture held discussions with the Zonal Manager, Food Corporation of India and it has peen agreed that the Food Corporation of India would

despatch non-standardised bags on cent percent weighment in order to eliminate complaints regarding shortages in future. This procedure is being adopted on trial basis.

Government have already issued orders in April 1972 to sell fertilisers on actual weighment and to collect cost on the basis. In view of this there should be no scope for charging the ryots for the deficits also.

(Statement)

## PAPER PLACED ON THE TABLE OF THE HOUSE

with reference to the call attention notices given by Sarvasri N. Sreenivasulu Reddy & D. Venkatesan, M. L. As. regarding scarcity of fertilisers

FERTILISER STOCKS AVAILABLE WITH AGRICULTURE DEPARTMENT AS ON 1-6-1972 AND CO-OPERATIVES AS ON 1-4-1972

| S. No. | District | Ammonium Sulphate | | Urea | | Calcium Amm. Nitrate | | Remarks |
|---|---|---|---|---|---|---|---|---|
| | | Department | Co-operative | Department | Co-operative | Department | Co-operative | |
| | | Mts. | Kgs. | Mts. | Kgs. | Mts. | Kgs. | |
| 1. | Srikakulam | 1134–754 | 516–000 | 577–437 | 3–000 | 250–407 | 56–000 | |
| 2. | Visakhapatnam | 508–000 | 295–000 | 579–000 | 88–000 | — | 28–000 | In Dept as on 1–5–72 |
| 3. | East Godavari | 2652–646 | — | 482–276 | 21–030 | 853–293 | — | |
| 4. | West Godavari | 2546–125 | 2681–000 | 1618–041 | 11–000 | 1902–290 | 567–000 | |
| 5. | Nellore | 447–000 | 734–000 | — | — | 1324–944 | — | |
| 6. | Guntur | 3335–418 | 1425–000 | 412–580 | 9–000 | 2181–423 | 19–000 | |
| 7. | Ongole | 295–801 | — | 13–039 | — | 300–382 | — | |
| 8. | Krishna | 2098–500 | 1286–000 | 921–707 | — | 1504–000 | — | |
| 9. | Cuddapah | 0–154 | 187–000 | 183–597 | 259–000 | — | 9–000 | |
| 10. | Kurnool | 538–199 | — | 524–548 | — | 783–210 | — | |

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 11. | Anantapur | — | 52-000 | 2766-872 | 41-000 | 296-298 | — | |
| 12. | Chittoor | 435-000 | — | — | 6-000 | 96-000 | 3-000 | |
| 13. | Hyderabad | 1874-243 | 790-000 | 171-156 | 524-000 | 281-085 | 114-00 | |
| 14. | Medak | — | 52-000 | 131-000 | 56-000 | — | 37-000 | In Dept. as on 1-5-72 |
| 15. | Warangal | — | 18-000 | 6-900 | 86-000 | 493-289 | — | |
| 16. | Nalgonda | 480-000 | 45-000 | 3-000 | 39-000 | — | 68-00 | In Dept. as on 1-5-72 |
| 17. | Khammam | 482-578 | 70-000 | 278-401 | 90-000 | 141-210 | — | |
| 18. | Mahabubnagar | 100-260 | 888-000 | 260-192 | 3166-000 | — | 153-000 | |
| 19. | Karimnagar | 839-700 | 72-000 | 1373-800 | 14-000 | 184-500 | — | |
| 20. | Nizamabad | 744-348 | 448-000 | — | 1875-000 | 983-255 | 169-000 | |
| 21. | Adilabad | 14-000 | 487-000 | 216-000 | 546-000 | — | 13-000 | In Dept. as on 1-5-72 |
| | Total | 18,522-226 | 10,041-000 | 10,519-146 | 6,784-000 | 11,475-586 | 1,231-000 | |

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—ఏ పరిస్థితులలో కూడా రసాయనిక ఎరువులు అగ్రికల్చరల్ డిపోల్లో తప్ప యింకెక్కడా వెయి చేసి అమ్మడం లేదు. తూచి అమ్మడంలేదు. ఏప్రిలులో ఉత్తరువు జారీ చేసినామని చెప్పి ఉన్నారు. కాని తూచి యిచ్చే సంఘటన ఎక్కడా లేదు అగ్రికల్చరల్ డిపోలలో తప్ప. అగ్రికల్చరల్ డిపోలలో స్టాకు ఉండడం లేదు. యధార్థ పరిస్థితి కనుక చెబుతున్నాను. ఒక బస్తా ఎరువు కావాలంటే దొరకడం లేదు. దొరికిన చోట్ల సరుకు తగ్గించి యిచ్చినా కొనవలసిన పరిస్థితి ఉంది. ఒక్కొక్కప్పుడు అది కూడా దొరకడం లేదు. సల్ఫేటు 110 రూపాయలకు, సి. ఎ. ఎం. అమ్మోనియా సల్ఫేటు బస్తాకు 20-25 రూపాయలు హెచ్చు పెడితేగాని బజారులో దొరకదు. మార్కెటింగు సొసైటీలకు యిచ్చారు. హెడ్‌క్వార్టర్సులో అయిపోతున్నాయి. మల్టిపర్పస్ కోఆపరేటివ్ సొసైటీలకు యిచ్చినవి డిస్ట్రిక్టు హెడ్‌క్వార్టర్సులో అమ్మేయడం జరుగుతున్నది. ఈ పరిస్థితులలో డిస్ట్రిక్టు హెడుక్వార్టర్సులో బ్లాకు మార్కెట్టులో కొంటే తప్ప వేరే చోట్ల దొరకడం లేదు, సరియైన ధరకు కాని సరియైనతూకంతో గాని దొరకడంలేదు. వీటి మీద సక్రమమైన చర్య తీసుకుంటే గాని రైతులకు అందుబాటులో లేకుండా పోతుంది. దీని మీద ఒక ప్రకటన చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. వెంకటరత్నం :—అధ్యక్షా...

శ్రీ కోన ప్రభాకరరావు :—అధ్యక్షా...

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—మంత్రిగారు వ్రాసుకోవడంలేదు. అందుచేత ఒక మెంబరు మాట్లాడిన తరువాత వెంటనే జవాబు చెప్పించితే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ :—వారికి జ్ఞాపక శక్తి చాలా ఉంది.

శ్రీ డి. వెంకటేశం :—మంత్రిగారు టేబిలు మీద పెట్టిన దానిలో సప్లయిస్ జరుగుతున్నవని చెప్పినారు. మా ప్రశ్నలో ఏముందంటే 'regarding the non-availailability of sindri sulphate and other fertilizers at the rate fixed by the Government to the ryots'. అది ప్రభుత్వ దృష్టికి వచ్చింది అన్నారు. కాని రైతుకు ప్రభుత్వం ఫిక్సు చేసిన ధరకు ఎరువులు అందడం లేదు. తూకాలు చేసి యివ్వడం లేదు. దీనిగురించి అవ్‌రోర్ అయింది. దానిని చెక్ చేస్తామనే హామీలు యిచ్చినారు. బ్లాకుమార్కెటులో కొనుక్కుంటే తప్ప సకాలంలో దొరకడంలేదు. కోఆపరేటివ్ సొసైటీలకు యిచ్చినవి యితర రాష్ట్రాలకు పోతున్నవి. లేదా డిస్ట్రిక్టు హెడ్‌క్వార్టర్సులో అమ్మకం అయిపోతున్నవి. అందుచేత డిపార్టుమెంటు గోడౌన్సులోనే పెట్టి అమ్మించాలని కోరుతున్నాము. చిత్తూరుజిల్లాలో 435 టన్నులు మాత్రం 1—6—72 లో సప్లయి చేయబడినదని యిచ్చినారు. అది అమోనియం సల్ఫేటు గురించి. మిగిలినవి యివ్వలేదు. ప్రభుత్వం డిపార్టుమెంటల్ గోడౌన్సుద్వారా సప్లయి చేయడం ద్వారానే సరిగా దొరుకుతవి. కోఆపరేటివ్ సొసైటీలకు యిచ్చినవి డిస్ట్రిక్టు హెడ్‌క్వార్టర్సులో

అమ్మకం అవుతున్నాయి. పెద్ద పెద్ద భూస్వాములకు పంపకాలు జరుగుతున్నాయి. ఇటీవల చిత్తూరుజిల్లాలో కలెక్టరు పి. ఎ. రెయిడ్ చేసినారు. స్టాకు రాగానే అమ్మకాలు జరిగి లక్ష రూపాయలు మిస్‌అప్రొప్రియేటు చేసిన సంగతి ప్రభుత్వ దృష్టికి వచ్చింది. అందుచేత ప్రభుత్వం రైతాంగానికి ఏ రకంగా అందచేయ దలచుకుందో దాని గురించి అస్యూరెన్సు యివ్వాలి.

శ్రీ కోన ప్రభాకరరావు :—వెంకటేశంగారు చెప్పినట్లు, స్టాక్సు ఉన్నాయని వారిచ్చిన స్టేట్మెంటులో కనిపిస్తుంది. స్టాకు సప్లయి చేయడానికి ఏమీ కష్టం లేదు. కాని రైతులకు అందడం లేదు. తేడా ఎక్కడ ఉందో కనిపించడంలేదు. సకాలంలో ప్రజలకు దొరకడం లేదు. ఆ లోపం ఎక్కడ ఉందో ఎందువల్ల ఈ విధముగా జరుగుతున్నదో యింతవరకు క్లారిఫై కాలేదు. రెండవది డిస్ట్రిబ్యూషన్ నానా రకాలుగా వస్తూ వచ్చింది. దీని చరిత్ర, మొదటిలో కోఆపరేటివ్ అన్నారు. కొన్నాళ్లు పంచాయత్ సమితుల ద్వారా అన్నారు. కొన్నాళ్లు ఎక్స్‌టెన్షను ఆఫీసర్సు అన్నారు. కొన్నాళ్లు డిస్ట్రిక్టు మార్కెటింగు సొసైటీలవారు గోడౌన్సు పెట్టి షాప్సు పెట్టి అమ్ముతామన్నారు. తరువాత ప్రయివేటు డీలర్సు అన్నారు. అసలు యిప్పుడు ఏమి చేయబోతున్నారు? వ్యవసాయ తరుణం వచ్చింది. మెన్యూర్సు ఏ వెహికిల్ ద్వారా రైతులకు అందచేయబోతున్నారో సుస్పష్టమైన నిర్ణయానికి ప్రభుత్వం వచ్చిందా అనేది ప్రశ్న. అమ్మోనియా సల్ఫేటు సింద్రీ సల్ఫేటు చాలా గిరాకీ ఉంది. వారు యిచ్చిన నోటులో అది కేవలం ఫెర్టిలయిజరు కార్పొరేషను డీలర్సు ద్వారా అమ్ముతామన్నారు. ఎందుకు ప్రభుత్వం కంట్రోలు చేయడానికి సావకాశం లేదు? మార్కెటింగ్ సొసైటీల ద్వారా పంచడానికి ఎందుకు సావకాశంలేదో తెలియపరచవలసినదని కోరుతున్నాను.

శ్రీ వి. సత్యనారాయణ :—అధ్యక్షా, ఫెర్టిలైజర్స్‌కి సంబంధించి పెద్ద గొడవగా తయారైతే ఆర్డరు యివ్వాలని తమరు న్యాయము చెప్పగా ఈ జి.ఓ.ని యిష్యూ చేశారు. తూకము ప్రకారము యివ్వాలని చెబుతున్నాము.

మిస్టర్ స్పీకర్ :—ఆ విధంగా యిస్తున్నారని వుందికదా.

శ్రీ వి. సత్యనారాయణ :—ఆ విధంగా యివ్వడములేదు. స్టాండర్డైజ్ చేయాలని భాగము పెట్టారు. వెయ్ చేసి యివ్వాలనే భాగము చూపిస్తున్నారు. డిపార్టుమెంటు స్టాండర్డైజ్ చేస్తున్నారు. దానిలో ఉప్పు కలుపుతున్నారు. స్టాండర్డైజేషను లేకుండా ఒరిజినల్‌గా బస్తాలో ఎంత వున్నదో అంతకు రేటు రైతులనుంచి తీసుకోవాలని కోరుతున్నాము.

Mr. Speaker :—Government have already issued instructions in April, 1972 to sell fertiliser on actual weighment and collect cost on that basis.

శ్రీ వి. సత్యనారాయణ :—అదే జి. ఓ. లో పై భాగము స్టాండర్డైజ్ చేయాలని వుంది. క్రింది భాగములో తూకము చేయాలని వుంది. దాని

అడ్వాన్ టేజ్ తీసుకొని స్టాండరడైజ్ చేస్తున్నారు. ఇక్కడ మంత్రిగారు ఇచ్చిన వాగ్దానము ఎంత సక్రమముగా అమలు జరిపినది అర్థమవుతున్నది. ఎక్కడా తూకము వేసి యివ్వడములేదు.

శ్రీ కె. వెంకటరత్నం :—అధ్యక్షా, మనకు ఇక్కడ నూటికి 70 వంతులు ఎరువులు మన దేశములో వున్న దేశీయ మిల్స్‌లో ఉత్పత్తి అయినదే సప్లయి చేయబడుతోంది. మిగిలిన 30 శాతము విదేశాలనుంచి వస్తున్న ఎరువులను సెంట్రల్ గవర్నమెంటు సప్లయి చేస్తున్నది. ఆ చేయడములో గత సంవత్సరం కొన్ని యిబ్బందులు వచ్చినవి. గత సంవత్సరము అమ్మోనియా దొరకలేదు. చాలసార్లు ప్రయత్నము చేశాము. వాయిదాలు వేశారు డెప్యుటేషనుకూడ వెళ్లడము జరిగింది. వారికి అమ్మోనియా రావడము లేదు కనుక యివ్వలేమని వారు స్పష్టముగా చెప్పారు. అయినప్పటికి రబీ సీజనులో ముఖ్యమంత్రిగారు స్వయముగా చెప్పారు. ఉత్తరము వ్రాశారు. నేనుకూడ వెళ్ళాను. ఉత్తరము వ్రాశానుకూడ. ఏమి వ్రాసినప్పటికి వారికి వచ్చిన ఎరువులే యిస్తామని అన్నారు. దాని ప్రకారము వచ్చినవే యిస్తున్నారు. ఎప్పుడెపుడు ఏమి వస్తున్నది టేబుల్ పైన పెట్టిన స్టేటుమెంటులో వ్రాశాము. మొన్న మే 28 వ తేదీన ముఖ్యమంత్రిగారు మరల "మాకు 87 వేల టన్నులు కావాలి. లోగడ సం. లలో యివ్వలేదు. అధికముగా పంటలు పండించాలంటే ఎరువులు యివ్వాలి" అని ఫకృద్దీన్ అహమ్మద్ గారికి స్పష్టముగా వ్రాసిన లెటరు వెళ్ళినది. నేనుకూడ స్వయముగా వెళ్ళి ఎరువులు లేకపోతే చాల యిబ్బందిగా వుందని చెప్పాను. దానిమీద కొద్దిగా అలాట్‌మెంటు యిచ్చారు. కొన్ని వచ్చినవి. ఈ స్టేటుమెంటు ప్రకారము లెక్క తీసుకొంటే 28,500 టన్నులు అమ్మోనియా వుంది. ఎక్కడా కూడ లేదు అనే మాట యదార్థముకాదు. ఉన్నవి. డిపార్టుమెంటు దగ్గర కొంత వుంది. కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీలదగ్గర కొంత ఉంది. యూరియా వుంది. నైట్రేట్ ఉంది. ఎక్కడకు కావలసివస్తే అక్కడ పంపడము జరుగుతోంది. చిత్తూరులో 700 టన్నులు ఉంది. ఎక్కడా దొరకడము లేదని చెప్పడము న్యాయముకాదు. ఎవరైనా ఇవ్వకుండా బ్లాక్‌లో అమ్ముకొంటూ వుంటే పట్టుకోండి. ఎవరికి కంప్లెయింటు యిచ్చినా తప్పనిసరిగా యాక్షను తీసుకొంటారు. డి. ఒ. గారు యాక్షను తీసుకొంటారు. డైరెక్టరు యాక్షను తీసుకొంటారు. ప్రైవేటు వర్తకులు ఎవరైనా హెచ్చు ధరకు అమ్ముతూ ఉంటే గట్టిగా అడగవచ్చును. వారు కంట్రోలు ధరకు యివ్వకపోతే చర్య తీసుకొనడానికి తహశీల్దారు దగ్గర నుంచి అగ్రికల్చర్ డిపార్టుమెంటువరకు పవర్సు యిచ్చారు. కంట్రోల్ రేటుకు యివ్వకపోతే వెంటనే యాక్షను తీసుకొంటారు. ఇవాళ సరుకు కోఆపరేటివ్ డిపార్టుమెంటు దగ్గర వున్నట్లుగా టేబుల్‌పైన పెట్టిన స్టేటుమెంటులో ప్రత్యేకముగా చూపించాము. అగ్రికల్చర్ డిపార్టుమెంటులో 18,522 టన్నులు అమ్మోనియా ఉంది. అట్లాగే 10 వేల 41 టన్నులు కోఆపరేటివ్ డిపార్టుమెంటులో ఉంది. యూరియా 10,519 టన్నులు

డిపార్టుమెంటు దగ్గర వుంటే 6,784 టన్నులు కోఆపరేటివ్స్ దగ్గర ఉన్నది. కాల్షియం, అమ్మోనియం నైట్రేట్ 11,417 టన్నులు డిపార్టుమెంటులో ఉంటే 1,231 టన్నులు కోఆపరేటివ్స్‌వద్ద వుంది.

శ్రీ కోన ప్రభాకరరావు :—అది కాదనడములేదు. ఈ రోజు వరకు ఎంత రిలీజ్ అయినది? అంగట్లో అన్నీ ఉన్నవి. అల్లుని నోట్లో శని ఉంది అన్నట్లుగా ఉంది.

శ్రీ కె. వెంకటరత్నం :—అట్లా ఏమీ లేదు. డిపార్టుమెంటుదగ్గర ఉన్నవి. ఎప్పుడు, ఎక్కడ కావాలన్నా ఆ జిల్లాకు తప్పనిసరిగా ఇస్తారు. ప్రైవేటు వర్తకులు హెచ్చు ధరకు అమ్ముతూ వుంటే మీరు కంప్లెయింటు యివ్వండి. యాక్షను తీసుకొంటారు. డి. ఓ.గాని, డెప్యూటీ డైరెక్టరుగాని, తహశీలుదారుగాని, డెప్యూటీ కలెక్టరుగాని. ఎవరికి చెప్పినా వారు తప్పని సరిగా కంట్రోల్ ధరకు అమ్మిస్తారు. కంట్రోలు ధరకు అమ్మించే విషయము మన చేతుల్లో వుంది. మాట్లాడకుండా ఎవరికి వారు కొనుక్కొని వెడుతూవుంటే ఎట్లా? కంప్లెయింటు ఎవరు యిచ్చారు? కర్తీ విషయము చెప్పారు. గత సంవత్సరం చాల కేసులను పట్టుకొన్నాము. కేసులు పెట్టాము. మేజిస్ట్రేట్ యాక్షను తీసుకొన్నారు. కర్తీ వున్నా, కంట్రోలు ధరకు యివ్వకపోయినా కొనుక్కొనేవారు అడగాలి. కోఆపరేటివ్స్ దగ్గర గాని, ప్రైవేటు వర్తకులవద్ద గాని ఇప్పుడు 28,500 టన్నుల అమ్మోనియా వుంది. యూరియా వుంది. ఇంకా ఎరువులు వస్తాయని ఎక్స్‌పెక్ట్ చేస్తున్నాము, కంట్రోలు ధరకు యివ్వాలని, తూకము వేసి యివ్వాలని, అట్లా చేయకపోతే చర్య తీసుకొంటారని చెబుతున్నాను. స్టాండరడైజేషను గురించి వంకా సత్యనారాయణగారు చెప్పారు. స్టాండరడైజ్ బస్తాలు యివ్వాలనేది లోగడ వున్న ఆర్డరు. కాని తూకము వేసి ఆ దామాషా ప్రకారమే ధర కట్టి యివ్వాలని ఆర్డరు పంపించాము. అది జరుగుతోంది.

శ్రీ వి. సత్యనారాయణ :—ఆ జి.ఓ.లోనే పై భాగములో స్టాండరడైజ్ చేయాలి అని. క్రింది భాగములో తూకము వేసి యివ్వాలని వుంది. ఏ సొసైటీ గాని, వర్తకులుగాని తూకము వేసినపుడు ఇంత తరుగు వచ్చినది. అది గవర్నమెంటు నుంచి రావాలి అని క్లెయిమ్ చేసిన రిపోర్టులు వున్నవా?

శ్రీ కె. వెంకటరత్నం :—ఇప్పుడైనా అడగవచ్చును. తూకము వేసి యివ్వకపోతే కంప్లెయింటు యిస్తున్నామని స్పష్టముగా చెప్పండి. డిపార్టుమెంటు యాక్షను తీసుకొంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ వి. శ్రీకృష్ణ :—హౌస్‌లో గత సెషన్‌లో ప్రామిస్ చేశారు. తూకం ప్రకారం ఇచ్చి ఎంత తూకం వుంటే అంత ఇవ్వాలనే జి. వో. పంపిస్తామన్నారు. జి. వో. పంపించారు. అందులోనే దొడ్డిత్రోవ రావడానికి ఆ వాక్యం ఎందుకు వుంచారు.

శ్రీ కాకాని వెంకటరత్నం :—మేము రీసెంట్‌గా ఇచ్చిన జి. వో. లో తూకం వేసి ఇవ్వాలని చెప్పాము.

శ్రీ వి. శ్రీకృష్ణ :—ఆ జి. వో.లో రెండూ వ్రాశారు. స్టాండర్డైజ్ చేసి బ్యాగ్స్ ఇవ్వవచ్చునన్నారు. తూకంవేసి ఇవ్వవచ్చునన్నారు. తూకం ప్రకారం ఇస్తామని వాగ్దానం చేసి మరల ఆ మొదటి వాక్యం ఎందుకు పెట్టారు?

శ్రీ కాకాని వెంకటరత్నం :—మేము క్లియర్‌గా చెప్పాము తూకంవేసి ఇవ్వాలని చెప్పాము. జి. వో.లో ఏమి వ్రాశారో సరిగా చూడలేదు.

మిస్టర్ స్పీకర్ :—మీ భావం క్లియర్‌గా వున్నా మీ డిపార్టుమెంటు వారు ఏమి చేశారో మీరు సరిగా చూడలేదు.

శ్రీ కోవ ప్రభాకరరావు :—ఈ సంవత్సరం ఎరువులు ఎలా సరఫరా చేయబోతున్నారు? కొన్నాళ్ళు కో ఆపరేటివ్ సొసైటీలద్వారా ఇచ్చారు. డైరెక్టుగా రైతులకు మార్కెటింగ్ సొసైటీ ప్రెసిడెంట్ ద్వారా ఇప్పించారు. ఎగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసరు సర్టిఫై చేస్తే తెచ్చుకోవచ్చునన్నారు. ఈ సంవత్సరం ఏ పద్ధతిని సరఫరా చేయదలచుకున్నారు?

శ్రీ కాకాని వెంకటరత్నం :—ఫలానాచోటనే తీసుకోవాలని లేదు. ఎక్కడ ఎరువులు వుంటే అక్కడ తీసుకోవచ్చు. డిపార్టుమెంటు దగ్గర తీసుకోవచ్చు. మార్కెటింగ్ ద్వారా తీసుకోవచ్చు. ప్రైవేటు వ్యాపారస్థుల వద్ద వుంటే తీసుకోవచ్చు కాని వారిపై మనకు కంట్రోలు లేదు. కాని బ్లాక్ మార్కెటుకు అమ్ముతుంటే, కల్తీచేసి అమ్ముతుంటే కేసు పెట్టటానికి అధికారం ఉంది. స్వదేశంలోవున్న షుగర్ ఫ్యాక్టరీస్‌వారు సప్లయి చేస్తూ వుంటారు వారికి.

శ్రీ వై. వెంకట్రావు (వేమూరు) :—మంత్రిగారు ఇక్కడ చెప్పేదానికి అక్కడ జరిగేదానికి సంబంధం లేదు. నేను స్వయంగా తెనాలిలో ఎరువులు కొనటానికి వెడితే ఎక్కడా లేవు. ఎరువులు దొరుకుతుంటే దొరకటం లేదని చెప్పే ఖర్మ మాకెందుకొచ్చిందండీ? కాంప్లెక్సు ఫెర్టిలైజర్స్, సూపర్ ఫాస్ఫేట్, ఎమ్మోనియం సల్ఫేట్ ఎక్కడా దొరకలేదు. ఎరువులు సకాలంలో సరఫరా చేయకపోతే ఈ సంవత్సరం వ్యవసాయం చేసే పరిస్థితిలో రైతులు వుండరు. కల్తీ లేకుండా, బ్లాక్ మార్కెట్ జరగకుండా సకాలంలో అందించవలసిన బాధ్యత మంత్రిగారిమీద వుంది.

శ్రీ వల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి :—రాజ్యాంగం మాకు చాలా ఉద్యోగాలు ఇచ్చింది. బ్లాక్ మార్కెటు చేసేవారిని పట్టుకోవడం ఒక్కటే కాదు. మంత్రిగారికి అటువంటి బాధ్యత వుంది. అటువంటివన్నీ చెక్ చేయడానికి వాళ్ళ

డిపార్టుమెంటు వుంది. డిపార్టుమెంటు వారు ఏమి చేస్తున్నారు ? మంత్రిగారికి చేతకాకపోతే ఆ పదవిని మూడు నెలలు నాకు ఇవ్వమనండి. నేను చేసి చూపిస్తాను.

శ్రీ యం. నాగిరెడ్డి :—కల్తీ ఎరువులు అమ్ముతున్నారో లేదో చెక్ చేయాలంటే అది ఎగ్రికల్చర్ డిపార్టుమెంటుకు సంబంధంలేదు. రెవెన్యూ డిపార్టుమెంటుకు సంబంధంలేదు. కరణం, మునసబులకు అధికారంలేదు. అటువంటి కల్తీ ఎరువులు అమ్ముతుంటే పట్టుకునే అధికారం ఎవరికి ఉన్నదో మంత్రిగారు చెప్పాలి. పలనాడు తాలూకాలో పిడుగు రాళ్ళలో సుద్ద అయిపోయి లారీలకు లారీలు పోతున్నాయి. అక్కడ విపరీతంగా కల్తీ జరుగుతున్నది. ఏ అధికారులు పట్టుకోవచ్చునో మంత్రిగారు తెల్పాలి.

శ్రీ కాకాని వెంకటరత్నం :—వెంకట్రావుగారు చెప్పిన దానికి సమాధానం గుంటూరులో ఎగ్రికల్చర్ డిపార్టుమెంటు దగ్గర ౩,౩౩౫ టన్నులు వుంది. కో-ఆపరేటివ్ వారి వద్ద 1,425 టన్నులు వుంది. యూరియా 412 టన్నులు ఎగ్రికల్చర్ డిపార్టుమెంటు వారివద్ద ఉంది.

మిస్టర్ స్పీకర్ :—వారికి తెనాలిలో ఒక బస్తాకూడా దొరకలేదని చెప్పారు.

శ్రీ కాకాని వెంకటరత్నం :—జనరల్‌గా చెబితే కాదండి.

శ్రీ వై. వెంకట్రావ్ :—జనరల్‌గా చెప్పడం కాదండి. నా స్వానుభవం మీద చెబుతున్నాను.

శ్రీ కాకాని వెంకటరత్నం :—మీరు ఎక్కడకు వెడితే అక్కడ దొరుకుతాయి.

శ్రీ సి. వి. కె. రావు :—గౌరవ సభ్యులు స్వయంగా వెళ్ళి, అడిగి లేదని చెబుతుంటే మంత్రిగారు పాతపాటే పాడితే ఎలా ?

శ్రీ వై. వెంకట్రావ్ :— మేము లేదని చెబుతున్నాము. వారు ఉన్నాయని అంటున్నారు. అధ్యక్షా, మీరెవరినైనా పంపించండి. తెలుస్తుంది.

శ్రీ వి. శ్రీకృష్ణ :—గౌరవ సభ్యులు బాధ్యతతో లేవని చెబుతుంటే దానిని గుర్తించకుండా సమాధానం చెబితే ఎలా ? ఏవో కాగితాలు చూసి చెప్పడంకాదు. సభ్యులు వాస్తవంగా అక్కడ జరుగుతున్నది చెబుతున్నారు.

శ్రీ కాకాని వెంకటరత్నం :—మేము కాగితాలుచూసి చెబుతున్నాము, వాస్తవంగా అక్కడ సరుకులేదు అని అంటున్నారు. అది న్యాయంకాదు. ఉన్నదీ లేనిదీ ఇక్కడ్నుంచి ఎవరినైనా పంపిస్తే వారి కళ్ళకే సరుకు కన్పిస్తుంది. తెనాలిలో కాని, గుంటూరులో కాని డిపోప్‌కు వెళ్ళి చూస్తే కన్పిస్తుంది.

శ్రీ ఎం. బాగారెడ్డి (జహీరాబాదు) :— మెదక్‌లో బస్తాలు లేవని డిపార్టుమెంటు ఆఫీసర్సు చెబుతున్నారు. వర్షాలు పడ్డాయి, చెరుకు ఉత్పత్తిదార్లకు సప్లయి చేయకపోతే చాలా ఇబ్బంది పడతారు. అమ్మోనియం సల్ఫేటు లేదంటున్నారు. ఇదివరకు షుగర్ ఫ్యాక్టరీవారు ఇచ్చేవారు, వారు ఇవ్వడం ఆపేశారు.

శ్రీ వై. చెన్నయ్య :—ఎరువులు లేక బజార్లలో కొనుక్కొన్నాము.

Sri C. V. K. Rao :—The Minister is giving false informati n. This matter can be brought before the House as a matter of privilege.

శ్రీ ఎ. వీరప్ప :—బ్లాక్ మార్కెట్టు చేస్తుంటే గౌరవ సభ్యులు పట్టుకొని పట్టివ్వమంటున్నారు. అప్పుడు మమ్మల్ని తన్నినా దిక్కులేదు. కనబడితేకదా అసలు పట్టుకోవటానికి. వీటిని ప్రయివేటు రంగములో అమ్ముతున్నారు, పబ్లిక్ రంగములో అమ్ముతున్నారు. మొత్తము కంట్రోల్డ్ కమొడిటి అయితే ఎక్కడి నుండి వచ్చింది ఎట్లా వచ్చింది అని అడుగవచ్చు, పట్టుకోవచ్చు, 75 శాతము యిటు 25 శాతము అటు అంటే ఏమోగాని ఫలానా పర్సెంట్ క్రింద ఫలానా బాబతు వచ్చిందనే ఆధారాలు వున్నవా ? ఇది రైతులకు సంబంధించిన విషయము. ల్యాండ్ రిఫార్మ్స్ తీసుకురాబోయే సమయములో యీ విషయము విశిష్ట పాత్రను నిర్వహిస్తుంది. అందుకని శ్రద్ధ తీసుకొని ఖచ్చితంగా సరఫరా జరిగేట్లు చూడాలని మనవిచేస్తున్నాను.

శ్రీ వి. సత్యనారాయణ :— అధ్యక్షా, మినిస్టరుగారు చెప్పింది కరక్టు. యాక్చువల్‌గా బుక్ బ్యాలెన్సు వుంటుంది. కాని స్టోర్‌లో మాత్రం సరుకు ఉండదు, ఆ డిఫికల్టీ వస్తుంది. అందుకని రైటాఫ్ అనేదాని కంటే ముందు మంత్రిగారు కొన్ని స్టోర్స్ విజిట్ చేస్తే సరకు వుంది లేనిది అర్థము అవుతుంది.

శ్రీ కాకాని వెంకటరత్నం :—మేము చెప్పేది ఏదో పుస్తకాలలో వుంటుంది కాగితము మీద వుంటున్నది అని పదే పదే చెబుతున్నారు. అది యదార్థముగాదు.

శ్రీ వై. వెంకటరావు :—ఆ పుస్తకాల సంగతి అవసరములేదు, మీరు వచ్చి చూడండి.

శ్రీ కాకాని వెంకటరత్నం :—గుంటూరు జిల్లాలో, యిందులో చెప్పినటువంటి బస్తాలు వున్నావా లేవా అనే విషయము ఎవరినైనా ఒక మనిషిని పంపించండి, తెలుస్తుంది, మా డైరక్టరును పంపిస్తాను. ఉన్నవా లేవా చూడడానికి గౌరవసభ్యుల తరఫున ఒకరిని పంపించండి. అట్లాగే ఆ సంవత్సరంలో రెండు వేల 660 టన్నుల యూరియా వుంది, ఏమిలేదు అంటే ఎట్లా ? మెదక్‌లో వుంది. ఇంకా కొంత వస్తున్నది. వచ్చిన తరువాత ఎలాట్‌మెంటు ఇస్తామని చెబుతున్నాను. అది సరిపోతుందని గాదు. యింకా వస్తున్నది, ఎప్పటికప్పుడు

యిస్తున్నామని చెబుతున్నాను. అందుకని గౌరవ సభ్యులు అట్లా అంటే న్యాయముకాదు. మా డైరక్టరును గాని డిప్యూటీ డైరక్టరును గాని పంపిస్తాను, గౌరవ సభ్యుల తరఫున ఒకరిని పంపించండి, ఉన్నవో లేవో చూడండి, లేకుంటే ఒప్పుకుంటాను.

మిస్టర్ స్పీకర్ :— వెంకట రత్నంగారు ఒక పనిచేయండి. కొంత మంది సభ్యులను పిలవండి. ఉంటే వుండవచ్చు, డిస్ట్రిబ్యూషన్‌లో ఏమైనా యిబ్బంది ఉందో ఏమి జరిగిందో, యిక్కడ టైము తీసుకునేదానికన్నా, ఇక్కడి నుండి కొంత మందిని అక్కడి నుండి కొంత మందిని అభిరుచి ఉండేవారిని పిలుచుకొని కూర్చోండి, మీ డైరెక్టరు మీ ఆఫీసర్లను పిలిచి కూర్చొని ఒక మార్గము కనిపెట్టండి.

*re*:-STRIKE BY THE EMPLOYEES OF THE A. P. ELECTRICAL EQUIPMENT CORPORATION, VISAKHAPATNAM

The Minister for Labour (Sri T. Anjaiah):—The employees working in the Andhra Pradesh Electrical Equipment Corporation resorted to tools down strike on 22-3-1972 followed by general strike from 28-3-1972. The demands of the employees are ;

1. Implementation of the agreement dated 23-2-1972;

2. withdrawal of suspension orders and charge-sheets on certain workers; and

3. To conduct enquiries in the language known to the workmen.

As the demand of non-implementation of an agreement cannot be raised as an issue for conciliation under the Industrial Disputes Act, 1947, the issue of suspension and cancellation of charge-sheets and enquiries against the workmen was admitted in conciliation by the Labour Officer, Visakhapatnam, and since he could not effect a settlement, he had his failure report to the Government. Subsequently, the Deputy Commissioner of Labour (Industrial Relations) visited Visakhapatnam and held Joint meeting on 1 th and 18th April 1972. but he could not settle the issue On the basis of exparte enquiries the management dismissed 9 workmen. Government referred the dispute regarding the dismissal of the workmen for adjudication and also prohibited the continuance of the strike. At the instance of the Collector, Visakhapatnam, joint meeting was held on 15-5-1972, but the matter was not settled.

A complaint was made by the unibn on 23-3-1972 to the Labour Officer about the non-implementation of the agreement. On 28-3-1972 the management clarified that they are prepared to pay the arrears as per the terms of the agreement and the workers can collect the amout at any time. The Labonr Officer in turn advised the union to receive the amounts under protest and seek the assistance of the Labour Department to secure full implementation of the agreement.

A joint meeting was convened before me on 6-6-1972. Though the meeting was attended by the representatives of the union, the representatives of the management did not attend the meeting. Further discussions were held on 12-6-1972, and 17-6-1972 and 19-6-1972 before me and the parties agreed to the following :—

1. The workers would call off the strike forthwith;

2. The cases of the dismissed workers would be reviewed before the Minister for Labour on 20-7-1972 at 3-00 p. m. The cases before the Tribunal would not be proceeded till that time and

3. The suspended and charge sheeted workers would be allowed to resume duties.

But the workers union now reported that the workers are prevented by the management from joining duty. The Regional Assistant Commissioner of Labour, Visakhapatnam has been instructed to intervene in the matter in order to pave the way for resumption of normal work.

శ్రీ వి. శ్రీకృష్ణ :—అధ్యక్షా, యీ ఫ్యాక్టరీ బిర్లా గారిది. 23-2-1972 అగ్రిమెంటు జరిగేనాటికి-అప్పటివరకు-వేజ్ బోర్డు రికమెండేషన్స్‌ను యింప్లిమెంటు చేయకపోవడం వల్ల బిర్లా గారు కార్మికుల సొత్తు లక్షా 44 వేలు దిగ మ్రింగారు. సమ్మె చాలా కాలము జరిగింది. జరిగిన తరువాత యీ అగ్రిమెంటు చేయించడానికి ప్రభుత్వం జోక్యం తీసుకోకుండా చాలా నిర్లక్ష్యంచేసింది. తరువాత అగ్రిమెంటుకు వచ్చారు. ప్రభుత్వం ముందు జరిగినటువంటి అగ్రిమెంటును యూనియన్ ఆనర్ చేసి స్ట్రయికను విత్‌డ్రా చేసింది. కాని యీ నాడు అగ్రిమెంటులో లేనటువంటి విషయములో-కార్మికుల వద్దకు పోయి యిండివిడ్యువల్‌గా అండర్ టేకింగ్సు యివ్వమని, మేము సమ్మె చేయమని. స్లో డవున్ వుండదని. వర్క్‌లోడ్ పెంచుకోడానికి పకడ్బందిగా ఏర్పాటు చేసుకోడానికి అగ్రిమెంటు జరుగుతోంది. ఇంజనీరింగు వేజెస్ బోర్డు రికమండేషన్స్ యింప్లిమెంటు చేయడానికి అగ్రిమెంటు జరిగిన తరువాత మరొక పద్ధతిలో వర్క్‌లోడ్ పెంచుకోడానికి ప్రయత్నము చేస్తే స్ట్రయికు జరిగింది. తిరిగి వర్క్‌లోడ్ కొరకు అలాంటి అగ్రిమెంటు కొరకు ప్రయత్నము చేస్తుంటే బిర్లా గారు కార్మికులను దోచుకుంటుంటే కనీసము యిప్పటికయినా ప్రభుత్వము ఏమయిన చర్యలు తీసుకొని వారిని లొంగదీయడానికి ప్రయత్నము చేస్తుందా ?

శ్రీ టి. అంజయ్య :—యాక్షన్ తీసుకుంటున్నాము.

శ్రీ వి. శ్రీకృష్ణ :—లాకౌట్ ప్రకటించారు. అగ్రిమెంటు నిరాకరించారు. అగ్రిమెంటులో వున్నది యివ్వమన్నారు. కనీసము ఫాక్టరీ తెరిపించేట్లు చూస్తారా ?

శ్రీ టి. అంజయ్య :—ట్రిబ్యునల్ ముందు పెండెన్సీలో వున్నప్పుడు లాకౌట్ అనేది యిల్లీగల్. అందుకని మేనేజ్‌మెంటుకు చెప్పాము, నిన్న మాట్లాడాను, యింకా మాట్లాడుతున్నాను.

శ్రీ పి. సన్యాసిరావు (విశాఖపట్నం) :—ట్రిబ్యునల్ ముందు వున్నప్పుడు లాకౌట్ చేయడము న్యాయం గాదని మంత్రిగారు చెబుతున్నారు. చట్టాన్ని బిర్లా గారు అంగీకరించకుంటే వారిని అరెస్ట్ చేయడము లేదు, కార్మికులు సమ్మె చేస్తే అరెస్టు చేస్తున్నారు. చట్టమనేది అందరికి సమానముగా వుండాలి గదా

శ్రీ టి. అంజయ్య :—వారు చెప్పినట్లు పెండెన్సీలో వున్నప్పుడు మేనేజ్‌మెంటు లాకౌట్ చేసినట్లయితే తప్పకుండా మేము ప్రాసిక్యూషన్ కూడా చేయగలము.

re : Strike by the Workers of Chittivalasa Jute Mill

Sri T. Anjiah :—The Chittivalasa Labour Union on 22-5-1972 informed the management that they would go on strike on any day to press their demands viz., payment of minimum wages at Rs. 235 per month from 15-6-1972, D. A. @ 25 paise per each point of raise over the cost of living index in Visakhapatnam, permanency of workmen, payment of extra wages to those working in night shift. The workers went on strike from 29-5-1972. The other Union, viz., Jute Mill Karmika Congress Sangham in its letter dated 4-6-19 2 requested the Labour Department and the Minister for Labour to convene a tripartite meeting to settle the above demands. They stated that in West Bengal the management of Jute Mills and the workers unions signed a memorandum of settlement on 8 5-1972 and which settlement increased the pay packet of workers to a minimum of Rs. 235 per month besides ensuring other benefits such as permanency etc. The Unions of Sri Krishna Jute Mills and Sri Bajrang Jute Mills and Arun Jute Mills also gave a notice of strike and the workers of Nellimarla and Arun Jute Mills went on strike with effect from 19-6-72 and 20-6 72 respectively, on the demands mentioned above. The workers of Sri Bajrang Jute Mills and Sri Krishna Jute Mills went on strike from 18-6-72 and 25-5 72 respectively. These demands have come up as a result of the West Bengal agreement. The Unions have not raised any demand with regard to implementation of Wage Board recommendations of the Jute Industry but only demanded increase in wages etc., on par with West Bengal Jute Mills wages.

The managements of Chittivalasa and Nellimarla Jute Mills signed an agreement on 11-9-69 under section 12 (3) of the Industrial Disputes Act and increased the wages of the workers. This agreement is in operation for a period of three years. According to this agreement the workers should not raise any demand involving financial nature during the operation of the memorandum of the settlement. The Arun Jute Mills and their workers also signed an agreement on 7-11-69 under section 12 (3) of the Industrial Disputes

Act and the wages of the workers were increased. This agreement is also in operation since it was agreed that it would be binding on the parties for 3 years and during which period no demand of financial nature be raised by the workmen. In Srikrishna Jute Mills also, there was an agreement on 30-9-1971 under section 12 (3) of the Industrial Disputes Act, which is in force and would be binding on parties till 30-9-1973. The Union agreed not to raise demands which involve additional financial liability during the pendency of the agreement and not to go on strike. In Sri Bajrang Jute Mills also there was an agreement on 1-6-72 to increase wages and this settlement is binding on the parties till 31-12-73. The workmen also agreed not to raise any demand which would involve additional financial liability during the pendency of this agreement and not to go on strike.

With a view to discuss and explore the possibilities of amicable solution in the matter, joint and separate meetings were held by me and by the Labour Department on 8-6-72, 9-6-72, 15 6 72. 16-6-72 and 17-6-72 with all the managements of Jute Mills in Andhra Pradesh and their Workers Unions. The minimum pay packet in West Bengal Jute Mills is Rs. 235 per month. In Nellimarly and Chittivalasa the minimum pay packet is Rs. 170, in Sri Bajrang Jute Mills it is Rs. 154-70, in Sri Krishna Jute Mills it is Rs. 148.70, in Arun Jute Mills it is Rs. 177-13 and in Uma Jute Mills it is about Rs. 78 per month which is a very small unit During the meetings the Chittvalasa and Nellimarla managements contended that there is no comparison between the West Bengal Jute Mills and the Jute Mills of Andhra Pradesh and that they are not averse to consider the increase in wages provided uniformity in wage structure is brought out in all the Jute Mills. The managements of Sri Krishna Jute Mills, Eluru and Sri Bajrang Jute Mills, Guntur, stated that their units are small and they are not comparable with the Chittivalasa and Nellimarla Jute Mills. The suggestion for Arbitration made by me was not favoured by the Unions as well as the managements. Suggestion for appointment of Wage Committee or Wage Board was also not accepted by all the Unions including the managements of Sri Krishna and Sri Bajrang Jute Mills. I made a proposal to the managements of Chittivalasa and Nellimarla Jute Mills to consider payment of Rs. 235 per month but this was not accepted by them. During the discussions held before the Labour Commissioner a modified proposal was made to the effect that while the minimum pay packet may be Rs. 225 per month ultimately before 1975, immediately the pay packet would be brought at the level of Rs. 210 per month and balance would be given in stages before 1975. The managements of the Chittivalasa and Nellimarla Jute Mills generally agreed to this proposal but the Unions totally rejected it. They wanted either Rs. 225 as down payment immediately or Rs. 235 in phased manner.

Since in all these Mills there are subsisting agreements the workers unions were advised to call off the strikes wherever they resorted to and not to precipitate action in respect of those who are contemplating to go on strike. All the Unions were advised to nego-

tiate with their managements. In view of the subsisting agreements. there is no industrial dispute and the question of taking up the matter in conciliation does not arise.

శ్రీ పి. శ్రీకృష్ణ :—బెంగాలులో 283 రూ. లు ఇస్తున్నారు. ఇక్కడ కూడ అదే రేటు యివ్వాలి. ఆంధ్రప్రదేశంలో 113 రూ. లు యిస్తున్నారు. 65–70 టన్నుల వుత్పత్తి చేసే నెల్లిమర్లకు 115 రూ. లు యిస్తున్నారు. ఏలూరులో 213 రూ.లు యిస్తున్నారు. మనకు తక్కువ రేట్లు యిస్తూ వారు బంపర్ ప్రాఫిట్సు గడిస్తున్నారు. ఉద్యోగాలు యిచ్చే విషయంలో కూడా ఆంధ్రులకు అన్యాయాలు చేస్తున్నారు. ప్రభుత్వం వారు మూడు నాలుగు సార్లు కూర్చున్నప్పటికి ఒక అగ్రిమెంటుకు రాలేదు. త్వరగా నిర్దుష్టమయిన చర్యలు తీసుకొని కార్మికులకు మేలు చేయాలి.

శ్రీ టి. అంజయ్య :—వారు చెప్పినట్లుగా కొన్ని అగ్రిమెంట్సు చేశారు. నేను వేజ్ కమిటీ ఏర్పాటు చేయాలన్నాను. వారు ఒప్పుకోలేదు. మేనేజిమెంట్సుతో 283 రూ. లు యివ్వమన్నాను. మేనేజిమెంటు అగ్రిమెంటు ఆటిట్యూడ్‌తో వున్నారు.

శ్రీ వి. శ్రీకృష్ణ :—తమరు కూడ ట్రేడ్ యూనియన్‌లో వుండిన వారు తమకు తెలుసు. ప్రభుత్వ వుత్తర్వులు మేనేజిమెంటు త్రోసివేస్తుంటే మీరు ఏమి చర్యలు తీసుకున్నారు. బజరంగ్ జూట్ మిల్లు వారు 120 రోజులు సమ్మె చేశారు. మేనేజిమెంటు వారు ప్రభుత్వ సూచనలను అమలు చేయడానికి నిరాకరిస్తే ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకున్నట్లు ?

శ్రీ పి. సాంబశివరాజు (గజపతినగరం) :—వెస్ట్ బెంగాలులో సిద్ధార్థశంకర్ రాయ్ గారు సమావేశములో పార్టీని వేజెస్ యింక్రీజ్ చేయాలి లేకపోతే చర్యలు తీసుకొంటామంటే వారు అప్పుడు బయటకు వచ్చారు. మనం కూడా ఆ లెవెలుకు వెళ్లాలి. ఇక్కడ ఏలూరులో హెచ్చిస్తే నెల్లిమర్లలో హెచ్చిస్తామని నెల్లిమర్లలో హెచ్చిస్తే ఏలూరులో హెచ్చిస్తామని ఎలుక మీద పిల్లి, పిల్లి మీద ఎలుక లాగ చేస్తున్నారు. కార్మికులు చాలా యిబ్బందులకు గురవుతున్నారు. ఆంధ్రప్రదేశంలో 1400 మంది కార్మికులు స్ట్రయికు చేస్తున్నారు. మంత్రి గారు ఎవరికి రిఫర్ చేయకుండా మేనేజిమెంటుపయిన వత్తిడి తేవాలి. వారిని పిలిచి మీమాట గాని వారు వినకపోతే వారిపైన చర్యలు తీసుకొంటామని చెప్పాలి. మీమాట గాని వినకపోతే ముఖ్యమంత్రి గారు యీ విషయంలో జోక్యం చేసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ జి వీరాంజనేయశర్మ :—ఇది సమావేశాలవలన పరిష్కారం కాదు. వెస్టు బెంగాలులో కూడ యీ మధ్య సమ్మె సందర్భంలో యస్. యన్. మిశ్రా గారు పూనుకున్నందువలన పరిష్కారమయింది. మనకు లేబరు మినిస్టరుగారు పూనుకుంటే కాదు. మనకు ఎమర్జన్సీ వున్నది కాబట్టి డిఫెన్స్ రూల్సు ప్రకార

ముగా కేంద్ర ప్రభుత్వం యొక్క కంటె రెన్సు తీసుకోవాలి. లేబరు మినిస్టరు గారు పరిస్థితి తీవ్రంగా వుంది కాబట్టి ఒక కన్‌సిలియేషన్ బోర్డు ఏర్పాటు చేయాలి. బోర్డు ఏర్పాటు చేసి రాజీకి ప్రయత్నించి అప్పటికి వారు దిగకపోతే డిఫెన్స్ ఆఫ్ ఇండియా రూల్సు క్రింద వారిపైన చర్య తీసుకోవాలి.

శ్రీ ఎ. శ్రీరాములు :—ఏలూరు మిల్లు కార్మికులు మూడు రోజులనుంచి సమ్మె చేస్తున్నారు. ఏలూరులో 147 రూ. ల కంటే తక్కువగా యిస్తున్నారు. 237 రూ. లకు 147 రూ. లకు తేడా 87 రూ. ల వరకు వుంది. మేనేజిమెంటు వారు అధికంగా లాభాలు గడిస్తున్నారు ప్రొడక్షనులో మాత్రము ఏమీ తేడా లేదు. ముఖ్యమంత్రి గారు జోక్యం చేసుకొని మేనేజిమెంటుతో మాట్లాడి అప్పటికి రాజీ కుదరకపోతే డిఫెన్స్ ఆఫ్ ఇండియా రూల్సు ప్రకారం చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ వి. శ్రీకృష్ణ :—బిర్లా వారికి అనుకూలంగా పోలీసు మద్దతు యిచ్చినట్లుగా కాకుండా మీరు కార్మికులకు మద్దతు యిచ్చి వారికి సపోర్టు యివ్వండి. వారు చూసుకుంటారు.

శ్రీ టి. అంజయ్య :—శ్రీరాములు గారు చెప్పినట్లుగా ముఖ్యమంత్రి గారితో ఒక మీటింగు పెట్టించి సెటిల్‌మెంటు చేస్తాము.

శ్రీ వి. శ్రీకృష్ణ :—అది కనుక ఫెయిల్ అయితే మీరు కార్మికులకు అనుకూలంగా వుంటారు అది చెప్పండి.

Mr. Speaker : - Let us hope it will succeed

## ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1972 73

### GENERAL DISCUSSION

Sri A. Sreeramulu :—Mr. Speaker, Sir, a bundle of books known as budget documents have been given to us. These documents do not indicate with sufficient clarity the schemes and programmes for which the expenditure is required. Budget has become merely a statement of account, not an instrument to explain the policies and programmes of Government. The various developmental activities are practically getting submerged under a plethora of major heads, minor heads, pay of officers, pay of establishment, etc. Perhaps this budget was quite suitable for a maintenance State. Even the British administration has given up this system of budgeting. Unfortunately, in India we are continuing the out-dated system of accounting and budgeting and we are not getting an opportunity to understand what schemes have been programmed and for what programmes the expenditure is earmarked. We are not also able to understand the progress of work done except asking block grant of Rs. 7 crores or Rs. 10 crores. The budget does not indicate when a scheme was started, what exactly is the progress made and when the Government hopes to complete a particular scheme. Therefore, a performance budget is absolutely essential if budget must be an instrument to explain the policies and programmes of Government.

If this is the occasion when the Government will have to translate its promises into action, and the people and the legislature also should be given an adequate opportunity to have an impartial assessment of the situation, and a performance budget is a necessity. The Kerala Government has this year introduced a performance budget for the Public Works Department. At least for Major Departments like Public Works, Irrigation, Power, Agriculture, etc., a performance budget will have to be introduced.

Looking at the financial position of the State, we get a very dismal picture. The accounting in the Finance department seems to be highly faulty. The Finance Department is merely engaged in recording expenditure and recording receipts which have been reported by the departments Resources budgeting is a very important item. When you anticipate growth or when you feel that the economy should develop, continuously the Finance Department should be engaged in working out ways and means. There is no point in simply saying that we have a deficit of Rs. 40 crores. The budget should indicate what exactly was the growth in our economy for the past one or two years, to assess the growing needs of society and at the same time to investigate into the possibility of raising our resources. This has not been done.

I know there are two or three sections in the Finance Department: those sections are not doing the work that has been entrusted to them. The main difficulty with regard to our administration is, we have too many men at the top level whose interests are not in our State but lie elsewhere. That is a most unfortunate feature. So far as our finances are concerned, the previous Chief Minister has brought a person there as Finance Secretary with the condition of reducing the overdraft and working out new avenues. Unfortunately, during the tenure of the present Secretary not only that did not happen but on the other hand the overdraft position began to soar up and the Central Government came to the rescue of the State Government; otherwise, we would have been on the verge of bankruptcy. I find from the budget we have a public debt of 745 crores and towards repayment of interest we are obliged to spend nearly 110 crores. Public Debt need not frighten any Government, but at the same time, the total amount of loans that we have given to various organisations like local bodies, autonomous Corporations etc—that information is not available. Whether we will be able to regularly and promptly attend to recovery of these loans and recovery of interest is a matter which has not been indicated in the budget. Similarly, the total amount of land revenue and excise and various other taxes that are due to the Government—that information also has not been furnished. I understand that we have arrears of taxes to the tune of nearly Rs. 75 crores. If only Government is able to step up collection of these arrears to a very large extent, we should not have been confronted with this pathetic picture of having a deficit of Rs. 40 crores. I feel our State is part of the great confusion that has been there in this country—'confusion', in the sense that we are unable to decide what direction we should take. We are talking of a socialist society and at the same time we want also mixed economy—tiger and the sheep co-existing. That is the fundamental defect in regard to our planning.

in regard to our budgeting—with a huge accumulated amount of economic power in the hands of a few persons, tax evasion of the order of Rs. 500 crores. These are the special features of the mixed economy and the Government of India does not seem to be prepared to interfere with any of these factors. That way I feel the budget of the State is the budget of a bigger municipality. The State Government is put in that unenviable position of having to work out its own resources and having to provide for its ever growing necessities and needs of the various sections of the people. The Government of India is sitting like a money-lender and trying to dole out charities to the States whenever pressures arise and whenever it becomes expedient. If we look at the economic position of our State as explained and admitted by the Government in this book, called the Fourth Five-Year Plan Outlay, it becomes very clear as to where we stand. The per capita net domestic product of our State. In 1968-69 is 478 as against the All-India average of 552. The per capita consumption of power is very low in the State - 44 K. W. as against 76 K.W. for All India. The number of factory workers are 516 per lakh population as against 866 of All India. The percentage of literacy is 24 55 as against 29.34 of All India. The road mileage per lack of population is 78 as against 102 for All India. The birth rate is lower than the All India figure, whereas the death rate is higher. This provides a dismal picture we have of our State, and I do not know how with these resources and how with this machinery Government is going to implement its promises to the people—the Garibi-Hatao approach. It is very curious, because this budget is merely a budget of spill-over commitments. If we look at the way we are planning for irrigation projects, we find an amusing picture. For example, Nagarjunasagar was started in the year 1956 and at that time it was estimated at 96 12 crores.

The estimate was revised in 1962 at Rs. 163.5 crores. It has been later re-revised to 250 crores. We have till today spent Rs. 178 crores and I do not know whether the Government knows when they will be able to complete this project. For completing the project we require nearly Rs. 80 crores Unless we are in a position to provide for these Rs. 80 crores, we are bound to take 3 to 5 years more and year after year the estimate will get revised, on account of the steep rise in the cost of materials, cost of labour and various other factors which are natural for the Public Works Department. We have developed certain special techniques of revising the estimates. On what considerations estimates are revised, the Finance Minister does not know and I very much wonder whether the P. W. D. Minister knows. Similarly let us take Srisailam project We started this project with an estimated cost of Rs. 45.57 crores. It was revised to Rs. 75.79 crores. It was re-revised to 119 crores. Till today, we have spent Rs. 33 crores. The actual allotment for this year is only Rs. 4 crores. I think if we continu this allotment of Rs. crores per annum, it will take 20 years for the Government to complete the Srisailam Project. This is something which the Government will have to very carefully look into. There is no point in simply giving an allotment of Rs. 4 crores or 5 crores without having physical targets and thorough

examination of the accomplishments. We must have a physical target; we should know what exaitly is the period that we want for the completion of the projeet : what are the resources available and whether we are having the required resources Without all this, there is no point in simply employing the staff, and go on increasing the expenditure from year to year, because of paucity of funds. This is something which we will have to very seriously consider. In regard to P. W. D. certain observations become pertinent. I think this department could better be described as Public Waste Department. Most of the money is going down the drain. The system of preparing estimates, the schedule of rates and the way tenders are called and given-all these require a thorough investigation. Just as industrial monopolies and business monopolies have developed at the centre, contractor monopolies have developed in our State. For example, take Nagarjunasagar canals. The entire work is in the hands of one family. Whatever you might wish to do, you will not be able to interfere with that family and that family of contractors is solely in charge of the execution of the Nagarjunasagar canal works. These contractors have got into a very advantageous position of quoting 30% and 40% over and above the Estimate Rates and also stipulating conditions that the Government should supply steel and cement at controlled rate, and that if the Government failed to supply these things Government would have to shell down compensation because the contractors say they would be employing the labour without work, Something has to be done to break the monopolies immediately and the whole work might be split up and given to small contractors. This is something which has to be considered seriously.

About corruption, Sir. right from the top to bottom the entire administration is stinking with corruption. Nobody knows who is corrupt and who is not. Government say they have Anti-Corruption Bureau. If you remove the word "Anti" that would provide the appropriate desciption of this Department. Corruption is much more rampant in the Bureau. These people have formed a sort of machinery. With all corrupt officials they have organised dealing and with the present Anti-Corruption Bureau, it is impossible to root out corruption. This is a vital factor eating into the social and political framework and needs through investigation.

Coming to the administrative machinery, nothing has been done to streamline it, to introduce radical reforms because our objectives have changed, but the procedures of the administration have not charged either at the Secretariat level or at the District level, The Administrative Reforms Committee headed by Sri N. Ramachendra Reddy made certain recommendations which have not been unfortuntely implemented. There is no necessity to maintain the Directorates and the Secetariat separately; they can be merged. This would reduce expenditure and increase efficiency. Similarly, in the District there is no necessity for District Revenue Officer which can be dispensed with, perhaps Andhra Pradesh is the only State which has 11 Chief Engineers. The word 'Chiff' is losing all importance. There is no necessity to have so many Chief Engineers as far

as our allotment and the quantum of work are concerned. Similarly, the number of jeeps and vehicles, I would like to mention are much higher than those even in Maharashtra. We have 12,000 vehicles on each of which about Rs 10,000/- have to be spent for maintenance. There is no necessity for so many vehicles. These are measures which are essential to streamline our administrative machinery.

Now, I come to the services, because the budget must provide for all sections of people we must devote some place and provision for them. The previous Ministry promised Hous Rent Allowauce and city compensatory Allowance to the N. G. Os. at Central Government rates and they have not been given these. Nearly 20,000 temporary employees lack security and have not been able to identify with the work with which they have been entrusted. They have been clamouring for their emoluments also. The problem of unemployment has become very serious. While on the one hand unemployment has been growing, there is on the other the prospect of other who are already in service getting ousted. Unless the grievances of the Members of the public services are removed, unless we inculcate in them a spirit of identification, unless we impress upon them that their job is important whatever the job is, we would not be able to do anything.

The budget is highly uninspiring, unimaginative and static.

Sri Syed Hasan (Charminar):—Sir, we are discussing the budget under peculiar circumstances. when a state of uncertainty prevails all over the State, people are frustrated and they are living hopeless lives all over which include our entire State and not only in the twin Cities. Things which we consider a luxury here are a 'must' in all developing countries; even travelling by a plane or having a television set or a car are supposed to be a 'must' in developing countries. But here even essential commodities are scarce. Even water, we had noticed, was not available and people are moving from one place to another in search of water, but no provision has been made and no arrangements have been made by Government in this regard. Prices of rice, wheat and other essential commodities are rising day by day and the quality that is available is not fit for human consumption. This is the condition, and still we find the prices rising day by day. The quality is horrible and the quantity allotted through Government shops is not sufficient for any person. This is the problem, not for one community, caste or creed, but it is a problem for all. We are supposed to have socialism or proceed towards socialism, but the state of the farmer today is hopeless. Never before have we noticed a farmer's condition in such a bad state as we are seeing today.

The achievements which have been mentioned are nothing but achievements on paper and jumble of figures have been shown to us. As a matter of fact, no achievements have been made. On the contrary we are receding from the state where we had started.

Planning, it has been shown, has been allotted about Rs. 1[illegible] crores. I am doubtful whether the Government would be able to

spend that much of money on plan outlays because last year, i.e. in the 1971-72 budget we have noticed that planning outlay has been shown as Rs. 118.05 crores. I am surprised that this time instead of increasing this amount Government have shown that they would be spending only Rs. 107 crores. If at all they try their best, they would be able to spend Rs. 70 crores. This is the state of affairs.

The other point I would like to state is about deficit in the budget. It is not a Marwari or Banya Budget we are discussing. This is the Budget of a State where in the Government had shown a deficit of Rs. 40.15 crores. As a matter of fact, under Revenue Receipts they have shown a surplus of Rs. 9 crores and on the total outlay a deficit of Rs. 40.15 crores has been shown and yet no proposals have been brought before the House as to how the Government would make up this deficit. Though Government have said that they expect to get from the Centre has to be shown. Supposing the Government gets some amount from the Centre, how about making up the remaining deficit. Nothing has been shown in our budget. Are the Government proposing to call another Session and come again for extra taxation? This is another point to be considered by the Government. So lightly, the Government is taking the Assembly that the hon. Finance Minister does not bother to answer each and every point raised by members of this House.

Another point they say is about Rs. 81 crores due to the Reserve Bank of India and that the Government of India has assured Rs. 70 crores and yet Rs. 11 crores are still left to be paid. They have not given an indication as to how they would like to make up this deficit. These are the conditions.

With the high claims of proceedings towards socialism we find that the prices of rice, all over prices of milk, and bread which are the esentialities of human consumption have been raised.

About electricity and power, it is submitted that first of all they knew that the crops had failed last year or there were drought conditions because of failure of rains and they could not arranged for power. But they made no alternative arrangement till we entered into summer and they made a drastic cut in power which had resulted in retrenchment of people from different industries. This is another problem that has to be taken serious view of.

About the village officers, the Supreme Court had given a decision that the hereditary system of village officers should be abolished and other appointments should be made in those places. I am surprised how the hon. Chief Minister had issued instructions regarding the heriditary system that it should prevail and these village officers, as before, should be appointed on hereditary basis. This is a peculiar question: whether the hon. Chief Minister would like to retain 'Brahman Raj' all over the State or is there any thing else, the hon. Chief Minister has in mind? He has to bring the fact before the House.

Famine conditions are prevailing all over the State. Last year drought conditions were there. This year, due to paucity of rain we find that the conditions would not be better in any way. Still, the Government, through, the First Member of the Board of Revenue has issued instructions that revenue arrears should be collected immediately. The farmers, for whom we are making efforts to uplift are at a loss and have a feeling: "What is this socialism we are boasting of." What is the need for our collection of these revenue taxes.

Mr. Chairman :—Please try to conclude.

Sri Syed Hasan :—The leader of my party has not yet spoken. The other leaders have been given half an hour time. This is not an auditorium that every person has to come, speak a word or two. I have to satisfy my constituents also.

Mr. Chairman :—I am sorry; there are other hon. members to speak.

Sri Syed Hasan :—I know.

A word about the press and the hon. Chief Minister's policy of giving advertisements. Is this the policy of the Government? Is this the socialism towards which we are proceeding? Those newspapers who are getting enormous amount of advertisements have been deprived of. The hon. Chief Minister wants to crush such people.

The other point I would like to put before the House is: Are you proceeding towards R. S. S. plans, R. S. S. movement? From the time the hon. Chief Minister had taken over, the R. S. S. all over the State, especially in the city are raising their heads; murder of George Reddy, so many other activities. There is enough proof that it is because they are patronized by the hon. Chief Minister. Therefore this R. S. S. movement is heading its way in the State. This is a deplorable act which the House has to take note of.

About the law and order situation, I feel ashamed. A Minister of this House abducted a woman. He brought a woman from a certain place kept her in a house with enormous gold and other things. The husband of that woman brought a warrant against this Minister. The police failed to arrest that Minister.

If representations are made from ladies, another Minister says: 'Come to my house.' From there he suggests: 'Let us go to the grape gardens.' It is a fact. If any challenge is thrown, it can be proved, It is a horrible state of affairs. The Ministers also are our colleagues. They are our colleagues, because they belong to the House. This is the state of affairs. Is it not horrible and deplorable to all of us?

The hon. Chief Minister is holding so many departments. It is his right. He can have all the departments with him. But the progress we are seeing is that files pile up in his office. When Govenment Secretaries go to him reminding about certain important files, he tells: 'You please ask my P. A. to put up." And it is a

common complaint that the P. As. demand Rs. 200 for moving certain files. This is the state of affairs we have to take serious note of and still the hon. Chief Minister is saying that we are proceeding towards socialism. Is this the socialism or Brahman Raj ?

A particular person, Laxman Rao of the D. S. Ps' rank was taken to the Chief Minister's constituency to protect his interests at the time of election. Within six months, he was again brought back to Hyderabad City. This is nepotism, this is favouritism. Still we claim ourselves socialists, and that we are proceeding towards socialism. God save our country, if this state of affairs continues. I hope that seriously these things would be pondered. I do not want the Ministers to admit their guilty actions; but I want that they should improve. They should try to proceed towards real socialism where the people would be the masters and not a few Ministers.

I hope, Sir, these things would be seriously taken into account.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా, ఈ బడ్జెట్ విషయంలో ఎట్లా చెప్పాలో నాకు అర్థం కావటంలేదు. భగవంతరావుగారు బాక్‌వర్డ్ క్లాస్‌కు చెందినవారు. 40 కోట్ల రూ.లు లోటు బడ్జెట్ ప్రెజంట్ చేశారు. ఇది ఏ విధంగా పూర్తి చేస్తారో చూపించలేదు. ప్రజలపైన టాక్సెస్ వేయబోతున్నారు. పోయిన సంవత్సరం వర్షాలు లేక ప్రజలు అన్నమో రామచంద్రా అని—పనులు లేకుండా—ఎక్కడ కూలి దొరికితే అక్కడకు పోవాలని, ఇండ్లు వాకిళ్ళు వదలుకొని త్రాగే నీరు లేక బాధపడుతున్నారు. పశువులకు మేత, నీరు లేక ప్రజలు బాధపడుతున్నారు. బైఫోర్స్ వారినుంచి టాక్స్, లోన్స్ వసూలు చేయటం జరుగుతోంది. నేను చీఫ్ మినిష్టర్‌గారికి పర్సనల్‌గా చెప్పాను. కలెక్టర్స్‌కు ఫోన్ చేశాను. వాళ్ళ నుంచి లోన్స్ వసూళ్ళు ఆపటానికి బ్యాంక్స్ ఒప్పుకోలేదు. నేను రిప్రజంట్ చేసినా, బ్యాంకులు ఒప్పుకోకుండా వారి పశువులను పట్టుకుపోయి, వారి సామానులు బయట వేసి వారిని నానా బాధలకు గురి చేశారు. ఈనాడు ప్రజలకు తిండిలేదు. ఫెయిర్ ప్రైస్‌షాప్స్, రేషన్ షాప్స్ అంటారు. అక్కడ బియ్యం ఉండవు బియ్యం ఉంటే—జనం క్యూ—4 మైళ్ళు ఉంటుంది. 4 మైళ్ళు జనం క్యూలో నిలబడి బియ్యం తెచ్చుకోవలసి ఉంటున్నది. కిరసనాయిలు దొరకటం లేదు. పేదవాడు ఇంటిలో కిరసనాయిలు దీపం పెట్టుకోవాలంటే—యీ ప్రభుత్వం కిరసనాయిలు ఇవ్వలేని ధోరణిలో ఉంది. ఫైనాన్స్ మినిష్టర్‌గారు కమర్షియల్ టాక్స్ కమోడిటీస్ పైన ఆలోచిస్తున్నారు. ధాన్యం ధరలు అమావాస్య చీకటిలాగా పెరిగిపోయినాయి. కమర్షియల్ టాక్స్ వాళ్ళపైన ఎన్‌హాన్స్ చేయాలి అనుకుంటున్నారు. ఇదేనా సోషలిష్టు పాట్రన్ ఆఫ్ సొసైటి అని అడుగుతున్నాను. ఇదేనా గరీబీ హటావో, ఇదేనా కాంగ్రెస్ పాలసీ అని అడుగుతున్నాను. ఇలా మీరు ప్రజలకు చెప్పారు. మేము ఈ విధంగా మీ పైన టాక్సెస్ వేస్తాము. మీరందరు మాకు ఓట్లు యివ్వాలి అని ఆ ధైర్యం పైన ఓట్లు అడుక్కొని ఉంటే మేము మీరు యిక్కడ గట్టిగా రాజ్యం చేస్తున్నారనే వాళ్ళం. ప్రజలకు చెప్పేది ఒకటి, మీరు టాక్స్ వేయడము. మీకు డబ్బు

యిస్తాము. మీకు యిళ్ళు కట్టిస్తాము. ఏమేమో చేస్తాము అని చెప్పేది అంతా అబద్ధం మాటలు. చేసేది ఒకటి లేదు. ఇళ్ళు అందరికి ఫ్రీగా కట్టిస్తున్నారా డబ్బు తీసుకుంటారు. కట్టే టైమ్‌తో కడితే బాగా ఉంటుంది. లేకపోతే ఆ యింటరెస్ట్ పెరిగిపోతుంది. పెరిగిన యింటరెస్టు మళ్ళీ ప్రజలపైనే పెడతారు. ఇటువంటి బాధలకు ప్రజలు గురి అయ్యేటప్పుడు యిది ఈ ప్రభుత్వానికి న్యాయమేనా అని అడుగుతున్నాను. అడ్మినిస్ట్రేషన్‌లో ఎకానమి అన్నారు. ఏమి ఎకానమి ఉన్నదని అడుగుతున్నాను. మినిష్టర్స్‌కు కార్లు, సర్వెంట్స్, బంగళాలు, గార్డెనర్స్, పెట్రోల్ చార్జెస్. మినిష్టర్‌లు టూర్ ప్రోగ్రామ్స్‌లో బిజీగా ఉంటారు. వాళ్ళకు ఎందులో బిజి అంటే టూర్ ప్రోగ్రామ్స్‌లో బిజీగా ఉన్నారు. ఎమ్. ఎల్. ఏస్ లెటర్స్ వ్రాసినా కనీసం వారికి రిప్లయి అయినా యిచ్చే గతి లేకుండా పోతున్నది. మినిష్టర్స్ యివ్వకున్నా గైడ్ చేయవచ్చు. వాళ్ళ సెక్రటరీస్ యివ్వాలి గదా? అది కూడ లేకుండా పోతున్నది. ఈ మినిష్టర్స్ పోయినప్పుడు వీళ్లతోపాటు వీళ్ల సిబ్బంది, సెక్రటరీస్, ప్రైవేట్ సెక్రటరీస్, ప్యూన్స్, వీళ్ళు కాకుండా కలెక్టర్స్ వస్తారు కలెక్టర్‌తోపాటు ఆయన ప్రైవేటు సెక్రటరీ ఎస్. పి. వస్తాడు, తహసీల్దారు వస్తారు వీళ్లందరు 100, 200 మంది అవుతారు. ఈ 200 మంది మనుష్యులకు అన్నం పెట్టేవారు ఎవరు ఉంటారు? డిస్ట్రిక్ట్సులో వారికి పైన ఎంత బాధపడుతుందో మీరు అయినా ఆలోచించాలి. కలెక్టరు తాహసీల్దారుకు చెప్పేస్తాడు. వీరందరికి అన్నం తయారు చేయాలి అని. వీళ్ళు పోయి అక్కడ బిరియానీలు తిని హాయిగా స్పీచెస్ యిచ్చి రావడమే గాని అక్కడ చేసే పనేమి లేదు. వీరికి ఏమంత అవసరం పడింది లెట్రిన్ ఓపెన్ చేయాలంటే మినిష్టర్ యినాగరేషన్‌కు 100 మైళ్ళు పోతాడు. ఇది ప్రజలపైన అని గ్రహించండి. మీరు ఆఫీసులో కూర్చుని పని చేయండి. మీ ఫైల్స్‌ను తొందరగా రిమూవ్ చేయండి. ఫైల్స్ పెట్టుకొని కూర్చుంటే సంవత్సరాల తరబడి ఫైల్స్ మూవ్ కాకుండా ఉంటాయి. ఒక్కొక్క మినిష్టర్‌కు నెలకు ఎంత అలవెన్స్, ఎన్ని టూర్ ప్రోగ్రామ్స్ వేసుకుంటున్నారు, ఏ ప్రోగ్రామ్స్ పైన టూర్ వేసుకుంటున్నారు. గవర్నమెంట్ ప్రోగ్రామ్స్ ఏమైనా ఉన్నాయా, ఊరికే ఏదో టూర్ ప్రోగ్రామ్ పడితే జేబులు నిండుతాయి, కడుపు నింపడం చేస్తున్నారా మినిష్టర్స్. ఆ విషయాలన్నీ భగవంతరావుగారు చెప్పాలి. లాండ్ రిఫారమ్స్ తీసుకువస్తాము అంటున్నారు. దానిని నేను బలపరుస్తున్నాను. కోటిరూపాయలు పెట్టినారు ఏ ఐడియాతో పెట్టినారని అడుగుతున్నాను. ఆంధ్రలో సారవంతమైన భూములు కొనాలంటే—తెలంగాణాలో కూడ భూములు కొనాలంటే రూ. 8,000 లు దాకా ఎకరం పోయింది. లాండ్ రిఫారమ్స్ మాకేమి క్రొత్త కాదు. బూర్గుల రామకిషన్ రావుగారు ఉన్నప్పుడు ఆయన ముందంజవేసి పని చేశారు. ఈ ప్రభుత్వం ఆ విధంగా చేసేటాగా కనబడడం లేదు. లాండ్ ఎసెస్‌మెంట్ చేస్తాము భూములు పంచియిస్తాము అని ప్రజలకు ఆశ పెట్టినట్లు కనబడుతున్నది. ఈ కోటి రూపాయులు పెట్టినది పెట్టినట్లుగా ఎట్లా పోతాయోనని నేను అనుకుంటాను. ఈ ప్రభుత్వంలో కరప్షను మించి ఏమి లేదు.

టాప్ టు బాటమ్ కరప్షన్ మనం పేపర్‌లలోకూడ చూస్తున్నాము. మేజిస్ట్రేట్ కరప్టు చేస్తున్నారు. చీఫ్ యింజనీర్ కరప్టు చేస్తున్నారు. ఇవన్నీ పేపర్‌లో వచ్చినాయి. మేము అపోజిషన్‌నుంచి మాట్లాడుతున్నామనికాదు. కొంతమంది అఫిషియల్స్ నాతో చెప్పారు. ఎక్సైజ్ డిపార్టుమెంట్‌లో యిష్టంవచ్చినట్లుగా టాప్‌టు బాటమ్ తింటున్నారని, నేను ఆ ఎక్సైజ్ ఆఫీసర్‌ను అడిగితే నేను అతనిపేరు చెప్పను అన్నారు. మినిష్టర్‌లు తినేటప్పుడులేదు. ఆఫీసర్ గతిలేకుండా పనిచేస్తాడు, 100 రూపాయలు తింటే ఏమిఅని, అటువంటి ధోరణిలో పోతున్నారు. హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ బాగా ఉన్నట్లయితే గవర్నమెంట్ బాగా ఉన్నట్లయితే గవర్నమెంట్‌లో యిటువంటి లోట్లు జరగవు. కరప్షన్ డిపార్టుమెంట్ అంటారు. కరప్షన్ డిపార్టుమెంటులో వారి యొక్క ఎసెట్స్ తీయండి. వారే కరప్ట్ పీపుల్. ఇటువంటిపేర్లు పెట్టుకొని నడిపిస్తున్నారు. మేము అంటూవుంటే ఒకసారి లేకున్నా ఒకసారి అయినా గవర్నమెంటుకు సిగ్గుఉండాలి ఎప్పుడూ అపోజిషన్ సైడ్‌నుంచి మమ్మేలను ఒకవిధంగా మాట్లాడుతారని. ఇటువంటి పనులు కాకుండా ఈ డిపార్టమెంట్ చేస్తున్నది ఏమిలేదు. ఇక్కడ సెషన్ కాగానే మినిస్టర్స్ టూర్ వేసుకుంటారు. వెళ్ళిపోతారు వాళ్ళ కాన్‌స్టిట్యుయన్సీలో ఏదో సహాయం చేస్తామని. ఒక్కొక్క మినిష్టర్‌కు వెనకాల 10 మంది ఉండాలి. లక్షమందికి యిచ్చేడబ్బు ఆ 10 మందికే వస్తుంది. బలాబలాలు చూపించుకుంటారుగాని అంతకన్నమించి పనిమాత్రం ఈ మినిష్టర్స్ చేసేదిలేదు. హెల్త్ తీసుకోండి. హెల్తుమినిష్టర్‌నను పెట్టుకొన్నారు. వీరంతా పనికిరాని మినిష్టర్స్. యిక్కడకూర్చుని మాట్లాడతారు. నిజంగా డిస్ట్రిక్టులకు వెళ్ళినట్లయితే తెలుస్తుంది. వీరు రిజైన్ పెట్టుకుంటే బాగా ఉంటుందేమోనని అనుకుంటాను. టీచింగ్ హాస్పటల్‌కుపోండి. యాక్సిడెంట్ పేషెంట్స్ ఎంతోమంది వస్తారు. అక్కడ ఫిలిం తీయాలంటే ప్లాంట్ చెడిపోతుంది. ప్లాంట్ ఉంటే ఫిలిం ఉండదు. ఆ ప్లాంట్ చెడిపోతే దానినిగురించి కంపెనివాడికే వ్రాయాలి. ఒక మెకానిక్‌ను ఎందుకు అక్కడపెట్టి చేయించ కూడదు? ఈ విధంగా ఎన్నో బాధలకు గురి అవుతున్నారు. హాస్పటల్‌లో పేషెంట్స్‌ను చూసేవారు ఎవరైనా ఉన్నారా? డాక్టర్లు పంచుకుంటారు నా పేషెంట్స్ నా పేషెంట్స్ అని. వేరే ఎవరైనా పేషెంట్స్‌వస్తే తీసుకొనే వారు లేరు. అక్కడఉండే వార్డు సర్వెంట్స్, పెట్ స్వీపర్స్ బీదవాడికికూడ నాలుగు అణాలు యిస్తేనే పాన్ యిస్తాము అంటారు. నాలుగు అణాలు యివ్వనుఅంటే బెడ్‌పాన్ యివ్వరు. మీరు అన్‌ఎక్స్‌పెక్టెడ్‌గా డిపార్టుమెంట్‌కు తెలియకుండా పోయి చూచినట్లయితే ఆ బెడ్స్‌యొక్క అందం మీకు కనబడుతుంది. ఎంతరోతగా ఉంటాయో, క్లీన్‌నెస్ అనేది హాస్పటల్‌లో పోయింది. ఒక నీడిల్‌తోనే 60 మందికి యింజక్షన్స్ యిస్తారు. అది మొండిపోయినా కూడ ఫరవాలేదు. అది గుచ్చుకున్నా ఫరవాలేదు. వాళ్ళు బర్రెలు అనుకుంటారో, ఎడ్లు అనుకుంటారో నాకు తెలియదు. మహబూబ్‌నగర్‌లో మంచాలపైన కుక్కలు పడుకుంటాయి. బజారులో తిరిగే గజ్జికుక్కలు పేషెంట్స్‌తోపాటు బెడ్స్‌పైన పడుకుంటాయి. ఇది అన్యాయంగా ఉన్నది. నల్లగొండలో

ఖమ్మంలో మహబూబ్‌నగర్‌లో అప్‌గ్రేడ్ చేశారు. వేరే జాగాలో లేదు. ఇటువంటి అవస్థలు ఉన్నాయి. అవన్నీ రెక్టిఫై చేయాలి. ఒకప్పుడు మన చీఫ్ మినిష్టర్‌గారే హెల్తు మినిష్టర్‌గా ఉన్నారు రిటైర్డ్ పీపుల్‌ను హెల్తు మినిష్టర్‌గాచేస్తే యిన్ అండ్ అవుట్ హి నోక్స్. అన్‌నోన్ పర్సన్స్‌ను తీసుకువస్తే వారికి ఏమి తెలుస్తుంది. ఆ సెక్రటరీస్, ఆ డాక్టర్స్, ఆ డైరక్టర్స్ యిచ్చే వాటిపైనే నడుస్తుంది డైరక్టర్ విషయంలో, పాయ్ విషయంలో నేను యిక్కడ తీసుకువచ్చాను. ప్రభుత్వం ఏమిచర్య తీసుకొన్నది అని అడుగుతున్నాను. కరప్షన్ విషయంలో చెపితే మేము పంపించి వేశాము, తరువాత కరప్షన్ డిపార్టుమెంట్ తీసుకుంటుంది అవి అన్నారు. ఈ విధంగా పనిష్ చేయకుండా ఉన్నట్లయితే యింక అఫిషియల్స్‌కు భయం ఏమి ఉంటుంది అని అడుగుతున్నాను. 50,000 టన్నుల బియ్యం బంగ్లాదేశ్‌కు యివ్వాలి అన్నారు. మంచి అయిడియా నాకుకూడ సంతోషం ఇక్కడవాళ్ళకు బియ్యం సరిపోతున్నదా ? కష్టపడి, దుక్కిదున్ని, వాని రక్తాన్ని భూమిలోపోసి వజ్రాలు పండించేటప్పుడు వాడికి అన్నం దొరుకుతున్నదా అని అడుగుతున్నాను. ఇక్కడ ఉండేవారికి, కష్టపడేవారికి అన్నందొరుకుతున్నదా ? ఈనాడు బంగ్లాదేశ్ విషయంలో మీరు కొట్లాడనారు. ఇక్కడ తెలంగాణగురించి 350 ప్రాణాలు పోతే కూడ ఇందిరాగాంధికి దయరాలేదు. ఇక్కడ ఉండే తెలంగాణా మంత్రులకు దయరాలేదు. శ్రీనివాసులు రెడ్డిగారు ఎంత వికారంగా చెప్పాడు అంటే నాకు బాగా తోచినది. ఈ మినిస్టర్స్ అంతా తెలంగాణ యాజిటేషన్‌లో పని చేసిన వారంతా పదవుల కొరకు చేశారని చెప్పారు. నాకు చాల బాధ కలిగించింది.

Sri M· Manik Rao :—If there is anything I am prepared to answer. It should not be a general complaint.

Smt. J. Eswari Bai :—I am very sorry. I have not taken his name· There are so many Telangana Ministers—not only ManikRao. నిన్న మినిష్టర్స్ ఎవరు లేరు. నిన్న విన్నట్లయితే........

శ్రీ ఎమ్. మానిక్‌రావు : — బరాబర్ జవాబు యిచ్చి ఉండేవాడిని.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—గుమ్మడికాయల దొంగ అంటే బుజాలు తడుముకున్నట్లుగా వుంది. నేను అందరినీ అంటున్నాను· 'Why should you take serious objection to it ? Mr. P· V· Narasimha Rao, Our Chief Minister is the Telangana Minisrer, Mr. Narasa Reddy is Telengana Minister. Why should you take serious objection ?' అధ్యక్షా, తెలంగాణా విషయంలో ఆయన నిన్న చెప్పినప్పుడు నాకు చాలా బాధకలిగింది. ఇందులోకి కాంగ్రెసువారు ప్రవేశించి ఈ యాజిటేషన్‌ను పాడుచేశారు. మంచిగా నడిచే యాజిటేషన్‌ను వారు పాడుచేశారు. అందులో అన్ని పొలిటికల్ పార్టీలూ పాల్గొన్నాయి. యస్.యస్.పి,

వున్నది ; రిపబ్లికన్ పార్టీ వున్నది. నేను పి. డి. యాక్టు క్రింద అరెస్టు అయినాను. తెలంగాణాకు ఎంతో అన్యాయం జరిగింది. తెలంగాణా వారికి జాబ్స్ దొరకడం లేదు ; తెలంగాణా ప్రాంతానికి అభివృద్ధి లేదు ; తెలంగాణాకు సంబంధించి 110 కోట్ల సర్‌ప్లస్ బడ్జెటు వున్నప్పటికీ కూడ తెలంగాణా వారు ఎన్నో బాధలుపడుతున్నారు. వారికి హాస్పిటల్స్ సరిగా లేవు, ఎలక్ట్రిసిటీలేదు; రోడ్లు సరిగా లేవు ; ప్రాజెక్టులు లేవు—దీనివల్లనే యాజిటేట్ చేశాము. పదమూడు సంవత్సరాలుగా అన్యాయం జరిగింది. ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడిన తరువాత, పదమూడు సంవత్సరాల తరువాత కూడ ఆంధ్ర, తెలంగాణా అనే మాట వచ్చిందంటే, తెలంగాణా ప్రాంతానికి యిన్ని సంవత్సరాలుగా అన్యాయం జరుగుతూ వచ్చిందంటే అందుకు ఆంధ్ర ప్రాంతపు మంత్రులు, తెలంగాణా ప్రాంతపు మంత్రులు కూడ బాధ్యత వహించవలసివుంటుందని మనవి చేస్తున్నాను. ఆయన ఏమిటన్నాడు ? బ్రహ్మానందరెడ్డిపోయి తెలంగాణా ముఖ్యమంత్రి వస్తే తెలంగాణాకు అభివృద్ధి జరుగుతుందన్నాడు. కాని బ్రహ్మానందరెడ్డిపోయి, తెలంగాణా ముఖ్యమంత్రి వచ్చిన తరువాత తెలంగాణా ప్రజలకు ఏమి జరిగిందని నేను అడుగుతున్నాను. తెలంగాణా ప్రాంతానికి ఏమి అభివృద్ధి జరిగిందని నేను అడుగుతున్నాను. కనీసం ఆంధ్ర ముఖ్యమంత్రి వుంటే మేము కొట్లాడి అడగడానికి అవకాశం వుండేది ; కాని, యీనాడు తెలంగాణా ముఖ్యమంత్రి వచ్చి చేస్తున్నదేమిటని అడుగుతున్నాను. ముల్కీ రూల్సు కొట్టి వేశారు ; దానికి సంబంధించి ఏమి అయిందని అడుగుతున్నాను. ఇంక, స్కూల్సులోను, కాలేజెస్‌లోను పిల్లలకు సీట్సుకు సంబంధించి అది కూడా కొట్టి వేయడం జరిగింది. దానిపై ప్రభుత్వం ఏమి యాక్షన్ తీసుకుంటున్నదని అడుగుతున్నాను. హైదరాబాద్‌లోని ముల్కీలకు ఫస్టు ప్రిఫరెన్స్ దొరుకుతున్నదా ?. అని నేను అడుగుతున్నాను. వీటన్నింటికీ సంబంధించి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకున్నదో, యికముందు తీసుకోబోతున్నదో కూడ మంత్రిగారు తమ రిప్లయ్‌లో చెప్పవలసి ఉంటుందని కూడ నేను కోరుతున్నాను.

ఇంక, ప్రాజెక్టుల విషయమున్నది. మేజర్ ప్రాజెక్టులు మీరు ఏమీ ఇవ్వలేదు. మైనర్ ప్రాజెక్టులు—హాండ్‌లూమ్ బోర్డు, లెదర్ ఇండస్ట్రి—ఇవి కూడా ప్రోగ్రెస్ కావడం లేదు. వీటివలన అనెంప్లాయ్‌మెంట్ ప్రాబ్లెం సాల్వ్ కావడానికి అవకాశమున్నది. మన పొరుగు రాష్ట్రాలైన మద్రాసులోను, మహారాష్ట్రలోను వారు ఏ విధంగా వీటిని అభివృద్ధి చేస్తున్నారో చూడండి. సెంటర్‌తో కొట్లాడి మేజర్ ఇండస్ట్రీస్ తీసుకురండి, ఇక్కడ వున్న అనెంప్లాయ్‌మెంట్ ప్రాబ్లెంను సాల్వ్ చేయ్యండి. ఇక్కడికి సెంట్రల్లి స్పాన్సర్డ్ ఇండస్ట్రీస్ వస్తున్నాయి. కాని, ఏమి లాభం ? ఎవడో పంజాబునుండి వస్తున్నాడు అక్కడ నుండి అన్‌స్కిల్డు మనుష్యులను తెచ్చుకుంటాడు; అలాగే మద్రాసు నుండి వస్తాడు, అక్కడనుండి స్కిల్డు అన్-స్కిల్డు మనుష్యులను తీసుకువస్తాడు. అక్కడ నాలికిమాత్రం ఉద్యోగాలు. వారు తాగేది యిక్కడి నీళ్ళే. వారు తినేది యిక్కడి అన్నమే. కాని, ఇక్కడి వారికి

మాత్రం ఏవిధంగాను లాభంలేకుండా వున్నాయి యీ వస్తున్న ఇండస్ట్రీస్. ఈ విషయాన్ని ఈ ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకోవలసివుంది. ఇంక, ప్రతి దానికీ డబ్బు లేదు డబ్బు లేదు అంటూ వుంటారు. డబ్బు మనకు ఎప్పుడు వస్తుంది ? అని నేను అడుగుతున్నాను. వున్న డబ్బుఅంతా కడుపులు నింపుకోవడానికి, ఎలవెన్సులకు, కార్ల మెయిన్‌టెనెన్స్‌కు: మినిస్టర్స్‌కే సరిపోతున్నది. యింక యీ కార్యక్రమాలకు ఎక్కడ నుండి తీసుకువస్తారు ? To-day we are going with a begging bowl to each country. Why should we go? ఇక్కడ మనదగ్గరవున్న రైతుకు ఏమి వనిముట్లుకావాలి; రైతు అవసరాలేమిటి? ఏమి యిస్తే వాడు ఎక్కువ వంటను వండిస్తాడు ? రైతు అవసరాలేమిటోచూసి అతనికి ఏమి కావాలో అందజేసినట్లయితే అతను సాధించే అధికోత్పత్తి వలన మనం తినడమేగాక, వేరే వారికి కూడా యిచ్చే అవకాశం ఉంటుందని కూడా గమనించాలి.

ఇంక, హాస్టల్స్ విషయమున్నది. హరిజన, గిరిజన, బాక్‌వర్డు, మైనారిటీస్ అంటారు. షెడ్యూల్డ్ కాస్ట్స్ వారికి మాత్రం హాస్టల్స్ వున్నాయి. ఆంధ్రలో ప్రైవేట్ హాస్టల్స్ ఎన్నో ఉన్నాయి. కాని, దటీజ్ లైక్ బిజినెస్. వాటిని గురించి చెప్పదలచుకోలేదు. కాని, గవర్నమెంట్ హాస్టల్స్ మాత్రం చాలా అధ్వాన్నంగా వున్నాయి. బాక్‌వర్డు-క్లాసెస్‌కు ఎందుకు హాస్టల్స్ ఏర్పాటు చేయగూడదు; మైనారిటీస్-ముస్లింమ్స్‌కు ఎందుకు హాస్టల్స్ ఏర్పాటు చేయగూడదు? అందరికీ హాస్టల్స్ ఉండాలి. ఆ విషయాన్ని కూడా నేను ప్రభుత్వ దృష్టికి తీసుకు వస్తున్నాను.

శ్రీ వై. వెంకటారావు :—అధ్యక్షా. ఈ బడ్జెట్ ఏ వర్గానికి కూడా తృప్తికరంగా లేదు. ఎవరూ కూడ సుఖప్రదమైన జీవితం సాగించడానికి వీలులేకుండా వుంది. బీదప్రజల జీవన పరిస్థితులు ఎంత దుర్భరంగా తయారయినవో మేము అనేకసార్లు యీ శాసనసభలో చెబుతూ వచ్చాము. మేము కొన్ని సూచనలు చేస్తూవచ్చినప్పటికీ కూడ, నిర్మాణాత్మకమైన విమర్శ చేసినప్పుడు కూడ, తప్పులు వుంటే దిద్దుకుందామనే ఆలోచన కూడ యీ ప్రభుత్వానికి ఉండదు. కాని, మా ఎకడమిక్ యింటరెస్టు కొరకు చెప్పకతప్పదని భావిస్తూ కొన్ని విషయాలు మనవిచేస్తాను. ముఖ్యంగా 'ప్రొడ్యూస్ మోర్' అని చెబుతున్నారు. అధికోత్పత్తి సాధించాలి. అధికోత్పత్తి సాధించడానికి ఏమి చేయాలని మాత్రం చూస్తే-యీ ప్రభుత్వ విధి విధానంలో చాలా లోపాలుఉన్నాయని చెప్పకతప్పదు. ఇరిగేషన్ ప్రాజెక్ట్సు వున్నాయి. ఇరిగేషన్ ప్రాజెక్ట్సుకు సంబంధించి బడ్జెట్‌లో కేటాయించిన డబ్బు చాలా తక్కువఅని, లేక అధికోత్పత్తి సాధించడానికి ఎంత అయితే అవసరమో-ఎలక్ట్రిసిటీకి మొదలయిన వాటికన్నింటికి-నిధులు చాలా తక్కువ కేటాయించారని చెప్పకతప్పదు. ఇంతకుముందు గౌరవసభ్యులు శ్రీరాములు గారు మాట్లాడుతూ ప్లాన్ ప్రొవిజన్స్—ఎంతెంత కేటాయించిందీ కూడ చెప్పారు. నాగార్జునసాగర్ అనండి, శ్రీశైలం ప్రాజెక్టు అనండి, 7 కోట్లు, 4 కోట్లు అంటే ఎప్పటికి ఈ ప్రాజెక్ట్సు పూర్తికావాలి ? వాటి ఫలితాలు ఎప్పుడు అనుభవించాలి?

ఫలితాలు రైతులకు కాకపోయినప్పటికి, కనీసం యింత పండించి దేశానికి ఆహారం అందించే శక్తి రైతుకు కలిగించే విధంగా నడుపుతున్నదా ప్రభుత్వం? అని నేను అడుగుతున్నాను. శ్రీశైలం ప్రాజెక్టు అట్లాగే ఉండిపోయింది; వంశధార ప్రాజెక్టు అంటే-మీగర్ ఎలాట్‌మెంట్-80 లక్షలు యిచ్చామన్నారు. అట్లాగే సోమశిల ప్రాజెక్టు; యిదేవిధంగా కొన్నింటికి టెక్నికల్ క్లియరెన్స్‌కు పోయినవి రావాలి అంటున్నారు. ఈ రెడ్‌టేప్ యిలా ఉండేది. కాబట్టి నేను మనవిచేసేదేమంటే-మా గుంటూరు జిల్లాలో గుంటూరు చానెల్ మొదలుపెట్టి దాదాపు పదెనిమిది సంవత్సరాలైంది; ఇదివరకు 19వ మైలువరకు త్రవ్వారు, మళ్ళీ 21వ మైలు నుంచి త్రవ్వారు. మొత్తం కాల్వ పూర్తి అయితే 27 వేల ఎకరాలు సాగు అవుతుంది. ఇప్పుడు ఆ రెండు మైళ్లు త్రవ్వని కారణంగా మొత్తం ప్రాజెక్టు పని అంతా ఆగిపోయి యింతవరకు సాగు లేదు; అంతకుముందు చెరువుల క్రింద సాగు అవుతున్నది కూడా తీరా యీ కాల్వ మధ్య పోయేటప్పటికి, చెరువుల క్రింద సాగు అయ్యే భూముల్లో కూడ సాగుకాని విధంగా ఉత్పత్తి కుంటుపడిందని మనవిచేస్తున్నాను. ఇటువంటి పది పర్సెంట్ మిగిలిపోయిన స్పిల్లోవర్ వర్క్స్ ఇమీడియేట్‌గా తీసుకుని చేస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మనవిచేస్తున్నాను. ఎన్నోసార్లు, పదేపదే చెబుతున్నప్పటికి కూడ, దీనిని తీసుకోలేదని మనవి చేస్తున్నాను. అట్లాగే నాగార్జునసాగర్ క్రింద ఎన్ని కోట్లు ఖర్చు పెట్టినప్పటికి, దానికి డ్రెయినేజ్ లేదు ముఖ్యంగా, బాపట్ల, తాలూకాలో అక్కడొక సరస్సులాగా తయారైంది. కొమ్మమూడ కెనాల్ ఎప్పుడో ఏర్పాటు చేసినా, ఎప్పుడు వర్షాలు కురిసినా అండర్ టన్నెల్స్ ద్వారా యీ నాగార్జునసాగర్ మురుగు అంతా పోయే పరిస్థితి ఏర్పడినది. దీనివలన, వారికి సౌకర్యం లేకపోగా అసౌకర్యం మాత్రం ఏర్పడి పొలాలన్నీ కాస్త వర్షం కురిసేటప్పటికి మునిగిపోతున్నాయి. అలాగే నల్లమల డ్రెయిన్. ఔట్‌లెట్ లేక అండర్ టన్నెల్స్ ద్వారా యిటువంటి పరిస్థితిఅంతా ఏర్పడుతున్నది. ఎన్నిసార్లు చెప్పినా ఆలోచిస్తున్నాం, ఎగ్జామిన్ చేస్తున్నాం అంటున్నారుతప్ప అక్కడి రైతుల కష్టసుఖాలను మాత్రం దృష్టిలోకి తీసుకోవడం లేదని చెబుతున్నాను. స్వరాజ్యం వచ్చినప్పుడు నాలుగుకోట్ల టన్నుల ఆహారం రైతు పండిస్తుంటే దేశంలో యీనాడు ప్రభుత్వంయొక్క ప్రోత్సాహం లేకపోయినప్పటికి, పదిన్నర కోట్ల టన్నులు పండిస్తున్నాడు; ఎటువంటి సౌకర్యాలు, సదుపాయాలు కల్పించకుండా, యిప్పుడు పండిస్తున్నదానికి మరొక ఐదు కోట్ల టన్నులు ఆహారం అదనంగా పండించే అవకాశాన్ని కల్పించకుండా, యీ విధంగా ప్రభుత్వం ప్రవర్తించడం బాగాలేదని మనవి చేస్తున్నాను. అంతేకాదు. రైతులకు మెయిన్‌టెనెన్స్ చార్జెస్ అని ఎకరానికి నాలుగు రూపాయలు యిస్తారు—యాన్యువల్ రిపేర్స్ క్రింద. ఇది ఎప్పుడో ఏర్పాటు చేసినది, ఇప్పుడు నాలుగు రూపాయలనుండి ఆరు రూపాయలు చేశారుగాని, యింతవరకు ఆరు రూపాయలు యివ్వడం లేదు. అలాగే కొన్ని ప్రాబ్లెం చానెల్స్ వున్నాయి. టెయిలెండ్‌లో రైతులకు నీళ్ళు ఎక్కవు. అడిగితే మాకు లేవు అంటారు. రైతాంగం యీ విధంగా ఎన్ని కష్టాలు పడుతున్నదో ఎన్నోసార్లు చెప్పాము. కాని, ప్రభుత్వం

మాత్రం పట్టించుకోవడం లేదు. ఇటువంటి పరిస్థితులలో సీలింగు ప్రవేశపెట్టారు. సీలింగు వల్ల ఉత్పత్తి పెరుగుతుందా? లాండ్ రిఫార్మ్స్‌కు మేము అబ్జెక్షన్ పెట్టే మనుషులం కాదు. రాడికల్ లాండ్ రిఫార్మ్స్ తీసుకురావాలి. నేను మనవి చేసేదేమంటే-- పెద్ద పెద్ద పారిశ్రామిక వేత్తలనేకమంది వున్నారు; నెలకు నాలుగువేలు, అయిదువేలు తీసుకుంటున్నటువంటివారు; ఒక ఉదాహరణ చెబుతాను — రివర్ వాటర్ డిస్‌ప్యూట్‌పై ఆర్గుమెంటు చెప్పడానికి ఢిల్లీ వెళ్ళిన అడ్వొకేట్ జనరల్‌గారికి ఎంత యిచ్చారమో మీకు తెలుసు. రోజుకు పదిహేనువందల రూపాయలు యిచ్చి ఎయిర్ ఫ్లయిట్, అక్కడ ఎయిర్ కండిషన్డు రూమ్స్‌లో వుంటూ, రోజుకు 1,500 రూపాయలు యిచ్చారు. మరి, రైతు ఎట్లా బ్రతకాలి? వారి పిల్లలుకూడా చదువుకోవాలా, అక్కరలేదా? అదికూడా ఆలోచించవలసిన పరిస్థితి వున్నదని మనవిజేస్తున్నాను. ఎలియనేషన్ను ప్రొహిబిట్ చేశారు. రైతుకు పరపతి ఎట్లా వుంటుంది? చిన్న రైతులకు బ్యాంకులు ఎడ్వాన్సు చేస్తున్నాయి అంటున్నారు. రైతాంగంలో స్మాల్ ఫార్మర్సు, మార్జినల్ ఫార్మర్సు 90 శాతం వున్నారు. నేను బ్యాంక్ ఆఫ్ ఇండియా కొన్ని బ్రాంచీలకు లీగల్ ఎడ్వయిజరుగా ఉంటూన్నాను. బ్యాంకులు అప్పులు యిస్తున్నాయని ప్రభుత్వంవారు చెబుతున్నారు కానీ, అక్కడ సెంట్రలు ఆఫీసునుంచి మాకు ఏమీ రాలేదు, సీలింగ్సు బిల్లు విషయం తేలేవరకు మేము డబ్బు యివ్వము అంటున్నారు. రూరల్ ఇండెటుడ్‌నెస్ ఎంత వుందో నేను వేరే చెప్పవలసిన పని లేదు. సుమారు 70 పర్సెంటు వరకూ ఉన్నది. ఇప్పుడు కాస్తా కూస్తో వున్నవారు డబ్బు యివ్వను అంటున్నారు. ఈ పరిస్థితులలో పంటలు ఎట్లా పండించాలి? అప్పులు చేసుకుని బిడ్డల వివాహం చేసుకొనే రైతాంగం—వివాహాలు ఆగిపోయిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఇప్పుడు రైతాంగం యితరులకు బాకీ ఉన్నారు. ఆ బాకీలు సీలింగ్సును సర్‌కంవెంట్ చేయడానికి సృష్టించారని అవతలిప్రక్కవారు చెప్పవచ్చు. కానీ, జన్యుయిన్ డెట్స్ వున్నవాటికి ప్రొవిజను చూపించాలికదా. చిన్న చిన్న రైతాంగం ఇతర అవసరాలకోసం యితరులకు భూములు అమ్మకునేవి వున్నాయి. అవతలివారు కొనుక్కోడానికి సందేహిస్తున్నారు. కాంట్రాక్టులో వున్నవి అమలు జరగాలా లేదా? ఇవన్నీ స్థంభించిపోయినందువల్ల రూరల్ ఎకానమీ డిస్టర్బ్ అయిపోయింది. ఇన్‌కం బేస్‌గా తీసుకొని సీలింగ్సు పెట్టాలి. అట్లా అయితే ఎవరికీ ఆవేదన లేదు. ప్రభుత్వ ఫారమ్సు ఉన్నాయి కదా. వాటిలో మేలు రకమైన విత్తనాలు దొరుకుతాయి. సకాలంలో మంచి ఎరువులు వేస్తారు, అగ్రికల్చరు డిమాన్‌స్ట్రేటర్సు వుండి సక్రమంగా సలహాలిస్తూ ఉంటారు. అటువంటిచోట్ల ఖర్చులు పోను ఎంత మిగులుతుందో అది చూచి దాని ప్రకారం సీలింగు పెట్టితే. ఖర్చులుపోను ఎంత మిగులుతుందో అదిచూచి దాని ప్రకారం సీలింగు పెట్టితే. బాగుంటుంది. ఆ సీలింగు సమాజంలోని అన్నివర్గాలకూ—పారిశ్రామికవేత్తలకూ పెద్ద పెద్ద జీతాలు తీసుకొనేవారికీ—పెట్టాలని మేము అడుగుతున్నాము కానీ అసలు వద్దని మేము అనడంలేదు. కానీ యివన్నీ దృష్టిలో వుంచుకుని చేయాలి. ఇప్పటికే రూరల్ ఎకానమీ డిస్ట్రబ్ అయిపోయింది, యిది మరింతగా డిస్ట్రబ్

అయిపోయి అధికోత్పత్తి కాదుగదా, అసలు ఉత్పత్తే లేని పరిస్థితి ఏర్పడుతుంది. ఎరువులు కొనుక్కునే శక్తి లేక చేలు ముక్కుపెట్టి పండినంతవరకే పండించుకుందాములే అనే స్థితికి దిగజారిపోయారు రైతులు. మనకు 40 కోట్ల డిఫిసిట్ బడ్జెటు వున్నది. నిత్య జీవితావసర వస్తువుల ధరలు పెరిగిపోతున్న విషయం ఆర్థిక మంత్రిగారికి అర్థమైనదో లేదో కానీ ప్రతిరోజూకూడా చక్కెర, కిరోసిను బ్లాకులో తప్ప దొరకని పరిస్థితి ఉన్నది. ఈనాడు సర్కారు జిల్లాలలో బస్తా 70 రూపాయలకు అమ్ముతోంది. పేద ప్రజానీకం, వ్యవసాయకూలీలు బ్రతకడం ఎట్లా? ఫెయిర్ ప్రైస్ షాపు యింతవరకూ ఓపెన్ చేయలేదు. బస్సు చార్జీలు పెంచారు. ఒక స్టేజి నుంచి యింకొక స్టేజికి పది పైసలు పెంచారు. కానీ సిటీలలో వున్న వారికి పెంచలేదు. పల్లెటూరివారికే యీ రేట్సు ఎందుకు పెంచాలి? ఎలక్ట్రిసిటీ రేట్సుకూడా పెంచారు. బంగళాదేశ్‌కు ఎప్పుడో ఇద్దామనుకుంటున్నాము, యిచ్చాము, బాగానే ఉంది. బంగళాదేశ్ — రెఫ్యూజీ రిలీఫ్ గురించి అదనంగా పదిపైసలు చెల్లిస్తున్నాము. దానిని యిప్పుడైనా ఆపేస్తే కొంత వీలుగా ఉంటుంది. వేస్ అండ్ మీన్స్ పొజిషను బాగాలేదు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే పరిస్థితి లేదని చెబుతున్నాను. సేల్సు టాక్సు ఎరియర్సు ఉన్నాయి. అవి వసూలు చేయాలి. ఇవేజన్సు ఆపాలి. ఎక్సైజు టాక్సు యివేజన్సు ఆపాలి. చిన్న చిన్న రైతులు డ్రెయినేజి సెస్సు ఏ పాయింట్ ఆఫ్ హెరాస్‌మెంటుతో వసూలు చేస్తున్నారో మనకు తెలియనిది కాదు. డ్రెయిన్సును ఎఫెక్టివ్‌గా క్లీనప్ చేసి రైతాంగానికి ఉపయోగపడేటట్లు చేస్తే సంతోషమే. కాని విపరీతమైన హెరాస్‌మెంటుతో వసూలుచేసి యింతవరకూ ఏమీ తీసుకోలేదు. లాండు ఎక్విజిషనలో తీసుకున్న భూమికి కూడా యింతవరకు డబ్బు చెల్లించలేదు. ఒక రైతుకు ఎకరం భూమి వుంటే 70 సెంట్సు డ్రైయినేజిక్రింద పోయింది. డబ్బు అడుగుతుంటే యిదిగో యిస్తాము, అదిగో యిస్తాము అంటారు. కలెక్టరుకు రిప్రజెంటు చేశాము, అసెంబ్లిలో చెప్పాము లాండు ఎక్విజిషను డబ్బు యివ్వకపోగా గవర్నమెంటు తీసుకున్న 70 సెంట్సుకు కూడా డ్రెయినేజి సెస్సు వసూలు చేయడం, లాండు రెవిన్యూ కూడా వసూలు చేయడం జరుగుతోంది. రైతులు దగ్గర వసూలు చేస్తున్న డబ్బుకు తగిన విధంగా వారికి తిరిగి సౌకర్యాలు రావడం లేదు. ఎలక్ట్రిసిటీ ఎరియర్సు ఎన్ని ఉన్నాయో తెలియనిది కాదు. గరివిడీలో ఫెరో మాంగనీసు — కోట్ల ఎరియర్సు వుంటే వారిని ముట్టుకోరు. వారిని ముట్టుకుంటే ఎలక్షనులకు చందా లివ్వరని కాబోలు. చిన్న రైతులు కట్టకపోతే పశువులను, యిళ్ళను జప్తు చేస్తారని థ్రెటెన్ చేస్తున్నారు. ఇటువంటివి ఆపాలని మనవి చేస్తున్నాను. తెలంగాణాకు రీజనలు కమిటీ ఉన్నది. ప్రాంతీయ అసమానతలు తొలగించవలసినదే. ఇందులో భేదాభిప్రాయాలు ఉండవు. రాయలసీమకు డెవలప్‌మెంటు బోర్డు ఉండదు. కోస్తా జిల్లాలు అంతా డెవలప్ అయి వున్నాయని అనుకోవడం పొరపాటు. భగవంతరావుగారు కోస్తా జిల్లానుంచి వచ్చినవారు. అందులో వెనుకబడిన అనేక పోకెట్స్ ఉన్నాయి. గుంటూరు జిల్లా తీసుకుంటే వినుకొండ

చాలా బాక్‌వర్డ్ ఏరియా. అటువంటి కోస్టల్ జిల్లాలకు డెవలప్‌మెంటు బోర్డు పెట్టాలని కోరుతున్నారు. అసమానతలు తొలగించాలని, ఆ ప్రాంతాన్నికూడా డెవలప్ చేస్తారని ఆశిస్తున్నాను.

నిరుద్యోగ సమస్య ఉన్నది. ఇది చాలా తీవ్రంగా ఉన్నది. 31-12-71 నాటి పరిస్థితి చూస్తే దేశంలో దాదాపు 23 వేల మంది నిరుద్యోగులుగా వుంటే ఆంధ్రలో 1,900 మంది ఇంజనీరింగు గ్రాడ్యుయేట్సు, 1,400 మంది మెడికల్ గ్రాడ్యుయేట్స్ వున్నారు. వారికి ఎంప్లాయిమెంట్ ప్రొవైడ్ చేస్తారా? టైర్సు ఫ్యాక్టరీ గుంటూరు జిల్లాకు యిస్తాము అంటున్నారు. ఆంధ్ర రాష్ట్రంలో యింకా పరిశ్రమలు పెడతామంటున్నారు. అవన్నీ వస్తే నిరుద్యోగ సమస్య నివారణ కావడానికి అవకాశం ఉంటుందని సూచిస్తున్నాను. ఇవన్నీ ఆర్థిక మంత్రిగారు శ్రద్ధగా విన్నట్లు కనిపిస్తున్నారు. కానీ ప్రభుత్వ దృష్టికి తెచ్చి అమలు చేయడానికి కూడా ప్రయత్నం చేయాలని కోరుతూ నేను సెలవు తీసు కొంటున్నాను.

శ్రీమతి బి. కళావతి (మాడుగల) :— అధ్యక్షా గౌరవనీయ ఆర్థిక మంత్రి గారు ప్రవేశపెట్టిన యీ బడ్జటును నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. ఈ బడ్జటుమ నేను ప్రత్యేకం వెనుకబడిన తరగతులు, హరిజనులు, గిరిజనులు మున్నగు వారి సౌకర్యాలకు కావలసిన ప్రణాళికలతో కూడుకున్న బడ్జటుగా భావిస్తున్నాను, రహదారి సౌకర్యాలు. నీటిపారుదల సౌకర్యం వీటన్నిటికి అవకాశాలు కల బడ్జటు యిది. ఇటువంటి బడ్జటును వారు ప్రవేశపెట్టినందుకు హృదయపూర్వకంగా సంతోషిస్తూ నేను కొన్ని విషయాలను మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తేవాలనుకుంటున్నాను.

ఈ బడ్జటులో డ్రాటు కండిషన్సు గురించి చెప్పారు. డ్రాటు ఎఫెక్టెడ్ ప్రాంతాలలో కొన్ని జిల్లాలను యింక్లూడ్ చేశారు. యింక్లూడ్ చేసిన జిల్లాలలో చిత్తూరు, కడప అనంతపురం జిల్లాలు ఉన్నాయి. విశాఖపట్టణం జిల్లాను యింక్లూడ్ చేయలేదు. ఏ బేసిస్‌మీద డ్రాటు కండిషన్సువున్న జిల్లాలుగా నిర్ణయించారో నాకు అర్థం కావడంలేదు. విశాఖపట్టణం జిల్లా కూడా డ్రాటు కండిషన్సుతో కూడుకొని ఉన్నదే. అక్కడ ఎటువంటి నీటి సదుపాయమూ లేదు. 365 రోజులూ ప్రవహించే జీవ నదులుకూడా లేవని చెప్పడానికి నేను చింతిస్తున్నాను. విశాఖపట్టణం జిల్లాలో, ప్రత్యేకించి మా మాడుగుల నియోజక వర్గంలో, ఎటువంటు నీటి సదుపాయాలులేవు. కొండ దరినివున్న ప్రాంతం. అక్కడ గిరిజనులున్నారు. వారికి ఎటువంటి సదుపాయాలు కలిగించడంలేదని మరొకసారి చెబుతున్నాను. అక్కడ ఒకేనది, శారదా నది ఉన్నది. దానిపై ఎటువంటి ఆనకట్ట కాని రిజర్వాయరు కాని లేదు. ఆనండేలు డాము అక్కడ ఉండేది. దానినిబట్టి కొంత ఇరిగేషను జరిగేదని భావిస్తున్నాను. అది ఎప్పుడో పడిపోయింది. దీనిని పునరుద్ధరించడం కాని మరొకటి కట్టడం కాని చేయలేదు. అక్కడ రైవాడ రిజర్వాయరు కట్టడానికి కొంత డబ్బు ఎలాట్ చేయాలని

కోరుతున్నాను. అప్పుడే క్షామ నివారణ కాగలదు. ఇటువంటి క్షామములుంటే మన ప్రభుత్వానికి క్షేమం కాదని భావిస్తున్నాను. అక్కడ నీటి సదుపాయం కలిగించి ప్రజలకు లేబరుకు పర్మనెంటు ఎసెట్ కలిగించాలని అది ప్రభుత్వ బాధ్యత అని నేను మరొకసారి మనవిచేస్తున్నాను. కరువు గురించి నాలుగు సంవత్సరాలలో 10 కోట్ల రూపాయిలు శాంక్షన్ చేసారు. ఆ డబ్బు క్షామ నివారణకు బొత్తిగా సరిపోదు. మా విశాఖపట్టణం జిల్లా మొత్తానికి క్షామ నివారణకు సదుపాయాలు కలుగచేయాలని ఆర్థిక మంత్రిగారిని కోరుతున్నాను. మన రాష్ట్రంలోనే కాక దేశం మొత్తంలో ఇప్పుడు నిరుద్యోగ సమస్య చాలా తీవ్రంగావున్న సంగతి మీకు తెలుసు జనాభా పెరిగిపోతోంది. 1970-71 లో 25,364 ఉద్యోగాలు ఇవ్వగలిగితే 1971-72 లో 22,501 ఉద్యోగాలు మాత్రమే ఇవ్వగలిగినారు. ఈ విధంగా ఉద్యోగాలు కల్పించడంకూడా తగ్గిపోతున్నది. రిజిస్ట్రేషను చేసుకున్న నిరుద్యోగులు 1970-71 లో 3.17 లక్షలైతే 1971-72 లో 3.48 లక్షల మంది రిజిష్టర్ చేసుకున్నారు. అంటే రిజిష్టర్ చేసుకున్న వారి సంఖ్య ఎక్కువ అవుతుంటే ఉద్యోగాలు పొందిన వారి సంఖ్య తగ్గిపోతున్నది. ప్రజలలో నిరాశ, నిస్పృహా పెరిగిపోతున్నది. నిరుద్యోగం దావానలం మాదిరి పెరుగుతుందని అనుకుంటున్నాను. దీనిని గురించి తీవ్రంగా ఆలోచించాలని ప్రభుత్వాని కోరుతున్నాను. మధ్య తరగతి కుటుంబీకులు, వ్యవసాయదారులు ఉన్న ఆస్తులను అమ్మి బిడ్డల చదువుకు పెడుతున్నారు. ఉన్నది పోతోంది. ఉద్యోగం రావడంలేదు. అటువంటప్పుడు ప్రభుత్వంపై నమ్మకం సన్నగిల్లి పోతుంది అనడంలో సందేహంలేదు. మరొక ప్రక్క ధరలు పెరిగి పోతున్నాయి. 1970-71 లో పాడి ఖరీదు రూ. 69.72 లుంటే 1971-72లో రూ. 81.34లు ఉంది. ఈ విధంగా ధరలు పెరిగిపోతుంటే ఎన్ని ప్రణాళికలు వేసినా ఎన్ని ప్రాజెక్టులు కట్టినా ప్రయోజనం ఉండదు కాబట్టి ధరలను అదుపులో పెట్టే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలి. మిలిగిన వాటికి ఎక్కువ ఇంపార్టెన్స్ ఇవ్వకూడదు. హైదరాబాదు, విశాఖపట్టణం వంటి పట్టణాలలో సగటు మానవుడు జీవించడమే కష్టం అయిపోతున్నది. 1971 ఏప్రిలులో 178 పాయింట్లు ఉంటే 1972 ఫిబ్రవరిలో 187 పాయింట్లకు పెరిగి పోయింది. ధరలు ఆకాశాన్ని అంటుకుపోతుంటే సగటు మానవుడు ధరలను చేరుకోలేని పరిస్థితిలో ఉంటున్నాడు. పోనీ ప్రొడక్షన్ ఇంక్రీజ్ అవుతున్నదా అంటే లేదు. ఉన్న ప్రొడక్షన్ కంటె తక్కువ చేస్తున్నాము. 1970-71లో 47.9 లక్షల టన్నులు ఉత్పత్తి ఐతే 1971-72లో 41.2 లక్షల టన్నుల ఉత్పత్తి అని ఎస్టిమేట్ చేయబడింది. ఇది చింతించవలసిన విషయం. ధరలు పెరిగి పోతున్నాయి. ఉద్యోగాలు రావు. ప్రజలకు ఏ విధమైన నమ్మకం మనమీద ఉంటుందో అర్థం కావడం లేదు. రు. 258.28 కోట్లు ఉండే మన పబ్లిక్ డెట్ 197-73 కు 357.62 కోట్లు అవుతున్నదని చెప్పారు. సెంట్రల్ లోన్స్ తీసుకుంటే రూ. 663.78 కోట్లు అని చెప్పారు. మన బడ్జెటు మాత్రం 350 కోట్లకే ఉంది. ఇందులో డెట్ సర్వీసెస్ క్రింద పదవ వంతు, రూ. 48.85 కోట్లు అవుతున్నది. మిగిలినది మనకు ఏ విధంగాను సరిపోవడం లేదు. ధరలు

పెరగడం, జనాభా పెరగడం చాలా పెద్ద సమస్యగా భావిస్తున్నాను 350 కోట్లతో బడ్జెటును నిర్వహించాలంటే చాలా కష్టం. దీనికి తగిన చర్చ, ఆలోచన కావాలి. స్టేటు ఫైనాన్సెస్ పైనే ఆధారపడకుండా కేంద్రంనుంచి కూడా గ్రాంట్లు వచ్చే విధానం ఆలోచించాలి. భారీ పరిశ్రమలకు సెంటరునుంచి లోన్స్ వచ్చేవిధానం ఆలోచించాలి. మన రాష్ట్రంలో అనేకమైన భారీ పరిశ్రమలు పెట్టుకోడానికి అవకాశం ఉంది. అందుకు అనుకూలమైన వాతావరణం ఉంది. ఈ మధ్య థర్మల్ పవర్ స్టేషన్ ఇనాగరేషన్ జరిగినప్పుడు కె.యల్. రావుగారు వచ్చారు. ఆయన పవర్ జనరేషన్ సెంట్రల్ సెక్టారులో టేకప్ చేసే విధానం ఉందని చెప్పారు. దానిని మనం ఉపయోగించుకుని మన సమస్యలు తీరే విధంగా గట్టి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. నాగార్జున సాగర్, పోచంపాడు, శ్రీశైలంవంటి చాలా పెద్ద ప్రాజెక్టులు మనకు ఉన్నాయి. రెండవ ప్రణాళికలో 561.6 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే అందులో 103 కోట్లు నాగార్జునసాగరుకు ఖర్చు ఐనది. అట్లాగే పోచంపాడు, శ్రీశైలం ప్రాజెక్టులకు కూడా ఎక్కువ ఖర్చు చేయవలసి వస్తున్నది. మొత్తంలో 25 పర్సెంటు ఇటువంటి ప్రాజెక్టులకు ఖర్చు చేస్తే మిగతా విషయాలపై ఖర్చు చేయడానికి ఏమీ మిగలడం లేదు. వెంటనే మనకు రిలీఫ్ ఇవ్వకుండా ఉండే ప్రాజెక్టులమీద ఎక్కువ డబ్బు ఖర్చు చేస్తే తక్కిన సోషల్ సర్వీసెస్‌కు, అంటే విద్య, వైద్యం, పబ్లిక్ హెల్త్ వెనుకబడిన వర్గాల సంక్షేమం వంటి వాటికి ఏమీ చేయలేకపోవడంవల్ల ఆ సర్వీసెస్ సఫర్ అవుతున్నాయి. కొద్దిగా కొద్దిగా చేయడం వల్ల ఆ ప్రాజెక్టులు కూడా చాలా ఆలస్యం అవుతున్నాయి. అవి పూర్తి అయి రిటర్న్ వచ్చేసరికి చాలా ఆలస్యం అవుతోంది. మనకు 2 పర్సెంటు రిటర్న్ వస్తే కేంద్ర ప్రభుత్వానికి మనం నాయిగున్నర పర్సెంటు చొప్పున తీర్చవలసి వస్తున్నది. ఈ రీతిగా ఎన్నాళ్ళకు అప్పు తీర్చగలుగుతాము? మొదటి రెండు ప్రణాళికలలోను కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రంలో ఎక్కువగా ఖర్చు చేయడానికి ప్రయత్నం చేయలేదని చింతిస్తున్నాను. రెండవ ప్రణాళికలో 871 కోట్లు ఖర్చు చేసారు. అందులో షిప్ యార్డుకు 6 3 కోట్లు ఇచ్చారు. అంటే 1 పర్సెంటు కంటెకూడా తక్కువ మన రాష్ట్రానికి ఇచ్చారన్నమాట. ఆ విషయం ఎవరూ అడగలేదు. ఈ విషయం మనం కేంద్ర ప్రభుత్వాన్ని గట్టిగా అడిగి ఎక్కువ డబ్బు తెచ్చుకోవాలని కోరుతున్నాను. జనాభా దామాషానుబట్టి చూస్తే మన రాష్ట్రంలో ఆనాడు 71.4 కోట్లు ఖర్చు చేయవలసి ఉంది. ఖర్చు చేసినది 6.3 కోట్లు మాత్రమే. మూడవ ప్రణాళిక మొత్తం 1,564 కోట్లు ఐతే మన గురించి ఖర్చు చేసినది 76.5 కోట్లు మాత్రమే. జనాభా దామాషాను బట్టి చూస్తే అప్పుడు కూడా మనకు 128.2 కోట్లు రావలసి ఉంది. అప్పుడు కూడా సరైన న్యాయం జరగలేదు. అందుచేత ఈసారైనా ఆర్థిక మంత్రిగారు మనకు న్యాయం చేకూర్చే విధంగా చూడాలని కోరుతున్నాను. స్టేటు లెవెలులో తీసుకోడానికి ఇవి చిన్న పరిశ్రమలు కావు. సెంట్రల్ సెక్టారునుంచి ఎక్కువ సహాయం తీసుకోవాలని కోరుతున్నాను. విశాఖపట్టణంలో పెట్టవలసిన పరిశ్రమల గురించి

అందరికి తెలుసును. స్టీలు ప్లాంటు గురించి ఎప్పుడో అనుకున్నారు. పునాదిరాయి వేసారు. అట్లాగే ఉండి పోయింది, ముందుకు జరుగలేదు. మైసూరు, మద్రాసు రాష్ట్రాలు ఎంతో ముందుకు పోతున్నాయి. మనం ఇట్లాగే ఉండిపోతున్నాము. అక్కడ స్థలం ఉంది, పవర్ ఉంది, కావలసిన రా మెటీరియల్ ఉంది. లాండ్ ఎవరు ఎక్వైర్ చేయాలి అనేది సమస్యగా ఐనట్లు తెలుస్తున్నది. దీనిని తొందరగా పరిష్కారం చేసుకుని ముందుకు పోయినప్పుడే కదా ఏదైనా ప్రయోజనం? జింక్ స్మెల్టింగ్ ప్లాంట్ విషయంలో కూడా ఇన్వెస్టిగేషన్ జరిగింది, స్థలం బాగుంటుంది అన్ని సదుపాయాలు ఉన్నాయి అనుకోవడం జరిగింది. ఇవన్నీ మరచిపోతున్నారు. ఇటువంటివి పెట్టినప్పుడు నిరుద్యోగం ఉండదు. అందుకు కేంద్ర సహాయం తీసుకోవాలని కోరుతున్నాను, మనకు 660 మైళ్ల కోస్టు లైన్ ఉంది. దీనిని మనం పూర్తిగా ఉపయోగపరచుకోలేకపోతున్నామంటే బాధగా ఉంది. ఆర్థిక మంత్రిగారు కేంద్రం దృష్టికి తీసుకువెళ్ళి తగిన న్యాయం చేకూర్చాలని కోరుతున్నాను. ఫిషింగ్ కార్పొరేషన్ ఏర్పరచాలని కోరుతున్నాను. ఇవే కాకుండా స్టేటు లెవెలులో మొత్తంలో పెట్టవలసిన ఎన్నో పెద్ద పెద్ద పరిశ్రమలున్నాయి. వాటన్నిటి గురించి కూడా ఆలోచించాలని నేను కోరుతున్నాను. ఎప్పుడూ కొన్ని ప్రాజెక్ట్సు తీసుకుని మధ్యలో వదిలేస్తున్నారు. న్యూక్లియర్ పవర్ స్టేషను ఉంది. దాని యిన్వెస్టిగేషను జరిగింది. సోమశిల దగ్గర, శ్రీశైలం దగ్గర ఉన్న ప్రదేశం బాగుంటుందని అన్నారు. ప్రస్తుతం విద్యుచ్ఛక్తి కొఱత ఉంది. దాని దృష్ట్యా కూడా న్యూక్లియర్ పవర్ స్టేషన్ చాలా ముఖ్యం. పవరు లేక ఇండస్ట్రీస్ మూలపడతాయి. ఇండస్ట్రీస్ లేకపోతే అనెంప్లాయిమెంటు తగ్గించడానికి అవకాశాలుండవు. ఎందుకు ఈ విధముగా నెగ్లెక్టు చేస్తున్నామో నాకు అర్థం కావడం లేదు. నేను ముగించే ముందు ఒక విషయం మనవి చేస్తున్నాను. వచ్చినటువంటి యిండస్ట్రీస్‌లో 90 శాతము యితర రాష్ట్రాలవారిని వేస్తున్నారు. అదే క్వాలిఫికేషను ఉన్నవారు రాష్ట్రంలో ఉన్నప్పటికి బయటి రాష్ట్రాల వారిని వేస్తున్నారు. ఆ జిల్లా వారికి అమలు రావడంలేదు. కాబట్టి యికముందు ఎక్కడయితే ఇండస్ట్రీ పెడతారో అక్కడ క్వాలిఫికేషన్ ఉన్నవారుంటే ఆ జిల్లావారికి తరువాత మన రాష్ట్రం వారికి ప్రిఫరెన్సు యిచ్చి యింకా ఏమన్నా మిగిలితేనే మిగతా రాష్ట్రాలవారికి యివ్వవచ్చును ఆ విధముగా చేయాలని కోరుతూ ఈ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. సోమశేఖర్ (హిందూపురం):—అధ్యక్షా, ఆర్థిక శాఖామాత్యులు ప్రవేశపెట్టిన బడ్జెటును బలపరుస్తూ కొన్ని విషయాలు చెప్పదలచుకున్నాను. పవరు, యిరిగేషను, యివి ముఖ్యమైన విషయాలు. ఈ రెండింటిలో 10 కోట్ల రూపాయలు కోత పెట్టినప్పుడు ప్రక్క రాష్ట్రాలు బాగా అభివృద్ధి అవుతున్న సందర్భంలో వారు యిరిగేషను పవరు ప్రాజెక్ట్సు యింప్రూవ్ చేసుకుని యిండస్ట్రీస్ పెట్టుకుంటున్న సందర్భంలో మనం పవరు లేక కట్ చేసుకునే

పరిస్థితిలో ఉండడం శోచనీయమైన విషయం. ఇండస్ట్రీ విషయంలో ఏ పరిశ్రమ వచ్చినా హైదరాబాదులోనూ. విశాఖపట్టణంలోనూ పెడుతున్నారు. ట్రాక్టరు ప్లాంటు రాయలసీమలో పెడతారని రాయలసీమ బోర్డులో ప్లాను ఉంది. కాని అప్పుడే అది హైదరాబాదులో పెడతారని పేపరులో వచ్చింది. రాయలసీమలో ఏ ఒక్క ఇండస్ట్రీ కూడా లేదు. ఆ పరిస్థితులలో ట్రాక్టరు ప్లాంటు కూడా మరల హైదరాబాదులో పెడతారనడం చాలా విచారకరం. వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలో పెట్టకుండా హైదరాబాదులో పెట్టడం చాలా శోచనీయం, ట్రాక్టరు ప్లాంటును మళ్ళా రాయలసీమలో పెట్టాలని కోరుతున్నాను. రైల్వేస్ విషయంలో చూసుకుంటే తెలంగాణాలోను సర్కార్సులోను పెడుతున్నారు. రాయలసీమలో 20 సంవత్సరాలుగా ఒక యించికూడా పొడిగించలేదు. ఈ స్కీము చేర్చలేదు. అట్‌లీస్ట్ ఇప్పుడు చేర్చి సర్వే చేయిస్తే 5 సంవత్సరాలకు వస్తుంది. ఇప్పుడైనా రైల్వే లైన్ చేర్చవలసినదిగా కోరుతున్నాను. లంచగొండితనం నిర్మూలించడానికి యాంటీ కరప్షన్ పెట్టినారు. యాంటి కరప్షను డిపార్టుమెంటుకు పోలీసు డిపార్టుమెంటునుంచి బదిలీ చేస్తున్నారు. పోలీసు డిపార్టుమెంటు లంచగొండితనంతో నిండి ఉన్నది. అటువంటివారిని యాంటి కరప్షన్ డిపార్టుమెంటులో వేస్తే అదికూడా అంతే అవుతుంది. కాబట్టిస్పెషల్‌గా ఐ. ఏ. ఎస్ ఆఫీసర్సును కలెక్టర్సుగా వేస్తున్నట్లుగా సెపరేటుగా వేస్తే దానిలో కార్యక్రమాలు సక్రమంగా జరుగుతాయని మనవి చేస్తున్నాను. ప్రతి సంవత్సరం పరిపాలనలో సిబ్బంది పెరుగుతున్నది, పరిపాలనలో పస తగ్గుతున్నది, ప్రజలలో అశాంతి పెరుగుతున్నది. బ్యాంకు నేషనలైజేషను సందర్భంలో 150 డెవలప్‌మెంటు ఆఫీసులను ఓపెన్ చేయాలని చవన్‌గారు ప్రకటించి ఒక సంవత్సరం మూడు మాసాలైనది. మన రాష్ట్రంలో 20 ఆఫీసులు ఓపెన్ చేయవలసి ఉండగా 3 మాత్రమే ఓపెన్ చేశారు. ప్రతి తాలూకాకు ఒకటైనా ఓపెన్‌చేస్తే 50 మైళ్ల ఏరియాస్‌కు అప్పులు యివ్వడానికి అవకాశం ఉంటుంది. ప్రతి 5 వేల మందికి ఒక బ్రాంచ్ ఓపెన్ చేస్తే బాగుంటుంది. దీని గురించి స్టేటు బ్యాంకు ఆఫ్ ఇండియాను అడగవలసి ఉంటుంది. దీని గురించి అసెంబ్లీ నుంచి ఒక కమిటీవేసి కష్ట సుఖాలు తెలుసుకోవాలి. దీనికి సంబంధించిన అధికారులతో శాసన సభ్యులతో ఒక కమిటీ ఏర్పాటుచేస్తే బాగుంటుంది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ యిండియావారు ఉత్తర ప్రదేశ్‌లో 294 కోట్ల రూపాయలు అప్పు యిచ్చినారు. మన దగ్గర డబ్బులేదు. కనీసం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి డబ్బు తీసుకొని 4% వడ్డీకి బలహీనవర్గాలకు ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. అందుచేత ఆఫీసులు ఓపెన్ చేయాలని కోరుతున్నాను. ఇప్పుడు 40 వేల మందికి ఒక పే ఆఫీసు ఉంది. 5 వేల మందికి ఒక బ్రాంచి ఓపెన్ చేయడానికి రూల్స్ అండ్ రెగ్యులేషన్సులో అవకాశం ఉంది. అందుచేత ఓపెన్ చేయాలని కోరుతున్నాను. ఫారెస్టు డిపార్టుమెంటు అడవులు కొట్టేసి జీవనం చేస్తున్నారు. మా అనంతపురం ఒక ఫ్రెంచివారు సర్వే చేసి 50 సంవత్సరాల తరువాత డిసర్ట్ అయిపోతుంది అని రిపోర్టు యిచ్చారు. ఈ పరిస్థితులలో ఫారెస్టు డిపార్టుమెంటు చర్య తీసుకోవడం

లేదు. నేను పట్టుకొని వారికి అప్పచెబితే ఏమీ చర్య తీసుకోలేదు. ఫారెస్టు డిపార్టుమెంటు అడవులు నాశనం కాకుండా చూడవలసివుంది. అడవులు లేకపోతే వర్షాలు రావు. అందుచేత అడవులను వృద్ధిచేయాలని కోరుతున్నాను. చెరువులను బ్రిటిషర్సు కాలంలో కట్టినారు. ఇప్పటివరకు రిపేర్సు లేవు. హిందూపురం తాలూకాలో బాగా వర్షాలు పడినవి, 4 చెరువులు తెగిపోయినవి. ఎందువల్లనంటే 30 సంవత్సరాల నుండి రిపైర్సు లేక పూడిపోయినవి. మాకు నదులు లేవు. ప్రాజెక్టులు లేవు. దీని గురించి మైనరు యిరిగేషను మంత్రిగారు చర్య తీసుకుని కనీసం 5 సంవత్సరాలకు ఒక పర్యాయమైనా రిపైరు చేయాలి. ఇక బడ్జెటులో నిష్పత్తిచూస్తే 5 : 3 : 2 నిష్పత్తిలో పంచినారు. కాని తెలంగాణావారికి రూ. 9,48,00,000 లు యిచ్చినారు. 5 : 3 : 2 నిష్పత్తిలో రాయలసీమకు అన్యాయం జరిగింది. పోయిన సర్‌ప్లస్ బడ్జెటులో 30 కోట్లు తెలంగాణాకు డైవర్టు చేసినారు. కాబట్టి అన్ని విషయాలలోను రాయలసీమ వెనుకబడినతనాన్ని గుర్తించి శ్రీశైలం ప్రాజెక్టును ప్రోత్సహించండి. మేజరు యిండస్ట్రీ లేదు కాబట్టి ఆ ప్రాజెక్టునైనా వృద్ధిచేయండి. ఇంతవరకు దానిని వృద్ధిచేయలేదు. ఇట్లాచేస్తుంటే రాయలసీమ ప్రజాసమితి యిక్కడ ప్రజాసమితి చేసిన దానికంటె ఎక్కువ చేయడానికి అవకాశంఉంది. తప్పకుండా మంత్రివర్గం చేస్తారని ఆశిస్తున్నాను. లేకపోతే రాయలసీమకు అన్యాయాలు యిట్లాగే జరుగుతూఉంటే ప్రత్యేకమైన రాయలసీమ ఏర్పాటుకోసం ఉద్యమం తెచ్చి ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడానికి సిద్ధముగాఉన్నాం. ఎట్లానైనా బ్రతుకగలం అని ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను. శ్రీశైలం ప్రాజెక్టుకు ఎక్కువ ఫండ్సు యివ్వాలి. సెంట్రలుగవర్నమెంటు ద్వారానైనా ప్రయత్నంచేసి అతి త్వరలో కంప్లీటు చేయించాలని ప్రార్థిస్తూ ముగిస్తున్నాను.

శ్రీ యల్. లక్ష్మణదాసు :—అధ్యక్షా, ఈ దినము చాల ముఖ్యమైన దినము. మన ముఖ్యమంత్రిగారి జన్మదినోత్సవ సందర్భములో ప్రభుత్వోద్యోగులకు తయారుచేసిన ఒక హౌసింగ్ స్కీమును సభకు చెప్పడానికి ఎంతో ఆనందముగా వుందని మనవి చేస్తున్నాను. ప్రతి ఉద్యోగి తాను రిటైర్ అయ్యేటప్పటికి స్వంతయిల్లు వుండాలనేది ఈ స్కీము లక్ష్యము. ఉద్యోగుల రిప్రజెంటేటివ్స్‌ను కలసి మాట్లాడితే వారు దీనిని అంగీకరించారు. దీనికి ఫైనాన్స్ చేయడానికి సిండికేట్ బ్యాంక్‌వారు తమ ఆమోదాన్ని నిన్ననే తెలియజేశారు. ఈ స్కీములో చేరే ప్రతిఒక్కరు వారికి వస్తున్న హౌస్‌రెంటు అలవెన్సును 5 సం. ల వరకు డిపాజిట్‌గాయిస్తే 5 సం.లు పూర్తి అయ్యేటప్పటికి రాష్ట్రములో వారు ఎక్కడ కోరుకొన్నా.... తాలూకా లెవెల్ వరకు.... వారికి ఇల్లు కట్టించి యివ్వడానికి ఈ స్కీములో అవకాశమువుంది. ఈ స్కీమును జులై ఆఖరులోగానే ఇనాగురేట్ చేయించడానికి ప్రయత్నము చేస్తున్నాము.

Sri A. Sriramulu :—Can I seek a small clarification, Sir.

Mr. Speaker :—What is that clarification ?

Sri A. Sriramulu :—On the birthday of the Chief Minister a very good announcement has been made. Can I expect this announcement to be followed by the announcement of city allowance to employees, because it is pending since a very long time. That will be a very good way of celebrating the birthday of the Chief Minister.

శ్రీ కె.వి.యస్.యన్.రాజు :—అధ్యక్షా, 1972-1973 సంవత్సరానికి గౌరవ ఆర్థికమంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటులో 9 కోట్ల చిల్లర మిగులు బడ్జెటుగా చూపించినప్పటికి చివరకు వచ్చేసరికి తరుగుబడ్జెటుగా తేల్చారు. దీనిని ఎట్లా పూర్తిచేయాలనేది చెప్పలేదు. వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి ఏ విధమైన కేటాయింపును చూపించలేదు. తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలవంటి వెనుకబడిన ప్రాంతాల్లో ఎటువంటి ఇర్రిగేషను సోర్సెస్ లేవు. ఈ ప్రాంతాల డెవలప్ మెంటు ప్రత్యేకముగా ఆలోచించాలని అందరూ అంగీకరించినదే. వాటితో పోల్చిచూసినపుడు శ్రీకాకుళం, విశాఖ జిల్లాలు కూడ వెనుకబడిన జిల్లాలు అని చెప్పడానికి ఎటువంటి సందేహములేదు. ఈ జిల్లాల్లో ఏ విధమైన మైనరు ఇర్రిగేషను ప్రాజక్టును తీసుకొనలేదు. ఎన్నిసార్లు చెప్పినప్పటికి ఇన్వెస్టిగేషనులో వున్నవని చెప్పడమేకాని ఇన్వెస్టిగేషను పూర్తి అయి అమలుచేసే లెవెల్ కి వచ్చినదనే ఆశ కల్గడములేదు. ఇందేశమ్మవాగు రిజర్వాయరు గురించి చాల కాలముగా రిప్రజెంటు చేస్తున్నాము. చక్కని ప్రాజక్టు. దానివల్ల ఫ్లడ్ కంట్రోల్ అవడమే కాకుండా ఎక్కువ భూమి సాగులోకి వచ్చే అవకాశము వుంది. దీనిని ఆర్థిక మంత్రిగారు దృష్టిలో పెట్టుకొని పరిశీలనచేసి తగు ఏర్పాటు చేయాలని కోరుచున్నాను. కొమరులోవ స్కీము వుంది. 3 సం.ల నుంచి అబ్జర్వేషనులో పెట్టారు. నీరు ఎంత వస్తుంది ? వర్షపాతము ఎంత అనేది చూస్తున్నారు. ఇక్కడ 2 గడ్డలు వున్నవి. సరియైన నీటి వనరులు వున్నవి. ఈ ప్రాజక్టును కడితే చాల లాభదాయకంగా వుంటుంది అనే నిర్ణయానికి వచ్చినట్లు సూపరింటెండింగ్ ఇంజనీరును అడిగితే చెప్పారు. అక్కడ పెద్దపెద్ద ప్రాజక్టులు కట్టడానికి అవకాశములేదు. పోచంపాడు, నాగార్జునసాగర్, శ్రీశైలం వంటి పెద్ద ప్రాజక్టులను కట్టడానికి అవకాశములేదు. మైనరు ఇర్రిగేషను ప్రాజక్టులను చేపట్టకపోతే పల్లెల్లో ప్రజలు వుండే అవకాశము సన్నగిల్లిపోతుంది. శ్రీకాకుళం, విశాఖ జిల్లాల్లో 10 సం.ల నాటికి ఇప్పటికి ఎంత శాతము జనము పల్లెలనుంచి పట్టణాలకు వలస వెళ్ళిపోయారనేది సర్వేచేస్తే అక్కడున్నపరిస్థితి తెలుస్తుంది. ఈ 10 సం.లలో ప్రతీ గ్రామములోను మాటికి 25 వంతుల మంది పట్టణాలకు తరలిపోయారనేది తెలుస్తుంది. రానురాను పల్లెలు నిర్జీవము అయిపోయి పాడుపడిపోయే పరిస్థితి వస్తుంది. అక్కడున్న లేబరుకుగాని, సన్నకారు రైతులకుగాని ఇర్రిగేషను ఫెసిలిటీస్ లేక పంటలు తక్కువ పండి వలసపోయే పరిస్థితి ఏర్పడుతోంది. దీనికి ఆలోచనచేసి కొన్ని స్కీములు తీసుకొని అక్కడున్న ప్రజలు నిలబడడానికి ప్రయత్నము చేయకపోతే పట్టణాలకు వలసపోవడము, దానితో అక్కడ గృహవసతి విషయములో అయితేనేమి, జీవనోపాధి చూపించడము విషయములో అయితేనేమి ప్రభుత్వానికి ఎక్కువ భారము కలుగుతుంది. బంగ్లాదేశ్ కి బియ్యాన్ని ఎగుమతి

చేసేందుకై 8 లక్షల హెక్టార్లకు మించిన ప్రాంతములో అధికోత్పత్తి చేయడానికి ఒక స్కీమును చేపట్టామని చెప్పారు. దానిపైన ఎంత ఖర్చు పెట్టారు? ఎంత అధికోత్పత్తి వచ్చినది? కాని ఈనాడు బస్తా బియ్యము 150 రూ.ల చొప్పున కొనుక్కొనే పరిస్థితి వచ్చినది? అంటే ఆ 8 లక్షల హెక్టార్ల భూమిలో ఎంత అధికోత్పత్తి వచ్చినది? అనేది తెలుస్తోంది. దానివల్ల మనము ఏమి సాధించాము అనేది పరిశీలన చేయాలి. ప్రభుత్వము ప్రతి సం. రం స్కీములు వేసి లక్షలు ఖర్చుపెట్టడము జరుగుతోంది కాని అది సద్వినియోగము అవుతున్నదా లేదా అనే విమర్శ చేయడములేదు. ఒక స్కీముకు ఇంజనీరింగ్ డిపార్టుమెంటు 4 లక్షలకు ఎస్టిమేట్ వేస్తే రివైజ్డు ఎస్టిమేట్ 16 లక్షలు అవుతోంది. ఎస్టిమేట్ వేసినపుడు సాయిల్ టెస్ట్ చేయడములేదా? అక్కడున్న వనరులు, లేబరు రేట్సు పరిశీలన చేయడములేదా? ఆఫీసులోనే కూర్చొని ఎస్టిమేట్ తయారు చేస్తున్నారా? ఫీల్డ్ మీదికి వెళ్ళి వస్తున్నారా? 4 లక్షల ఎస్టిమేటు 16 లక్షలకు ఎట్లా రెయిజ్ అవుతోంది. 2, 3 సార్లు రివైజ్ చేస్తున్నారు. ఇది ఎందుకు వస్తోంది. ఇంజనీర్సు, కంట్రాక్టర్సు పంచుకొంటున్నారా? అంత అవసరము వుందా అనేది గుర్తు వుంచుకోవాలి. అపోజిషను బెంచీల నుంచి చెప్పినపుడు ప్రజల విమర్శలను దృష్టిలో పెట్టుకొని చేయాలి. ప్రభుత్వమును నడిపే మంత్రులు నీతి నియమాలతో పోతూ కార్యక్రమాలను అమలుపరిస్తే ప్రజలకు ఆ ప్రభుత్వాలపైన విశ్వాసము వుంటుంది. ప్రజలంతా సుఖపడతారు. అవినీతిగా ప్రవర్తిస్తే వారు ప్రజలలోకి వచ్చినపుడు ఆ ప్రభుత్వము తాలూకు పరిస్థితి ఎట్లా వుంటుంది? ప్రభుత్వము మీద ప్రజల ఊహాలు ఎట్లా వుంటాయి? ఒక సంసారపు స్త్రీని ఒక మంత్రిగారు తీసుకు తెచ్చుకొని ఇంట్లో పెట్టుకొంటే పోలీసు వారంటును అమలుపరచకుండా చేశారనే ఒక బాధాకరమైన విమర్శను ఒక గౌరవ సభ్యుడుచేస్తే దానిని ఆ బెంచీలనుంచి కాదనలేదు, ఖండించలేదు. అంటే దానిని వొప్పుకొన్నట్లా? దీనివల్ల మంత్రిగారి తాలూకు ప్రవర్తన ఎట్లా వుందని ప్రజలు అర్థము చేసుకొంటారు? అది ఒక్క మంత్రిగారికే కాదు సభ్యులకుకూడ తలవంపు అయిన విషయమని మనవిచేయకతప్పదు. ఇంకొక మంత్రిగారు లేడీస్ ఇంటర్ వ్యూకిపోతే గ్రేప్ గార్డెన్‌కి రమ్మని చెప్పినట్లు వుంది.

Sri B. V. Subba Reddy:—You can bring it to the notice of the Chief Minister. He will take necessary action. He will get it enqured and find out whether it is true or not. He can bring it to the notice of the Chief Minister throngh you (Mr. Speaker).

శ్రీ కె. వి. యస్. యన్. రాజు:—నీతి నియమాలతో ఒక క్రమబద్ధమైన, చట్టబద్ధమైన పరిపాలన చేస్తున్నామనేది ప్రభుత్వము ఎస్టాబ్లిష్ చేయాలని కోరుచున్నాను. ఇక సహకార రంగముచూస్తే ఎక్కడ సహకార సంస్థలను స్థాపించినప్పటికి కొంతమంది చేరి దానికి పెట్టుబడి పెట్టిన డబ్బును గుటకాయిస్వాహా చేస్తున్నారు. సహకార రంగములో పెట్టిన ఏ పరిశ్రమకూడ లాభదాయకముగా వుందని చెప్పడానికి ఒక్కటీ కన్పించడములేదు.

దీనిని నిష్పక్షపాతంగా విచారణ చేయించాలి. సహకార రంగాలలో పెట్టినడబ్బు ప్రజలనుంచి వసూలుచేసినడబ్బు దుర్వినియోగం అవుతున్నది. అందువల్ల ప్రజలకు సహకార రంగంమీద విశ్వాసం పోతున్నది. కనుక ప్రభుత్వం వీటన్నిటిని నిష్పక్షపాతంగా విచారించి పరిస్థితులన్నీ మెరుగుపరచాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ టి. రామచంద్రా రెడ్డి :—అధ్యక్షా, ఆర్థికమంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటును హృదయపూర్వకంగా సమర్థిస్తున్నాను. నెల్లూరు జిల్లాలోని సోమశిల ప్రాజెక్టు విషయాన్ని కేంద్రప్రభుత్వ సాంకేతిక నిపుణులకు పంపడం బాధగావుంది. సోమశిల ప్రాజెక్టుకు 1898 లో ఎస్టిమెట్స్ తయారైనవి. ఇప్పటికి 70 సంవత్సరాలైనా ఇప్పటివరకూ పూర్తికాకపోవడం విచారకరమైన విషయం. సోమశిల ప్రాజెక్టుకంటే తరువాత ఎస్టిమేట్ అయిన ప్రాజెక్టులు ఎన్నో పూర్తిఅయ్యాయి. దీనినిమాత్రం ఇంతవరకు తీసుకోకపోవడం నెల్లూరు ప్రజల దురదృష్టమని భావిస్తున్నాను. సోమశిల ప్రాజెక్టుక్రింద షుమారు 6 లక్షల మాగాణి సాగుబడి అయ్యే అవకాశంవుంది. నెల్లూరుజిల్లాలోని మొత్తం 9 తాలూకాలలో ఒకటిన్నర తాలూకాలుమాత్రమే డెల్టాప్రాంతంగావుంది. మిగిలిన ఏడున్నర తాలూకాలు నాన్ డెల్టాగా వుంది. సోమశిలప్రాజెక్టు కట్టకపోతే 7,8 సంవత్సరాలలో నెల్లూరుజిల్లా పూర్తిగా దుర్భిక్షం కాకతప్పదు. నెల్లూరుజిల్లాలో లక్ష ఎకరాలకు నీటిపంపకం లేదు. సోమశిలప్రాజెక్టు సమస్య అక్కడి స్థానిక సమస్యగా కాకుండా మొత్తం దేశంలో ఆహారసమస్యను తీర్చటానికి, అధిక ఆహారోత్పత్తి సాధించేదిగా గుర్తించాలి. నాలుగు సంవత్సరాలక్రితం ఆంధ్రప్రదేశ్ లో కరువుపరిస్థితులు వచ్చినప్పుడు అప్పటి ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానంద రెడ్డిగారు నెల్లూరు వచ్చినప్పుడు సోమశిలసభ జరపడం జరిగింది. ఆ సభలో బ్రహ్మానంద రెడ్డిగారు తప్పక సోమశిల ప్రాజెక్టును నాల్గవ ప్రణాళికలో చేర్పించి పూర్తిచేస్తామని వాగ్దానం చేశారు. సోమశిల ప్రాజెక్టుకు నాల్గవప్రణాళికలో మూడున్నరకోట్లు కేటాయించారు. కాని ఇప్పటివరకు పని మొదలుపెట్టక పోవడం దురదృష్టకరం. ఏ అడ్డంకులున్నా తొలగించి సాంకేతిక నిపుణులతో మాట్లాడి వెంటనే సోమశిల ప్రాజెక్టుపని మొదలు పెట్టించవలసిందిగా కోరుతున్నాను. అభివృద్ధి చెందినజిల్లా నెల్లూరుజిల్లా అనుకొనేచోట కొవ్వూరు తాలూకాలో మంచినీటి కొరత ఏర్పడింది. బావులలో నీరు ప్రజలు స్నానాలు చేయడంలేదు. గతసంవత్సరం పంచాయితీరాజ్ మినిష్టరు తోట రామస్వామి గారు మంచినీటి పథకానికి శంఖుస్థాపన చేశారు కాని పని మొదలుపెట్టలేదు. ఈ ముఖ్యమంత్రిగారు వచ్చినప్పుడు మా కష్టాలు చెప్పుకొంటే మంచినీటిపథకం అమలు జరుపుతాము అని చెప్పారుకాని ఇంతవరకు తాత్కాలికంగాకూడా ఏ స్కీమూ శాంక్షన్ కాకపోవడం మా దురదృష్టం అనుకొంటాను. దుర్బల వర్గాలకు ఆర్థికమంత్రిగారు ప్రవేశపెట్టిన పదుపాయాలకు, పథకాలకు నా హర్షం తెలియజేస్తూ పేదప్రజల కష్టాలు తీరే ఏర్పాట్లు అన్నీ చేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీమతి బి. సరోజనమ్మ (నరసన్నపేట) :—అధ్యక్షా, గౌరవనీయులైన ఆర్థికశాఖామాత్యులవారు ప్రవేశపెట్టిన బడ్జెటును నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను.

1. శ్రీకాకుళం జిల్లా పూర్తిగా వెనుకబడియున్నదని ప్రభుత్వము వారి దృష్టికి తీసుకొని వస్తూ యున్నాను. యీ సంవత్సరంలో వంశధార ప్రాజెక్టు నిర్మాణానికి 80 లక్షలు కేటాయించినందుకు వారికీ, గౌ. ముఖ్యమంత్రిగారికి నా ధన్యవాదాలర్పిస్తున్నాను. దానికి మరికొంత నిధిని కేటాయించి నిర్మాణం చురుకుగా కొనసాగించేటట్లు చూడుమని కోరుతున్నాను ఇదిగాక వంశధార ఎడమ కాలువ ననుసరించి నారాయణవలస వద్ద లిఫ్టు యిరిగేషను పథకాన్ని కూడా సాంక్షను చేయమని కోరుచున్నాను. ఈ పథకం వలన ప్రతియేడు నీటియెద్దడి వలన పంటలు పోయే సుమారు మరో 39 గ్రామాలకు నీటిసరఫరా జరుగుతుంది.

2. యీ సంవత్సరము శ్రీకాకుళం జిల్లాలో గత 9 మాసములుగ వర్షములు పడని చేత ధరలు పెరిగి పేద ప్రజలు, కూలీలు, మధ్య తరగతి కుటుంబములు మైనారిటీ వర్గములు చాలా యిబ్బందులకు గురియగుచున్నారు. తొమ్మిది నెలలుగా వర్షములులేనికారణముచేత రైతులు కనీసము మెట్టపంటలు వేరుశనగ, గోగు మొదలయినవి లేక వాటిపై ఆధారపడి చెల్లిస్తుండే భూమిస్తులు, ప్రభుత్వఋణములు చెల్లించలేక చాలా బాధపడుతున్నారు, కనుక శ్రీకాకుళం జిల్లాను కరువు ప్రాంతంగా గుర్తించి రైతులు కట్టవలసిన ఋణములు భూమిశిస్తులకు వాయిదా యిప్పించమని ప్రార్థిస్తున్నాను. కూలీలకు పేద ప్రజలకు కనీస సౌకర్యములు కలుగజేయవలసినదిగా కోరుచున్నాను.

3. నరసన్నపేట గ్రామములో ప్రజలు మంచి నీటి ఎద్దడికి లోనై చాలా యిబ్బందులకు లోనైనారు. శ్రీకాకుళం జిల్లా కలెక్టరు గారు శ్రద్ధ తీసుకొని వారికి తాత్కాలిక మంచినీటి సదుపాయం కొంతవరకు అందజేశారు. ఈ గ్రామమునకు మంచినీటి పథకము సంవత్సరం క్రితమే శాంక్షను చేయబడిఉన్నది. కాని యింతవరకు ఆ స్కీము చేపట్టడం లేదు, ప్రభుత్వంవారు దయవుంచి యీ సంవత్సరం దానిని ప్రారంభించి త్వరలో పూర్తిచేయవలసినదిగా కోరుచున్నాను.

4. శ్రీముఖలింగం నుండి జర్జంగివరకు గల మెటలు రోడ్డు తారురోడ్డుగా మార్పించమని చాలా సంవత్సరాల నుండి ప్రభుత్వాన్ని కోరుచున్నాను. కనుక యీ సంవత్సరమైనా దాని అర్ అండ్ బి శాఖవారు చేపట్టి త్వరలో తారు రోడ్డుగా మార్పించి దానిద్వారా శ్రీముఖలింగ క్షేత్రానికే ప్రాముఖ్యత కల్పించమని తమద్వారా ప్రభుత్వం వారికి మనవిచేయుచున్నాను. నరసన్నపేట నియోజకవర్గంలో కొమ్మనాపల్లి నుండి చోడవరం చేరేరోడ్డు అసంపూర్తిగా వుండిపోయినవి. దానివలన సుమారు 20 గ్రామాలప్రజలు బస్సుకు రావాలంటే సుమారు 8 మైళ్లు నడచివస్తున్నారు. కనుక దాన్ని పూర్తిచేయించి ప్రజలకు సౌకర్యం కలుగజేయమని కోరుచున్నాను.

5. శ్రీకాకుళం జిల్లాలో సన్నకారు రైతుల పథకం అమలు చేసినందుకు గౌ. ముఖ్యమంత్రిగారికి నా ధన్యవాదములు. ఈ పథకము జిల్లాలో మిగిలిన తాలూకాలకు విస్తరింపచేయవలసినదిగా కోరుచున్నాను.

6. హరిజనులకు, యిల్లుకట్టుకోలేని స్థితిలో వుండేతదితర బీదప్రజలకు కాలనీలు కట్టించుటకు అధికంగా నిధులను కేటాయించి వాళ్ల ఆశలు నెరవేర్చమని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

7. మనకు అన్నింటిలో ముఖ్యమైనది ఆరోగ్యము. దీనికి చాలాచోట్ల జిల్లా హెడ్‌క్వార్టరు హాస్పటలులో బ్లడ్ బ్లాంక్స్ వున్నవిగాని దానిలో రక్తం దొరకదు. కారణం రక్తం దానం చేసేవారు తక్కువ. ఏదో కొంత డబ్బయినా వస్తుందని ముఖ్యంగా రిజా సోదరుల లాంటి వారు రక్తదానం చేయడానికి సిద్ధపడినా దానికి సరిఅయిన ప్రతిఫలం యివ్వడం లేదు. 15 సంవత్సరాల క్రితం రక్తం ఔన్సు 8 రూ. యిప్పటికీ అదే ధర. అన్నింటికి ధరలు పెరిగాయి కనుక యీ ధరకు రక్తం దొరకటం కష్టంగా ఉన్నది. దీనివలన సకాలంగా సరైన గ్రూపు రక్తం దొరక్క చాలమందికి ప్రాణనష్టం కలుగుచున్నది. అదీగాక రక్తాన్ని వేరే కొనుక్కోమంటే మధ్యతరగతివారికి పేదవారికి సాధ్యపడే పని కాదు. కనుక రక్తానికి కనీసం ఔన్సుపై రెండు రూపాయలయిన ధర పెంచి అందరికి ఉపయోగపడినట్లు చేయవలసినదిగా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

ఇక రెండవది ప్రైమరీ హెల్తు సెంటరులో పనిచేసే స్టాఫ్‌కి నెలకొల్పే జీతమెంత. సంవత్సరానికి 500 రూ. మందులకిస్తున్నారు. మందులు చాలక ప్రజలు యిబ్బంది పడుతున్నారు. అన్ని రకాల హాస్పిటలకు నిలధును ఎక్కువగా కేటాయించి ప్రజాసౌకర్యం చేకూర్చవలసినదిగా కోరుచున్నాను. శ్రీకాకుళం జిల్లా హెడ్‌క్వార్టర్స్ హాస్పిటలు పట్టణానికి చాలా దూరం కనుక కొన్ని బస్సులయినా హాస్పిటల్ వరకు వెళ్లే ఏర్పాటు చేయించమని కోరుచున్నాను.

7. శ్రీకాకుళం జిల్లాలో యిప్పటివరకు చాలా తక్కువ గ్రామాలకు విద్యుత్ సరఫరా కొరకు యీ సంవత్సరము యెక్కువ గ్రామములకు నిధులను కేటాయించవలసినదిగా కోరుచున్నాను. వంశధార నది కుడి, ఎడమభాగములలో యున్న గ్రామములకు విద్యుత్ సరఫరా త్వరలో చేపట్టుదురని ఆశిస్తూఉన్నాను.

8. చేనేత కార్మికులు చాలా బాధలు పడుతున్నారు, వారి వృత్తి కుంటుపడిపోయినది. కనుక కొన్ని కొత్త సొసైటీలు స్థాపించి వారికి పెట్టుబడి కొరకు ఆర్థిక సహాయం చేయమని కోరుచున్నాను. చేనేత కార్మికులకు కూడా కాలనీలు ఏర్పాటు చేసి గృహావసతి కల్పించమని ప్రభుత్వాన్ని ప్రార్థిస్తున్నాను.

9. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పెరిగిపోయింది, రానురాను యిది పెరిగిపడేగాని తరగటంలేదు. చాలా కుటుంబాలు దీనివలన బాధపడుతున్నాయి. మధ్యతరగతి పేదతరగతి కుటుంబాల్లో కుటుంబానికి ఒకరికైనా ఉద్యోగం యిచ్చేట్లు చూడమని ప్రభుత్వాన్ని కోరుచున్నాను. 1971 లో మన ప్రధాని

విశాఖపట్టణంలో ఉక్కు ఫ్యాక్టరీకి పునాదిరాయి వేయటానికి వచ్చినప్పుడు చాలా మంది నిరుద్యోగులు శ్రీకాకుళం జిల్లానుండి సుమారు రెండువేలమంది వెళ్లారు. వారిలో కొందరికయినా ఉద్యోగాలు దొరకలేదేమో. గౌ. పరిశ్రమల శాఖామాత్యులు నిరుద్యోగులకు సహాయం చేస్తామన్నారు. వారికి నా కృతజ్ఞత తెలియజేస్తున్నాను ఉద్యోగాలవల్లనో, పరిశ్రమలవల్లనో నిరుద్యోగులకు సహాయం చేయమని మీద్వారా రాష్ట్రప్రభుత్వాన్ని ప్రార్థిస్తున్నాను.

ఈ అవకాశం యిచ్చినందుకు అధ్యక్షులవారికి నా ధన్యవాదములు తెలియజేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి పి. రుక్మిణమ్మ (వెనుకూరు) :— అధ్యక్షా, గౌరవనీయులైన ఆర్థిక శాఖామాత్యులు ప్రవేశపెట్టిన బడ్జెటను నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. శ్రీకాకుళం జిల్లాలో వనసనందివాడ ప్రాజెక్టుకు కీర్తిశేషులు శ్రీ సంజీవయ్యగారు శంఖుస్థాపన చేశారు. ఇంతవరకు దానికి ఏమి పనిపాటలు జరుగలేదు. ఆ ప్రాజెక్టు నిర్మాణము వెంటనే ప్రారంభించవలసిందిగా ప్రభుత్వము వారిని పదే పదే కోరుతున్నాను శ్రీకాకుళం జిల్లా చాలా వెనుకబడి వుంది. గత 9 మాసాలుగా అక్కడ వర్షాలు లేక పంటలు లేవు. ప్రజలు నానా యిబ్బందులు పడుతున్నారు, అక్కడి వారికి చౌక డిపోలు మొదలైన సౌకర్యాలను వెంటనే కల్పించవలసిందిగా వారికి సహాయము చేయవలసిందిగా కోరుతున్నాను. శ్రీకాకుళం జిల్లా నక్సలైట్స్ ప్రాముఖ్యము కలిగిన జిల్లా అని అందరికి తెలిసిన విషయమే. పోతే అక్కడి ప్రజలకు విద్యుచ్ఛక్తి సరఫరా లేదు. రాకపోకల సౌకర్యాలు చాలా తక్కువగా వున్నాయి. ఆ సౌకర్యాలు కల్పించవలసిందిగా కోరుతున్నాను. శ్రీకాకుళం జిల్లా కరువు ప్రాంతముగా ఏర్పడింది గాబట్టి మీరు శిస్తులు బ్యాంకు ఋణాలు వాయిదా వేయవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను. ఇప్పుడు శ్రీకాకుళం జిల్లాలో నక్సలైట్స్ ప్రజలను ఎంతో హింసిస్తున్నారు. అక్కడి ప్రజలను ఆ బాధల నుండి తప్పించవలసిందిగా ముఖ్యమంత్రిగారిని ప్రార్థిస్తున్నాను. ఈ అవకాశము యిచ్చినందులకు తమకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

శ్రీ టి. చిట్టి నాయుడు :—అధ్యక్షా, ఆర్థిక శాఖ మంత్రిగారు ప్రవేశపెట్టిన యీ బడ్జెటును పూర్తిగా బలపరుస్తూ యీ సందర్భములో కొన్ని విషయాలు చెప్పదలచుకున్నాను. మన కాంగ్రెస్ ప్రభుత్వము రాకపూర్వము బ్రిటిష్ పరిపాలనలో గిరిజనులు, హరిజనులు వెనుకబడిన ప్రజలు ఏ స్థితిలో వున్నారో ప్రత్యేకించి చెప్పనక్కరలేదు. తరువాత యీ ప్రభుత్వము వచ్చి హరిజనులకు గిరిజనులకు వెనుకబడినవారికి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడమన్నది చాలా అదృష్టమైన విషయము. మన కాంగ్రెస్ ప్రభుత్వం వెనుకబడిన వారికి గిరిజనుల కొరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టింది. అనేక ప్రణాళికల ద్వారా జి. ఓ. ల ద్వారా స్టేటు లెవెల్ లో, జిల్లా లెవల్ లో సమితి

పంచాయతి లెవల్స్‌లో కార్యక్రమాలను చేపట్టింది. గిరిజనుల కొరకు అనేక ప్రయారిటీస్ యివ్వబడినవి. అయినప్పటికి చాలా వరకు ప్రజలకు అందుబాటులో లేని పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా విశాఖపట్టణము జిల్లాకు సంబంధించినంత వరకు మా పాడేరు తాలూకా చాలా పెద్ద ఏరియా 6 పంచాయతి సమితులు కలిగి సుమారు రెండు లక్షల జవాభా కలిగినటువంటి ట్రైబల్ ఏరియా. అటువంటి ఏరియాలో ప్రభుత్వము అనేక ప్రణాళికలను ఏర్పాటు చేసినప్పటికి కొన్ని విధాల అందుబాటులో లేదు. ఎందుకంటే ముఖ్యంగా రహదారుల సమస్య. లక్షల రూపాయలు కేటాయించి ప్రణాళికలు చేపట్టినప్పటికి కొన్ని విధాల అభివృద్ధి కార్యక్రమాలు జరగడానికి అవకాశము లేకుండా వుంది. ఎందుకంటే యిందాక మనవి చేసినట్లు మా తాలూకాకు సంబంధించి 6 పంచాయతిలు వున్నవి. వాటిలో అనేక విధాల అనేక శాఖల్లో గ్రాంట్సు కేటాయించబడినవి. అన్ని సక్రమంగా సద్వినియోగము జరుగడము లేదని చెప్పకతప్పదు. ఆ ఆరు సమితుల్లో రెండు సమితుల్లో మాత్రమే బస్ రూటు వుంది, మిగతా చోట్ల కమ్యూనికేషన్ లేదు. 12 సంవత్సరాల నుండి మా పాడేరు తాలూకాకు సంబంధించి మూడు రూట్సు అరకు—పాడేరు, పాడేరు—గుడెము, పాడేరు—చింతపల్లి ఆర్ అండ్ బి టేకప్ చేస్తున్నవి. ఈ మూడు రూట్సుకు కోటి రూపాయలు కేటాయించారు. ప్రస్తుతం ఆ మూడు రూట్సు యిన్‌కంప్లీటుగా వున్నవి. ప్రభుత్వము అశ్రద్ధ చేస్తే యింతవరకు ఖర్చు పెట్టిన కోటి రూపాయలు వృధా అయిపోతవి. ప్రజలకు యిప్పుడు చాలా యిన్‌కన్వీనియెంట్‌గా వుంది, తగినంత డబ్బు యిచ్చి ఆ రోడ్స్‌ను కంప్లీటు చేస్తే మారు మూలల వున్నటువంటి గిరిజనులకు రాకపోకల సౌకర్యము వుంటుందని మనవి చేస్తున్నాను. మా పాడేరు ఏజెన్సీ తాలూకా—తాలూకా హెడ్ క్వార్టర్స్ పాడేరు. అక్కడ ఆర్. అండ్ బి. డివిజన్ వుంది. ఆ డివిజన్‌కు తగినంత గ్రాంటు యిచ్చి ఒక రూటు తరువాత యింకొక రూటు కంప్లీటు చేయాలని కోరుతున్నాను. పోతే ఎలక్ట్రిసిటి విషయంలో మొట్టమొదట నేను 67 లో ఎం. ఎల్. ఎ. అయినప్పుడు మనవి చేశాను. మా పాడేరు తాలూకా కొండలలో పుట్టినటువంటి మాచ్‌కండ్ ప్రాజెక్టుతో తయారు అయినటువంటి కరెంటు మా పాడేరు మీదుగా పోతూ ప్లేన్ ఏరియాస్‌కు పోతుంది గాని మాకు రావడం లేదు. మా కొండలలో పుట్టిన నీరు, కరెంటు మేము వుపయోగించుకోలేని పరిస్థితి వుంది. ఆ విషయములో [illegible] పార్లు చెబితే మా పాడేరు తాలూకా హెడ్ క్వార్టర్స్‌కు [illegible] యిచ్చారు. మిగతా ఏరియాలో లేదు. పది 20 మైళ్ళ [illegible] వున్నటువంటివి రెండు పంచాయతి సమితిలు వున్నవి. ముచ్చింగిపుట్టు, [illegible] కనీసము ఆ పంచాయతి సమితుల హెడ్ క్వార్టర్స్‌కు అయినా [illegible] యిస్తే కొంత ఉపయోగము వుంటుందని మనవి చేస్తున్నాను. పోతే [illegible] సంగతి. విద్యు[illegible]డము వల్ల నే ప్రభుత్వము వారు [illegible] మేము ముందుకు రాలేకపోతున్నాము. [illegible] గ్రామాలలో [illegible] [illegible] అయినప్పటికి సక్రమంగా జరగడం లేదు. [illegible] [illegible] వున్నవి. [illegible] శ్రద్ధ [illegible]

తిండి, కట్టుకోడానికి బట్ట లేని వారు వున్నారు. మీరు నమ్మవచ్చు, నమ్మక పోవచ్చు, యీ సీజన్‌లో మామిడి టెంకలు, జీడితో పప్పు తయారు చేసుకొని, అంబలి, రొట్టె తయారు చేసుకొని, ఆకులు దుంపలు తింటూ కాలక్షేపము చేస్తున్నారు. అటువంటి వారికి చదువుకోవాలని శ్రద్ధ వున్నప్పటికి తిండి లేక బట్ట లేక చాలా వెనుకబడి వున్నారు. ఇప్పుడు ఆశ్రమ స్కూల్స్ పెడుతున్నారు, బాగానే వుంది. ప్రభుత్వము ప్రతి గ్రామములో స్కూల్ హాస్టల్ సదుపాయం కలుగజేస్తే బాగుంటుంది. మా అదృష్టం అనుకోవాలి, మా జిల్లా వారు యిటువంటి విషయాల్లో యింటరెస్ట్ వున్నవారు ఎడ్యుకేషన్ మినిష్టరు అయినారు. చాలా సంతోషించదగిన విషయము. మా గిరిజన ప్రాంతాలలో స్కూల్స్‌ను తనిఖీ చేశారు. చదువు విషయములో కొంత అభివృద్ధి జరుగుతుందని నమ్మకము ఏర్పడింది. తప్పకుండా హాస్టల్స్ ఏర్పాటు చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. పోతే హౌసింగు విషయము. అనేక విధాలుగా హరిజనుకాలనీస్ ఏర్పాటు అవుతున్నాయి. గిరిజన కాలనీస్ చాలా తక్కువగా అవుతున్నాయి. మా జిల్లా కలెక్టరు గారు పాడేరు వచ్చి రెండు మూడు రోజులు క్యాంప్ వేసి మా పాడేరులో హౌసింగు స్కీము ఏర్పాటు చేశారు. చాలా సంతోషము, ఎల్. ఐ. సి. స్కీము క్రింద యిస్తున్నారు, బాగానే వుంది. 5 సంవత్సరాల నాడు మల్టిపర్పస్ హౌసింగుస్కీము అని పెట్టి ఒక్కొక్కరికి 1,000 రూపాయలు సబ్సిడీగా యిచ్చారు. వారు అప్పుడు వారికి అనుకూలమైన పద్ధతిలో యిండ్లు కట్టుకున్నారు. అవి బాగానే వున్నవి. ఇప్పుడు లోన్స్ బేసిస్ మీద యిస్తున్నారు. కాని మా గిరిజన ప్రాంతములో చాలా కష్టపడి శ్రమదానము చేసుకొని యిండ్లు కట్టుకొనే వారు వున్నారు—స్తోమత, శక్తి లేకపోయినప్పటికి—అటువంటి యింటరెస్టు వున్న వారికి వ్యక్తిగతముగా కట్టుకోడానికి అవకాశము యిస్తే బాగుంటుంది యీ స్కీము క్రింద. ప్రభుత్వము యిచ్చే 1,000 రూపాయల వాల్యూకు తగ్గకుండా, టైప్‌డు డిజైను మారకుండా వారి శక్తి అనుసారము, వారికి అనుకూలమైన పద్ధతిలో యిండ్లు కట్టుకొంటే ఎందుకు ఆక్షేపణ వుండాలి? ఈ విషయము ఆలోచించాలని కోరుతున్నాను. అట్లా వారికి అవకాశము యివ్వాలని కోరుతూ నేను సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎం. నాసర్ బేగ్ (మార్కాపురం):—అధ్యక్షా, మార్కాపురము తాలూకా చాలా వెనుకబడి వుంది. చాలా పేదరికముతో కూడుకొన్న విషయము తమకు తెలుసు ముఖ్యంగా గండి చెరువు కొలుకాలు చెరువు శాంక్షన్ చేయడం అయింది తరువాత కంట్రాక్టర్లు రావడం, కొంత పని చేయడము తరువాత వదలిపెట్టి పోవడం జరిగింది ఒక సంవత్సరము కావస్తోంది. ఆ ప్రాంతము ప్రజానీకము సంవత్సరానికి ఒకసారి ఉగాది రోజున వరి అన్నం తినే పరిస్థితి లేదు. చాలా వెనుకబడిన ప్రాంతము. ఆనాడు సిద్దారెడ్డి గారు వచ్చి శంకుస్థాపన చేశారు, వేలాది జనము కొన్ని వందల సంవత్సరాలుగా ఆశిస్తున్న చెరువులు వస్తున్నాయని సంతోషపడ్డారు. అయితే పనులు మొదలు పెట్టారు. ఎందుకొరకు కాంట్రాక్టర్లు వెళ్ళిపోయారో తెలియదు. పరిస్థితి ఏమిటో

తెలియదు. గండివారిపల్లె రిజర్వాయరు సంగతి తెలియదు. మార్కాపురములో చాలా కాలము నుండి యిన్వెస్టిగేట్ చేస్తున్న పోతరాజుగండి విషయం ఏమి అయిందో తెలియదు. వాటి గురించి ప్రభుత్వము ఆలోచన చేసి వెంటనే పనులు మొదలుపెట్టి అక్కడ వుండే దారిద్ర్యాన్ని పోగొట్టడానికి ప్రయత్నము చేయాలని మనవి చేస్తున్నాను. ఈనాడు విజయవాడ, గుంటూరు వగైరా చోట్ల అగ్ని ప్రమాదాల వల్ల కొన్ని వందల యిండ్లు కాలిపోతున్నాయనే విషయము తమకు తెలుసు, కాని మార్కాపురము తాలూకాలో ప్రతి సంవత్సరము కూడా కొన్ని వేల యిండ్లు అగ్నికి ఆహుతి అయిపోతున్నాయి. మార్కాపురము భారతదేశం మొత్తము మీద పలకల పరిశ్రమ కేంద్రము. మున్సిపాలిటీ వుంది, దర్శి, పొదిలి, మార్కాపురం మూడింటికి కేంద్రంగా వుంది. అలాంటి కేంద్రములో ఎంతో కాలము నుండి ఆందోళన చేస్తున్నప్పటికి అగ్నిమాపక దళము లేదు. మార్కాపురం గిద్దలూరు వగైరా ప్రాంతాలలో చీనీ తోటలు వర్షాలు లేకపోవడమువల్ల ఎండిపోయి ప్రజలు బాధపడుతున్నారు. కనుక ప్రభుత్వము ఎకరానికి రెండు వేలు మూడు వేలు నష్టపరిహారము యిచ్చి రైతులను కాపాడవలసిన అవసరము వుంది. అంతే గాకుండా ఆంధ్రదేశములో కంభం చెరువు రెండవది. కంభం, మార్కాపురం చెరువులలో నీరు లేక అక్కడి ప్రజలు త్రాగే నీటికొరకు చాలా బాధపడుతున్నారు. దేముడి అనుగ్రహం వలన వర్షాలు పడితే నాట్లు వేసుకోడానికి కూడా ఆర్థిక స్తోమత లేకుండా వున్నారు అక్కడి రైతులు. అందుకని వారికి విత్తనాలు వుచితంగా యివ్వాలని మనవి చేస్తున్నాను. పోతే ప్రస్తుతం పేద ప్రజానీకానికి ఇండ్లు కడుతున్నారు. అధ్యక్షులవారికి తెలుసు గిద్దలూరు నుండి పోతుంటే నడిజాముల తండలో 21 యిండ్లు సుగాలీల కొరకు కడుతున్నారు. మానవతా దృష్టితో చూచినప్పుడు మరి అక్కడ యిసుక, సిమెంటు ఏమి వాడారో తెలియకుండా వుంది. మూడు మాసాలు కూడా ఆ యిండ్లు వుండవు. లంబాడీలు తమ పిల్లలను యిండ్లలో వుంచి పశువులను మేపుకోడానికి కొండలలోకి పోతారు. అందులో వారి బిడ్డలను వుంచి పోతే వారి ప్రాణాలు పోతాయో పోతాయో అనే అనుమానము వస్తుంది. ఈ విషయము ఒంగోలు కలెక్టరు గారికి చెప్పాను. వారు మార్కాపురం ఆర్. డి. ఓ. గారికి చెప్పారు. ఆర్. డి. ఓ. గారు ఎ. ఇ. గారికి చెప్పారు. వారు చెప్పిందేమంటే, జరిగిపోయిందేదో జరిగిపోయింది, పునాదులు లేచాయి, యిప్పటి నుండి గట్టిగా కడతామని చెప్పారు. పునాదులు గట్టిగా లేని యిండ్లు కడితే, ప్రభుత్వము యిండ్లుకట్టి కొంతమంది ప్రాణాలు తీసిందనే చెడ్డపేరువస్తుంది. అలాంటి చెడ్డపేరు రాకుండా వుండాలంటే ఆ యిండ్లను పడగొట్టించి తిరుగ కట్టించే ప్రయత్నం చేయాలి అని తమ ద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తూ ఆర్థిక శాఖ మంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటును హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను.

శ్రీ [illegible] [illegible]

see any reason why we should not get such special assistance. I appeal to the Finance Minister to see that we get our due. Our contribution to the food requirements of the country, and all other things should be borne in mind.

I am sorry that the hon. Minister for Finance has simply followed the allotment made by the Department. An allotment of Rs. 2 crores for Labour and Employment is deplorable. I thought the present Finance Minister who has experience and who knows everything would provide more money. I hope at least in the revised estimates he will set things right.

Then, Sir, there is one thing which I would like to specially mention. That is about the rise in the prices of foodstuffs like rice etc The tragedy is, the grower sells at a low price and the consumer pays an exorbitant price. Where is the big difference in the price going? I say it is going to the Miller. I demand that all the mills should be nationalised. Then only we can get reasonable prices

About my constituency. It is a most backward constituency. Though it was hitherto represented by a front-bencher in the opposition, now it is represented by a back-bencher in the Ruling Party. There is not much difference between both.

The roads and power–we starve on account of the mixed irrigation system. My constituency was very rich when compared to the present plight after Nagarjunasagar and all those things. Especially I would draw the attention of the Government to two things. Supply of drinking water to two major taluks – Pirangipuram and Sattenapalli. Schemes have been sanctioned and are despatched. They are pending in the Directorate. Nothing has been done. I invite the attention of the Government to this sorry state of affairs.

శ్రీ ఆర్. నరసింహారామయ్య (హసనపర్తి):— అధ్యక్షా, ఆర్థిక శాఖామాత్యులు ప్రవేశపెట్టిన ఈ బడ్జెటును నేను బలపరుస్తున్నాను. ఈ సందర్భంలో కొన్ని విషయాలు మీ ద్వారా ప్రభుత్వమునకు మనవిచేయదలచుకున్నాను. వరంగల్ మునిసిపాలిటీకి సమీపములో కాజీపేట జంక్షన్ సమీపములో కడిపికొండ గ్రామం 8 వేల జనాభా గలది. ఆ గ్రామస్థులు ఆ రైల్వే పట్టాలు వేయడానికి భూమిని యిస్తే అక్కడ స్టేషను నిర్మించారు. కాని అంత పెద్దగా గ్రామానికి యింతవరకు మార్గములేదు. ఆ విషయము వరంగల్ జిల్లా పరిషత్తు శాసన సభ్యుడైన నేను ముఖ్యమంత్రిగారికి మనవి చేసుకొన్నాను. ఆ ఊరి మంచి రెండు ఫర్లాంగులలో సిటీ మునిసిపాలిటీ వస్తుంది. మధ్య రైల్వే పట్టాలు వేసినారు. అక్కడ నుంచి పోవడానికి అనేక ఇబ్బందులు ఉన్నాయి. మధ్యలో యింజను, రైళ్లు ఆగుతూవుంటాయి. ఆ విధంగా 8 వేల జనాభా గలిగిన గ్రామానికి మార్గము లేదు. ఎన్నో సార్లు ప్రభుత్వానికి మనవి చేసుకొన్నా దానిని యింతవరకు అమలు కాలేదు అని [illegible]. రైల్వే అధికారులకు చెప్పుకోవడం కూడా జరిగింది. అంతే కాకుండా అంత పెద్ద [illegible] మునిసిపాలిటీకి అనుకొని 2 ఫర్లాంగులు దూరములో [illegible]

ఆ గ్రామానికి కరెంటుకూడ లేదు. అక్కడ మైలు, మైలున్నర దూరములో వుండే గ్రామానికి కరెంటు ఇస్తున్నారుగాని యిక్కడ ఇంత పెద్ద గ్రామానికి కరెంటు లేకపోవడం విచారకము. ఆ గ్రామమునుంచి ప్రతి రోజు 500 మంది రైల్వే వర్కర్సు ఖాజీపేట జంక్షన్‌లో పనిచేయుడానికి పోతారు. వారు వారికి వచ్చిపోవడానికి కూడ చాలా ఇబ్బందిగా ఉంటున్నది. అంతేకాకుండా ఒక పెద్ద శివాలయం కోసం వరంగల్, కరీంనగర్ జిల్లాలనుంచి వేలాది భక్తులు ఆ మార్గాన పోతూఉంటారు. వారికికూడ కష్టంగా వుంది. కనుక వెంటనే రైల్వే అధికారులకు మన ప్రభుత్వము తెలిపి ఆ గ్రామానికి ఒక అండర్ బ్రిడ్జి వేసి వారికి న్యాయం చేకూరుస్తారని కోరుతున్నాను. అంతే కాకుండా వరంగల్ సిటీలో మంచినీటి కొరత ఎక్కువగా వున్నది. ఈ మధ్యలో ముఖ్యమంత్రిగారిది ఒక ప్రెస్ ప్రకటన వచ్చింది, లోయరు మన్నారు ప్రాజెక్టునుంచి శాశ్వతంగా మంచి నీటి కొరత లేకుండా చేస్తామని ప్రకటన చేసినట్లు పేపర్లో చూశాము. చాలా సంతోషము. అది ఎప్పుడు వస్తుందో తెలియదు ప్రస్తుతము నా కాన్‌స్టిట్యూయన్సీ సిటీ మునిసిపాలిటీకి సంబంధించి ఒక లేబర్ కాలనీ. ఆ లేబర్ ఏరియాలో త్రాగడానికి మంచి నీరు లేకుండా చాలా యిబ్బంది వుంటున్నది. మన ప్రభుత్వము మంచి రిగ్సు ద్వారా మంచి నీటిని సప్లయి చేస్తున్నారు. వెంటనే ఆ ఏరియాకుకూడ రిగ్సు సప్లయిచేసి నీటి కొరత తీరుస్తారని కోరుతున్నాను. ఆ వార్డ్‌న కాలనీకి ఎల్. ఐ. సి. ఫండ్సు నుంచి [illegible] యిస్తున్నారో అది చాలా తక్కువ అని నేను భావిస్తున్నాను. 18 వందల [illegible] ఒక కంట్రాక్టరుకూడ కట్టడానికి ముందుకు రావడంలేదు [illegible] తక్కిన ప్లాన్‌కు. కొంత [illegible]

[illegible] 1,800 [illegible] 8,000 [illegible]

[illegible]

ఇంక రెండు విషయాలు ఉన్నాయి. అడవి ప్రాంతాలలో ఫారెస్టు ఉద్యోగులు సంపన్నులతో లాలూచీ పడి ఆ అడవిలో లభించేటటువంటి కర్ర మొదలైన వాటితో దొంగ వ్యాపారాలు చేస్తున్నారు. అడవి కర్ర సంపన్నులకు అప్పచెప్పుతున్నారు. అటువంటిది జరగకుండా అడవి అధికారులకు మీరు ఆదేశాలు ఇచ్చి వారు ఈ సంపన్నులకు లొంగకుండా చేయాలి అని నేను కోరుతున్నాను. తరువాత చౌక దుకాణాల విషయము ఉన్నది. ఈ చౌక దుకాణాలతో 2, 3 మాసాల నుంచి బియ్యముగాని గోధుమలు గాని సప్లయి కావడం లేదు. ఇప్పటివరకు 2, 3 వర్షాలు పడినాయని అధికారులు ఫామ్సు క్రింద కూర్చొని వర్షాలు పడినాయి; ఇక కరువు లేదు, లోకము చల్లబడుతున్నది. కరువు లేదు అని ఆ విధంగా చేసేటటువంటి రిపోర్టును ఆధారముగా చేసుకొని వ్యవహరించడం న్యాయం కాదు. ఇంతవరకు పంటలేదు కనుక విధిగా చౌక దుకాణాలలో జొన్నలు, గోధుమలు, బియ్యము [illegible] [illegible]

శ్రీ వి. రంగారావు [illegible]

స్పెసిఫిక్ ఓవర్ చేసినట్లు చెప్పబడింది. బ్రహ్మానందరెడ్డిగారి అధ్యక్షతక్రింద ఆరవ ఫైనాన్స్ కమిషన్ ఏర్పాటు చేస్తూ దానికి విస్తృతమైన అధికారాలు ఇస్తున్నామని చెప్పారు. మనకు ఆరవ ఫైనాన్స్ కమిషన్ ఎక్కువ డబ్బు ఇస్తుందని ఆశిస్తున్నారు. మన రాష్ట్రంలో కొత్త టాక్సెస్ చేయటానికి మన రాష్ట్ర పరిస్థితి చాలా కష్టంగా ఉంది. ఎకానమీ అసలు జరపాలి. ఎకానమీ అంటే రిట్రెంచ్‌మెంట్ చేయమని కాదు. సేల్సుటాక్స్‌లో ఇపుడు మనకు రావలసినదాంట్లో సగం మాత్రమే వస్తోంది. ఇంకా స్ట్రిక్ట్ మెజర్స్‌తో సేల్సు టాక్స్‌లో ఆదాయాన్ని రాబట్టుకోవలసి ఉంటుంది. ఎక్సైజ్ ఎరియర్స్ రావలసిఉంది. ఉద్యోగులలో నీతి పెంపొందింపజేసి — వారి ఎడల ప్రజలకు విశ్వాసం కలిగే విధంగా డిపార్టుమెంట్స్‌ను సరిదిద్దాలి. ఆ విధంగా ప్రభుత్వం చాలుకు ఆర్థిక సంపద అభివృద్ధి చేసుకొంటే కాంగ్రెస్‌వారు పెడుతున్న ఎగ్రికల్చరల్ రిఫారమ్స్‌వల్ల బాధపడేవారు కూడా "ప్రభుత్వం చాలా దీక్షతో ఉంది, ప్రభుత్వానికి డెసిషన్ ఉంది, మైండ్ ఉంది" అని అభిప్రాయపడి వారు కూడా యీ కార్యక్రమముల ఎడల శ్రద్ధ చూపిస్తారని మనవి చేస్తున్నాను. శ్రీకాకుళం జిల్లాలో గిరిజన కార్పొరేషన్ అని ఒకటి పెట్టారు. సంతోషదాయకము. అక్కడ గిరిజన సంక్షేమానికి మా కలెక్టర్ శ్రద్ధతో కృషి చేస్తున్నారు. గిరిజనులకు రెండు ఎకరాలు, జోడెద్దులు ఇస్తున్నారు. "మా కార్యం సఫలత కావాలంటే కొండలమీద భగవంతుడు నీరు ఇచ్చేవాడు [illegible] ఇపుడు మమ్మల్ని క్రిందకు [illegible] అని గిరిజనులు అంటున్నారు. [illegible] కొండ [illegible] లేదు. [illegible]

[illegible]

మా శ్రీకాకుళం జిల్లాలో ఇచ్ఛాపురం, సోంపేట తాలూకాలు ఇరిగేషన్ విషయంలో చాలా వెనుకబడి ఉండేటట్లు మన ఇరిగేషన్ డిపార్టుమెంట్ వారు చెప్పారు. అక్కడ ఇతర పార్టీలు ఉన్నవనో ఏమో ఆవిధంగా చేశారు నేను ఒరిస్సా బోర్డర్‌లో ఉన్నవాడిని. ఒరిస్సాబోర్డర్‌లో మాకు లింగ్విస్టిక్ కమీషన్ అని ప్రతి సంవత్సరం వస్తూ ఉంటుంది. అక్కడ అంతమంది తెలుగువారు బాధ పడుతున్నారు-అని అని ఆ కమీషన్ వచ్చి వ్రాయటంతప్ప-వారు చేస్తున్న పని కనిపించటంలేదు. ఒరిస్సాలో చాలామంది తెలుగువారు ఉన్నారు. పర్లాకిమిడి, బరంపురం జమిందారీ తాలూకాలు-ఒరిస్సారాష్ట్రం అవతరించినప్పుడు-జమిందార్లు కోరిన ప్రకారంగా ఆ రాష్ట్రంలో చేర్చటం జరిగింది. అందువల్ల ఒరిస్సాలో తెలుగువారు చాలమంది ఉండటం జరిగింది. మన రాష్ట్రంలో ఒడ్రులు 2 లక్షల మంది ఉండవచ్చును. కాని ఒరిస్సాలో తెలుగువారు 11 లక్షల మంది ఉన్నారు. వారు విధిగా ఒరియా భాష నేర్చుకోవలసివస్తున్నది. మనం ఇక్కడ తెలుగులో వ్యవహారం జరపబోతున్నాము. అదేవిధంగా వారు ఒరియా భాషలో తమ వ్యవహారాలు జరుపుకోవాలనుకోవటంలో తప్పులేదు. కాని అక్కడి తెలుగు వారికి విధిగా ఒరియా భాష నేర్చుకోవలసిన పరిస్థితి కలుగుతున్నది. రెండు సంవత్సరాలక్రితం ఇపుడు ముఖ్యమంత్రిగా ఉండి, అపుడు ఎడ్యుకేషన్ మంత్రిగా ఉన్నటువంటి పి.వి. నరసింహారావు గారివద్దకు డిప్యూటేషన్ వెళ్ళినపుడు "నీవు కాదు చెప్పేది. అక్కడ ఒరిస్సాలో ఉన్నవారు వ్రాస్తే తప్పకుండా పరిశీలన చేస్తామన్నారు. ఏవిధంగాఅయితే ఒరిస్సా గవర్నమెంట్ రాష్ట్రేతర ఒడ్రులను తమ రాష్ట్ర సిటిజన్స్‌గా భావించి, సిటిజన్‌షిప్ సౌకర్యాలు కలుగజేస్తున్నారో, అదే విధంగా మనం కూడ రాష్ట్రేతర ఆంధ్రులకు అటువంటి అవకాశం ఇవ్వాలని కోరు తున్నాను ప్రతి సంవత్సరం వచ్చే ఆ లింగ్విస్టిక్ కమీషన్‌లో మన రాష్ట్రం నుంచి ఒకరిని ఆ రాష్ట్రంనుంచి ఒకరిని వేసి, ఆ కమీషన్‌ను స్టాట్యుటరీబాడీగా చేస్తే యీ అవకతవకలు లేకుండా పోతాయని మనవిచేస్తున్నాను.

డాక్టర్ వి. చక్రధరరావు (నిజామాబాద్) :—అధ్యక్షా, ఆర్థికమంత్రి గారు ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్ చూస్తే సహజంగానే చాలా నిరాశాజనకంగా ఉంది. ఇందులో 40 కోట్ల రూపాయలలోటు చూపించారు. [illegible] సామాన్య రైతులకు కావలసినది ముఖ్యంగా నీటిపారుదలం, [illegible] రెండు శాఖలకు చాలా తక్కువ కేటాయించబడింది. [illegible] 100 [illegible] రాలక్రిందట కట్టిన పెద్ద పెద్ద చెరువులు ఉన్నవి. ఆ చెరువులు [illegible] పోయాయి. వాటిని బాగుచేయటానికి యీనాడు ప్రభుత్వం దగ్గర [illegible] లేకుండా పోయింది. నిజామాబాద్ జిల్లాకు [illegible]

[illegible]

కలుగచేస్తామంటున్నారు. పల్లెటూళ్లలో చూస్తే అక్కడ యీ రోజు లైట్స్ లేవు. కిరసనాయిలు కొందామంటే కిరసనాయిలు దొరికే పరిస్థితి లేదు. ఇప్పుడు విద్యుచ్ఛక్తికి సరైనవిధంగా డబ్బు కేటాయించలేదు.

విద్యుచ్ఛక్తి శాఖవారు రెమ్యూనరేషన్, నాన్ రెమ్యూనరేషన్ అంటూ ప్రజలను సతాయిస్తూ, ఊళ్ళలో అక్కడ కావాలన్నా విద్యుచ్ఛక్తి యివ్వడం లేదు. తమరు అయినా దయచేసి శ్రద్ధ తీసుకొని ఈ శాఖవారికి చెప్పి ప్రజలకు అందుబాటు కలిగేటట్లు చూడగలరని చెపుతున్నాను. విద్యాశాఖ యున్నది. అర్థిక శాఖామాత్యులు చెప్పారు. స్కూలుకు మైలు దూరం ఉన్నవాటిలో సామాన్య ప్రజలకు 75 పర్సంట్ చదువుకొనేందుకు అవకాశం కల్పించాము అన్నారు. ఇది పుస్తకాలలో వ్రాతవరకే యున్నది. సెన్సెస్ సూచినట్లయితే పట్టణాలలోకూడ 60 శాతం వరకు లేదని ఘంటాపదంగా చెపుతున్నాను. మధ్య తరగతివారు, పై తరగతివారు ప్రైవేటు స్కూల్సులో వారి పిల్లలను చేరుస్తూ ఉన్నారు. ప్రైవేటు సంస్థలను రద్దు చేస్తున్నాము అంటే ఈ లోటు బడ్జెట్‌లో ఎటువంటి విద్య ప్రభుత్వం సామాన్య ప్రజలకు కలిగిస్తుందో అర్థం కాకుండా యున్నది. భవనాలు కట్టడం వేరే ఉన్నది. భవనాలు నిర్మించడానికి డబ్బు లేదు. స్కూల్సు పెంచడానికి డబ్బు లేదు. ఆస్పత్రుల విషయం చూస్తే నిజాంబాద్‌లో అన్ని జిల్లాలలోకంటె చాల తక్కువ దవాఖానాలు ఉన్నాయి. సామాన్య ప్రజలకు ఈ ఆస్పత్రులతో లాభం కలగడం లేదు. పలుకుబడి ఉన్న వారికే సీట్స్ దొరకడం, మందులు దొరకడం జరుగుతున్నది. ఒ. పి. సెక్షన్ యున్నది. కండ్లు తుడుచుకొన్నట్లుగా ఎ.పి.సి. గోలీలు యిచ్చి, ఏవో మందులు యిచ్చి పంపిస్తున్నారు. అందులో ఎటువంటి మందులు వాడుతున్నారు, ఎటువంటి చౌక ధరల మందులు వాడుతున్నారో ప్రభుత్వం గమనించి మంచి విధానంతో మందులు వాడేటట్లు చూడవలసి యున్నది. అగ్రికల్చరిస్ట్సుకు అన్ని విధాల సౌకర్యం కల్పిస్తాము అని అంటున్నారు. సీడ్స్ డిస్ట్రిబ్యూషన్, ఫెర్టిలైజర్ నిన్ననే చాల పెద్ద చర్చ జరిగింది. అవి దొరికేటట్లు ప్రభుత్వం చూడాలి. పెద్ద యిండస్ట్రీస్ నిజామాబాద్, వరంగల్‌లో లేవు. హైదరాబాద్ [illegible] కాకుండా జిల్లాలలోకూడ యిండస్ట్రీస్ తీసుకువచ్చి [illegible] డెవలప్‌మెంట్, [illegible] చేసేటట్లు చూడాలి. [illegible] మోటార్ వెహికల్సునైన [illegible] ఆదాయం వస్తున్నది. [illegible] రోడ్లు మరమ్మత్తు లేక. రోడ్లు కుంటుపడి ఉన్నాయి. [illegible] రోడ్ల మరమ్మత్తుకు పెట్టకుండా వేరేదానికి ఎందుకు ఉపయోగి[illegible] [illegible] మోటార్ వెహికల్స్ [illegible] కోసం ఉపయోగించాలని మనవి [illegible]

[illegible]

221½ కోట్లు ఆంధ్ర యున్నది 83 కోట్లు డిఫరెన్స్ యున్నది. ఇటువంటి డిఫరెన్స్ యున్నప్పుడు అందరు కొట్లాడుతున్నారు. 7 శాతం ఆంధ్రకు కేటాయించి, 3 శాతం తెలంగాణాకు కేటాయించడం చాలా అన్యాయమని మనవి చేసుకుంటున్నారు. రూరల్ వాటర్ సప్లయికి. ఈ రోజు సామాన్య ప్రజలకు త్రాగేందుకు నీరు లేదు. ఈ వేసవి కాలంలో చూచాము. పట్టణాలలోకూడ ప్రజలు ఎంతో యిబ్బంది పడ్డారు. పట్టణాలలో 20 సంవత్సరాల క్రితం తీసుకు వచ్చిన స్కీము అది, అప్పుడు జనాభా లెక్కల ప్రకారం ఉన్నాయి. ఈ రోజు అవి సరిపోవడం లేదు. 50 వేలమందికి ఉన్నటువంటిది. ఇప్పుడు జనాభా లక్షవరకు పెరిగింది. అటువంటప్పుడు ప్రజలకు ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయి స్కీమ్స్ క్రింద క్రొత్త ఫిల్టర్ పాయింట్స్ కట్టడానికి ఏ స్కీమ్స్, డబ్బు కేటాయించలేదు, అదికూడ ఆర్థిక మంత్రిగారు శ్రద్ధ తీసుకోని చేయాలని మనవి చేస్తున్నాను. వీకర్ సెక్షన్స్ అన్నారు. కాగితం మటుకే యున్నది. ఈరోజు యిండ్ల స్థలాలు యిస్తున్నాము అన్నారు. ఇండ్ల స్థలాలు యిచ్చేది వీకర్ సెక్షన్స్‌కు కాదు. చాలా అన్యాయంగా జరుగుతున్నాయి. అందులో మెంబర్ షిప్ ఉన్నవారికి యిండ్ల స్థలం యిస్తాము అన్నారు. అందులో మెంబర్‌షిప్ ఉన్నది. అటువంటి వారికి యిస్తే వేరే ప్రజలు ఏమి కావాలి. అది చూడవలసి చేరారు. అర్బన్ ఏరియాలో లాండ్ అక్వయిర్ చేసి గృహ నిర్మాణం చేసి యిండ్లు లేనివారికి కిరాయిమీద అయినా అలాట్‌మెంట్ ద్వారా అయినా వారికి ఆ అవకాశం కలిగించినట్లయితే సామాన్యప్రజ బ్రతికేందుకు అవకాశం ఉన్నది. ప్రభుత్వం మేలు చేసినట్లు అవుతుందని మనవి చేస్తున్నాను. తెలంగాణాలో నిజామాబాద్ జిల్లాకు ఆదాయం పెద్దది. టాక్సెస్ మూలంగా ఎంతో ఆదాయం పెద్దది. టాక్సెస్ మూలంగా ఎంతో ఆదాయం ఉన్నది. నిజామాబాద్ జిల్లాలో ప్రజలు ముందుకువచ్చి ఆస్పత్రులు కట్టడానికి, విద్యాలయాలు కట్టడానికి పెట్టుబడి పెడుతున్నారు. ప్రభుత్వం ఎందుకు జాప్యం చేస్తున్నదో తెలియదు. ప్రభుత్వం ఆలోచించి తగిన సహాయం చేయవలసిందని కోరుతున్నాను.

(Mr. Speaker called Members to speak. But none of them were present in the House).

Mr. Speaker :—I would like to tell to the House [illegible] as to the Members. Please note this. When once you [illegible] names, I expect them to be in their seats. If a member is called and he is not in the seat, he will not be called again. Please note this.

శ్రీ ఎస్. [illegible] ([illegible]):— [illegible]

ప్రిపేర్ చేస్తే బాగా ఉంటుందని ఆర్థిక మంత్రిగారితో నేను మనవి చేస్తున్నాను. ఈ బడ్జెట్‌లో ప్రాధాన్యత యిచ్చినది, అధికారం పక్షం ప్రచారం కొరకో, ఉద్దేశ పూర్వకంగానో దానిని పూర్తి చేయాలనే ఉద్దేశ్యంతోనో భూసంస్కరణలకు ప్రాధాన్యత యిచ్చినట్లుగా కనపడుతున్నది. తెలంగాణా ప్రాంతంలో 1950 సంవత్సరంలో టెనెన్సీ యాక్ట్ పెట్టినారు. ఎంతవరకు దానిని సక్రమంగా అమలు చేస్తున్నది అనే విషయం ఒకసారి ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం యున్నది. 50వ సంవత్సరం వచ్చిన టెనెన్సీ చట్టం క్రింద టెనెంట్సుగా ఉన్నారు. అవే భూములు భూదాన యజ్ఞంలో దానం చేశారు. అవేభూములు లాండ్ సీలింగ్ క్రింద వస్తే ప్రభుత్వం యిస్తున్నటువంటి కంపెన్సేషన్ భూస్వాములు తీసుకుంటున్నారు. ఒకటే సర్వే నంబరు మీద మూడు రకాలైనటువంటి ట్రాన్సాక్షన్స్ జరుగుతున్నాయి. అటువంటి పరిస్థితులలో ప్రభుత్వం చేస్తున్న చట్టాలను తాను ఎంతవరకు సక్రమంగా సమర్థంగా అమలు జరుపుతున్నాము అనే విషయం దృష్టిలో ఉంచుకోకుండా కేవలం చట్టాలమీద చట్టాలు చేసుకుంటూ పోయినంత మాత్రంతో అవి బీదలకు ఉపయోగపడతాయని అనుకోవడం అంతకంటె పొరపాటు యింకొకటి లేదు. ప్రభుత్వం కొద్ది పని చేసినా ఫరవాలేదు. పూర్తిగా సదుద్దేశ్యంతో అమలు చేయడానికి ప్రయత్నం చేస్తే అన్నమాటను నిలబెట్టుకోవడమే కాకుండా బీదప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఇంకొక విషయం. ఒకకోటి యాభై లక్షలు పెట్టి ట్రాక్టర్సు కొంటాము అంటున్నారు. ఇప్పుడు చూస్తే ఆగ్రో-ఇండస్ట్రియల్ కార్పొరేషన్‌లో రెండువేల ట్రాక్టర్సు పడి వున్నట్లుగా కనబడుతున్నది. ఇదే సెషన్‌లోనో, వచ్చే సెషన్‌లోనో లాండు సీలింగు పెడుతున్నప్పుడు ఆ ట్రాక్టర్సు ఎవరు కొంటారు? ఎందుకు ప్రభుత్వం ఇంకా కొనదలచుకొన్నది? ఆ వివరణ లేదు. ఇప్పుడు వున్న ట్రాక్టర్సు ఉపయోగంలో లేనప్పుడు, కోటి యాభై లక్షలు పెట్టి ప్రభుత్వం యింకా ఎందుకు కొనదలచుకొన్నది? ఇట్లా విదేశాల నుంచి తెప్పించే వాటిమీద వృథాగా ఖర్చు పెట్టే బదులు, వాస్తవంగా దేశంలో వుండే వనరులను సమీకరించి బీదప్రజలకు అందుబాటులో వుండేటట్లుగా వ్యవసాయానికి ఉపయోగపడేటట్లు ఖర్చు పెడితే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

వ్యవసాయానికి కూడ కొంత ప్రాధాన్యత, పాలఉత్పత్తికి కొంత ప్రాధాన్యత ఇచ్చారు గాని, నాకు తెలిసినంతవరకు ప్రభుత్వం బడ్జెట్ [illegible] ఇప్పుడు అంకెలు చూడటం తప్ప, మార్చిలో ఈ డబ్బు అంతా ఖర్చు అయిందా లేదా అది చూడడం తప్ప ప్రజలకు అది వాస్తవంగా ఉపయోగపడుతున్నదా లేదా? ప్రభుత్వం [illegible] ముట్టుతున్నదా లేదా? [illegible] ట్లుగా కనబడటంలేదు. ఎందుకంటే కొన్ని వందల [illegible] బడ్జెటులో కనబడుతున్న [illegible] ప్రజలదగ్గరకు మాత్రం [illegible] [illegible] విషయాన్ని [illegible]

కాకుండా ఏర్పాటుచేస్తే ప్రభుత్వానికి కీర్తి వస్తుంది, ప్రజలు లాభపడతారు. ఆ విధంగా ప్రభుత్వం ఆలోచించి, మొత్తం డబ్బు ప్రజలకు చేరే విధంగా కార్యక్రమాలను నిర్వహించాలని. ప్రజలకు అందుబాటులో వుండే విధంగా చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని ప్రార్థిస్తున్నాను.

వ్యవసాయ శాఖలో వున్నటువంటి—రకరకాలైన విధంగా యీ డబ్బు దుర్వినియోగం చేస్తున్న విషయాలు వున్నాయి. వ్యవసాయ శాఖా మంత్రిగారు ఇక్కడ వున్నారు. తక్షణమే చర్యలు తీసుకొని, బాగు చేయడానికి ప్రయత్నం చేస్తారని ఆశిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎన్. వెంకటరత్నం (గుంటూరు-2) :-—అధ్యక్షా, ఈ బడ్జెటుగురించి ఒకటి మాత్రం సామాన్యంగా ఉభయులలోను కనబడుతున్నది. తేడా ఒక్కటే అదేమంటే—బడ్జెట్‌లో లోపాలు వున్నవని మేము ముందే చెప్పాము; కాని, వారు మాత్రం యీ బడ్జెట్‌లో ఏకీకభవిస్తున్నాం అంటూ ప్రభుత్వ పక్షం వారు విమర్శ చేస్తున్నారు. విమర్శ మాత్రం అర్థరిదీ కామనే. ఇంక, యీ బడ్జెట్ గురించి ఒక్కమాట చెబితే చాలు—యిది నేతి బీరకాయ బడ్జెట్. నేతి బీరకాయలో నెయ్యి ఎంతవుందో అదే విధంగా యీ బడ్జెట్‌లో కూడా సంస్కరణల గురించి చెప్పే మాటలు చాలా వున్నాయి గాని, వాటిని అమలు జరపడానికి మాత్రం ఏమాత్రం ఆస్కారం లేకుండా తయారు చేశారు. ఈ సంస్కరణలు అమలు జరపాలంటే, అసలు వాస్తవంగా ప్రజలకు యీ బడ్జెటు వలన ఏమాత్రమైనా ప్రయోజనం చేకూరాలంటే—యీ బడ్జెట్ స్వరూపమే మార్చవలసిన అవసరమున్నదని నేను మనవిచేస్తున్నాను. ఇది టిపికల్ ట్రాక్ బడ్జెట్ తప్ప యిందులో కొత్తదనమేమీ లేదు, న్యూ సెన్స్ ఏమీ లేదు పోయిన సంవత్సరం బడ్జెట్ ఏ విధంగా వచ్చిందో, అంతకుముందు సంవత్సరాలలో బడ్జెట్స్ ఏ విధంగా వచ్చాయో అలాగా ఒకేమాదిరిగా ఇప్పటికీ యీ బడ్జెట్స్‌ను తయారుచేస్తున్నారు. అసలు బడ్జెట్ స్వరూపం వుండవలసినది యీ విధంగా కాదు. గత సంవత్సరం బడ్జెట్‌లో చెప్పినవి ఏమేమి ఇంప్లిమెంట్ చేశారో, వాటికి సంబంధించి ఎంతవరకు చేశారో చెప్పాలి; ఏవి చెయ్యలేదో వాటిని చెప్పాలి, చెయ్యలేక పోవడానికి గల కారణాలు చెప్పాలి. అవేమీ యీ బడ్జెట్‌లో లేవు. చెప్పిన వాటిని చెయ్యడంలో ప్రభుత్వం ఎందుకు ఫెయిల్ అయిందో కారణాలు చెప్పి, వాటికి మార్గాలు అన్వేషించడానికి వీలవుతుంది తప్ప. ప్రతిసారీ ఇది చేస్తాం, అది చేస్తాం అని చెప్పడంతప్ప ఏమి చెయ్యలేదో, వాటిని చెయ్యడానికి గవర్నమెంటు ఎందుకు ఫెయిల్ అయిందో చెప్పడం లేదు. [illegible]

[illegible]

సెంట్రల్ గవర్నమెంటు రిసోర్సెస్, స్టేట్ రిసోర్సెస్ వున్నాయి. సెంటర్ నుండి వచ్చే భాగాన్ని మనం తెచ్చుకోగలుగుతున్నామా ? అనేది చూడాలి. మొత్తం మనకు వచ్చే భాగం అలా వుండగా, మనకు రావలసిన భాగాన్ని కూడా సెంట్రల్ గవర్నమెంటుపై డిమాండు చేయలేకపోతున్నారు. అలాగా—డివిజబుల్ ఐటమ్స్ అన్నారు—ఎక్సైయిజ్ మొదలైనవి. అట్లానే యింకో ఐటమ్ కార్పొరేట్ టాక్సు వుంది ; కాని కార్పొరేట్ టాక్సను డివిజబుల్ ఐటమ్‌గా సెంట్రల్ గవర్నమెంటు చేర్చడం లేదు. మనకు వున్న మేజర్ యిండస్ట్రీస్, ఇందులో వచ్చే కార్పొరేట్ టాక్సు దీనిలో స్టేటు గవర్నమెంటు వేరే లేదు. దీనికొరకు స్టేటు గవర్నమెంటు ఎందుకు పోట్లాడడం లేదో నాకు అర్థం కావడం లేదు. కాని, లెక్కలు చూస్తే, 498 కోట్లు యీ కార్పొరేట్ టాక్సు క్రింద సెంట్రల్ గవర్నమెంటు తీసుకుంటున్నట్లుగా కనబడుతున్నది. ఇందులో స్టేటు గవర్నమెంటు షేర్ కొరకు మనం ఏమీ శ్రద్ధ తీసుకుంటున్నట్లుగా కనబడటం లేదు కాబట్టి, ముందు సెంట్రల్ గవర్నమెంటు నుంచి ఏమి రావాలో, మనకు హక్కుపరంగా రావలసిన దానిని రాబట్టుకున్న తరువాత ఓవర్ డ్రాఫ్టో, అప్పో తరువాత చూసుకోవచ్చు. ఆ విషయాన్ని చాలా సీరియస్‌గా దృష్టిలోకి తీసుకోవలసివుంది తరువాత, స్టేట్ గవర్నమెంటుకు రావలసిన రిసోర్సెస్ ఏమిటి? స్టేట్ ఎకానమీ ముఖ్యంగా దేనివల్ల దెబ్బతింటున్నదంటే-బ్లాక్ మనీ వల్ల దెబ్బతింటున్నది. ఈ బ్లాక్ మనీని అసెర్టు చేయవలసిన అవసరమున్నది. గవర్నమెంటు లెక్కల ప్రకారమే రెండువేల కోట్ల బ్లాక్ మనీ జనంలో తిరుగుతున్నది. అందువల్ల బాలెన్స్ అఫ్ ఎకానమీ దెబ్బ తింటున్నది. సామాన్య పౌరుడు ఒక రూపాయి పెట్టి ఒక వస్తువు కొనడానికి కష్టపడుతున్నప్పుడు అదే వస్తువును బ్లాక్‌మనీ గలవాడు పది రూపాయిలు పెట్టి కొనగల పరిస్థితిలో వున్నప్పుడు ఆ విధంగా కొంటున్నప్పుడు కాస్ట్ అఫ్ లివింగ్ పెరిగిపోతున్నది; కాబట్టి, బ్లాక్ మనీని అసెర్టు చేయవలసిన అవసరం ఎంతయినా వున్నది. అప్పుడే బాలెన్స్ అఫ్ ఎకానమీ దెబ్బతినకుండా ఉంటుంది.

తరువాత టాక్సెస్ క్రమంగా వసూలు చేయవలసి వుంది. [illegible] మంత్రిగా వున్నవారిని టాక్సు కట్టలేదేమంటే మరచిపోయామంటున్నారు [illegible] పెద్దవాళ్ళు, టాక్సు కట్టనివాళ్ళు మరచిపోతూవుంటారు. [illegible] క్రమంగా వసూలు చేయవలసి ఉంది. [illegible] యీ చేస్తున్న వ్యయాన్ని [illegible] తగ్గించుకోవలసి ఉంది. ఇప్పుడు ప్లాట్‌ఫారమ్స్‌పై [illegible] చెప్పుకోవడం [illegible] మనం [illegible] [illegible] ఆలోచించుకోవాలి. [illegible] [illegible]

అనేకమార్లు పర్యటించారు. ఈ పర్యటనలు ఎందుకు చేసినట్లు? ప్రజలను ఏమి ఉద్ధరించడానికి పర్యటించినట్లు? జిల్లా రాజకీయాలలో ఆధిపత్యం వహించడానికో, పార్టీ రాజకీయాల ఆధిపత్యానికో, పార్టీ ప్రచారానికో తప్ప, వారు అక్కడకు వెళ్ళి ఏమి చేశారు? ఏది ఓపెన్ చేయడానికో యిక్కడనుండి దేశం చివరకు వెళ్ళి రావడం, యీ ఖర్చు అంతా పార్టీ ఫండ్ నుంచే వసూలు చేస్తున్నారా? స్వంత ఫండు నుండి ఖర్చు పెడుతున్నారా? లేక ప్రభుత్వం నుండి చేస్తున్నారా? ఇది ప్రభుత్వ ఖర్చులో గనుక చూపిస్తే, యిది తప్పకుండా దుర్వినియోగం క్రిందకు వస్తుంది. కాబట్టి, మొదటిది యీ దుర్వినియోగాన్ని అరికట్టడం; తరువాతది కరప్షన్. ఇది దేశాన్ని బాధిస్తున్న తీవ్రమైన కాన్సర్ గావుంది. గరీబీ హటావోకి బదులు కరప్షన్ హటావో నినాదం తీసుకుంటే దేశం చాలా బాగుపడుతుంది; ప్రజలు సంతోషిస్తారు. తరువాత ఐటమ్ వాటర్ స్కేర్సిటీ. ప్రతివారికి నీళ్లు యిస్తామంటున్నారు. ఇది కేవలం నినాదం తప్ప ప్రాక్టికల్ గా అయ్యేది కాదు. చిన్న ఉదాహరణ—గుంటూరు ఛానెల్ దాదాపు ఆయిపోయింది. రెండు మైళ్ళు— 19 వ మైలు నుండి 21 వ మైలు వరకు త్రవ్వకుండా ఆపేశారు. రెండు సంవత్సరాలనుండి టెండర్సు కాల్ఫర్ చేయడం, ఎన్నిసార్లు కాల్ఫర్ చేసినా రావడంలేదు; ఆ రేట్సు మాత్రం రివైజ్ చేయడంలేదు. ఈ రెండు మైళ్ళు పూర్తి కాకపోవడంవల్ల ఛానెల్ మొత్తం ఆగిపోయింది. దీనివల్ల గుంటూరు చానెల్ కవర్ చేసే ప్రాంతమంతా దుర్భరం అయిపోయింది. ఈ రెండు మైళ్లు పూర్తిచేస్తే యీ ప్రాబ్లెం అక్కడ సాల్వ్ అవుతుంది, అగ్ని ప్రమాదాల సమస్య కూడ సాల్వ్ అయ్యేది. ఈ విధంగానే నిరుద్యోగ సమస్యను తీసుకోవలసియున్నది. కరప్షను వలనే కాంట్రాక్టర్సు క్లాసు అనేదికూడా దీర్ఘవ్యాధిగా ఉన్నది. కాంట్రాక్టర్సు క్లాసును యాజ్ ఎ క్లాస్ ఎబాలిష్ చేయవలసిన అవసరమున్నది. ఇది యింకొకరకంగా నిరుద్యోగ సమస్యనుకూడా పరిష్కారం చేస్తుంది. ఇప్పుడు నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులనుండి కొంతమందిని రిట్రెంచి చేయాలనే ప్రతిపాదన ఉన్నది. ప్రతి ప్రాజెక్టు పని డిపార్టుమెంటల్ గా టేకప్ చేసినట్లయితే వీరందరికి ఉపాధి కలుగుతుందని మనవిచేస్తున్నాను. రిట్రెంచ్ గురించి ప్రభుత్వం బాధపడవలసిన పనిలేదు. ఈ కాంట్రాక్టర్సు చేసే పనులు గవర్నమెంటు ఇంజనీర్సుతో ఎగ్జిక్యూట్ చేసినట్లయితే నిరుద్యోగ సమస్య [illegible] అవుతుంది. కోట్లాదికోట్లు దుర్వినియోగం చేస్తున్న కాంట్రాక్టర్సు [illegible] పోతుంది. డెవలప్ మెంటు స్కీముల గురించి చాలా విన్నాను. [illegible] ఎట్లా ఉందంటే—అభివృద్ధివారికి [illegible] [illegible] ఉన్నది. [illegible]

[illegible]

చేశాము. సర్కార్లు వచ్చేటప్పటికి చిన్నచూపు కాబట్టి తరువాత చూస్తాము అంటున్నారు. ఈ మూడు ప్రాంతాలకు కలిపి ఒక బోర్డు ఎందుకు వేయ కూడదు? అన్ని వెనుకబడిన ప్రాంతాలూ ఒక్కటే కదా. కాబట్టి ఒకే డెవలప్ మెంటు బోర్డు ఏర్పాటు చేయడం ఉచితమని మనవిచేస్తున్నాను. వెనుకబడిన వర్గాలు. వెనుకబడిన తరగతులు ఉన్నాయి. వెనుకబడిన తరగతులనేది కులప్రాతిపదికగానో మత ప్రాతిపదికగానో తీసుకోకుండా ఏకనామిక్ బాక్‌వర్డ్ నెస్‌ను బట్టి తీసుకోవడం చాలా మంచిది. కులప్రాతిపదికగా తీసుకుంటే— అందులో లక్షాధికారులూ ఉండవచ్చు, పేదవారూ ఉండవచ్చు. వచ్చే ఎడ్వాంటేజ్ రిచ్ పీపుల్‌కూ, పూర్ పీపుల్‌కూ కూడ వస్తుంది. ఫార్వర్డ్ క్లాసెస్ అనేవారిలోకూడా కటిక పేదవారుకూడా అన్నారు. వారికి యీ ఎడ్వాంటేజెస్ రావడంలేదు. అందువలన ఎకానామిక్ బాక్‌వర్డ్ నెస్‌ను తీసు పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

పాలసీ మాటర్‌గా యీ బడ్జటు సోషలిజం తెస్తుందంటున్నారు. సోషలిజం స్థాపించిన దేశాలు ఏ పద్ధతిలో దీనిని సాల్వు చేశారో ఆ పద్ధతులలో చేసి సోషలిజం పద్ధతులలో పోతున్నాము అని చెప్పడం మంచిది. ఈ కార్యక్రమం మొదలుపెట్టిన తరువాత బ్యాంక్సు నేషనలైజేషను తప్ప తీసుకున్న మరొక కార్యక్రమం ఏమీ కనబడదు. లాండు సీలింగ్సు విషయం కూడా సోషలిస్టు విధానమే అంటున్నారు. కాని ఏ సోషలిస్టు దేశంలో యీ విధానం ప్రవేశ పెట్టి సోషలిజం తెచ్చారో నాకు అర్థం కావటంలేదు. సోషలిస్టు దేశాల చరిత్ర తీసుకుంటే యీ విధానం ఎక్కడా ప్రవేశపెట్టలేదు. మీన్స్ ఆఫ్ ప్రొడక్షను, మీన్స్ ఆఫ్ డిస్ట్రిబ్యూషన్ నేషనలైజ్ చేస్తేనే సోషలిజం అనిపించుకుంటుంది కానీ సీలింగ్సు పెట్టి ఫ్రాగ్మెంటేషను చేస్తామనడంవలన సోషలిజం వస్తుందనడం హాస్యాస్పదంగా ఉంటుంది. మన కళ్లముందు కొన్ని సోషలిస్టు దేశాలున్నాయి. వారు కొన్ని మార్గాలన్వేషించి సోషలిజం బెనిఫిట్స్ చూపిస్తున్నారు మనం కూడా ఆ పద్ధతిలో పోవాలి లేకపోతే మనం కొత్త పద్ధతులు కనిపెట్టి ఆ విధంగానైనా వెళ్లాలి. అంతేకాని, కాపిటలిస్టు విధానాలలోపోతూ సోషలిజం అంటే ఎట్లా? చేయగలిగితే అన్నీ నేషనలైజు చేయాలి. ఇన్‌కం బేస్డ్‌గా చేస్తే మంచిదని నా ఉద్దేశం. ఒక మనిషి నాలుగయిదువేల రూపాయల జీతం తీసు కుంటూఉంటాడు, ఆతనికి ఇండస్ట్రీ ఉంటుంది, 100-150 ఎకరాల పొలం ఉంటుంది. అర్బన్ భూమి చాలా ఉంటుంది. ఆస్థిమొత్తం ఒక యూనిటుగా తీసుకొని మొత్తం యిన్‌కం తీసుకుంటే తప్ప సాంఘిక న్యాయం జరగదు. ఆయన పొలం మాత్రం కంట్రోలు చేసి మిగతాది వదిలేస్తె న్యాయం జరగదు. ఇప్పుడు సాంఘిక న్యాయంలో యింబాలెన్సు ఉన్నది. అర్బన్‌కూ రూరల్‌కూ తేడా ఉన్నది. పల్లెటూరులలో ఐదారువేల పాపులేషను వున్న గ్రామాలలో కూడ విద్యుచ్ఛక్తి దీపాలు లేని గ్రామాలున్నాయి. అర్బన్ ఏరియాలలో అడుగడుగుకి లైట్లు కనిపిస్తున్నాయి. కార్పొరేషనులలోనూ, సిటీలలోనూ నదుపాయాలు చేస్తున్నాము తప్ప యీ సౌకర్యాలు పల్లెటూళ్లకు అందజేయడంలేదు.

స్లమ్ క్లియరెన్సు క్రింద మన బడ్జటులోనే అన్ని మునిసిపాలిటీలకు కలిపి మూడు లక్షల ముప్పది ఏడు వేల రూపాయలు శాంక్షను చేశారు, ఒక్క హైదరాబాదు కార్పొరేషనుకుమాత్రం 7 లక్షల 49 వేలు శాంక్షను చేశారు. స్లమ్ క్లియరెన్సు అనేది హైదరాబాదుకు ఎంత ముఖ్యమో అన్ని మునిసిపాలిటీలకు కూడా అంతే ముఖ్యం. వాటికికూడా ప్రాముఖ్యత యిచ్చి పల్లెలవైపుకూడా ప్రభుత్వ దృష్టి మరల్చి, వాటి సౌకర్యంకూడా చూడాలని మనవి చేస్తున్నాను. అప్పుడే సాంఘిక న్యాయం జరగుతుందని నా ఉద్దేశం.

Mr. Speaker :—The House now stands adjourned till 8.30 a.m tomorrow.

(The House then adjourned till half past eight the clock on thurs day the 29th june, 1972)